# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్
ప్రచురణ ,తెలంగాణ. సంపుటి : 14 సంచిక : 249, పేజిలు : 12, వెల రూ. 2, /- గురువారం -09 - జూలై - 2026



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094


## ఏఐ రంగంలో ప్రపంచానికి దిక్సూచిగా తెలంగాణ

### బాధ్యతాయుతమైన సాంకేతికతకు చిరునామాగా హైదరాబాద్

"ఏఐ అంటే కేవలం క్లౌడ్ కంప్యూటింగ్, సర్వర్లు మాత్రమే కాదని, దీనివెనుక విద్యుత్, నీరు, భూమి, మానవవనరుల భాగస్వామ్యం ఉంటుంది

పెట్టుబడులను ఆహ్వానించడంలో రాష్ట్రం దూకుడుగా ఉన్నప్పటికీ, అవి పర్యావరణానికి మేలు చేసేలా ఉండాలి



ప్రపంచవ్యాప్తంగా కార్బన్ క్రెడిట్స్ గురించి చర్చిస్తున్న సమయంలో, తెలంగాణ పీపుల్స్ క్రెడిట్ అనే కొత్త భావనను తెరపైకి తెచ్చింది

## 6 శాతానికి పైగా పెరిగిన ముడి చమురు ధరలు.

ట్రంప్ సంచలన ప్రకటనతో భగ్గుమన్న ముడి చమురు ధరలు

ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిందంటూ ట్రంప్ ప్రకటన




బ్యారెల్ 80 డాలర్లకు చేరిన బ్రెంట్ క్రూడ్

చమురు ధరల ఎఫెక్ట్.. భారీగా నష్టపోయిన భారత స్టాక్ మార్కెట్లు

## గోదావరి నదిలోకి భారీగా చేరుతున్న వరద నీరు

మనకు వర్షాలు లేకపోయినా ఉగ్రరూపం దాలుస్తున్న గోదావరి.. కారణం ఇదే!




ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలు

పోలవరం స్పిల్ వే గేట్లను ఎత్తివేసిన అధికారులు

## 'ఓం నమః శివాయ'తో మార్మోగిన ప్రాంగణం

ప్రంబనాన్ ఆలయంలో ప్రధాని మోదీ పూజలు..

ఇండోనేషియాలోని ప్రంబనాన్ హిందూ ఆలయాన్ని సందర్శించిన ప్రధాని మోదీ

ఆలయంలో 'ఓం నమః శివాయ' జపిస్తూ ప్రత్యేక పూజలు

ఆలయ పునరుద్ధరణ ప్రాజెక్టును సంయుక్తంగా ప్రారంభించిన ఇరు దేశాధినేతలు

ఆలయ పరిరక్షణకు భారత్ సాయంపై ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందం

భారత్–ఇండోనేషియా మధ్య రామాయణ, మహాభారతాల వారసత్వ బంధం ఉందన్న మోదీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ తన ఇండోనేషియా పర్యటనలో భాగంగా బుధవారం చారిత్రక ప్రంబనాన్ ఆలయాన్ని సందర్శించారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో మిగతా 2 లో



## తెలంగాణ విఫలం కాలేదు.. సఫలమై నిలిచింది

### తెలంగాణ ఎగువ మధ్య స్థాయిని దాటిన రాష్ట్రం అంటూ ప్రపంచ బ్యాంకు నివేదిక

ప్రపంచ బ్యాంకు నివేదికపై కేటీఆర్ ఆనందం

ఎక్స్ వేదికగా సంతోషం వ్యక్తం చేసిన కేటీఆర్

కేసీఆర్ దార్శనికత వల్లే ఈ అద్భుతం సాధ్యమైందని వ్యాఖ్య

తెలంగాణ ప్రజలు బికారులు కాదన్న కేటీఆర్

విమర్శలు చేసే వారికి వరల్డ్ బ్యాంక్ నివేదికే సమాధానమని వ్యాఖ్య



హైదరాబాద్: 'తెలంగాణ దివాలా తీసింది' అంటూ దిక్కుమాలిన ప్రచారాలు

## ఇరాన్‌తో ఉద్రిక్తతలు.. ట్రంప్ సంచలన ప్రకటన

ఇరాన్‌తో ఒప్పందం ముగిసినట్టేనన్న ట్రంప్




చర్చలు కొనసాగించడం సమయం వృథా అని వ్యాఖ్య

ఇరాన్‌పై అమెరికా భారీ ప్రతీకార దాడులు

చమురు విక్రయాల అనుమతి రద్దు

బహ్రెయిన్, కువైట్‌పై ఇరాన్ ఎదురుదాడులు



## నాన్నా.. మీరే నా స్ఫూర్తి

తన తండ్రి జయంతి సందర్భంగా నివాళి అర్పించిన జగన్

తన తండ్రి ఆశీస్సులే తన ధైర్యం అంటూ ట్వీట్

మిస్ యూ నాన్నా అంటూ భావోద్వేగం

2లో

కడప: దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైసీపీ అధినేత జగన్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. "మీరే నా స్ఫూర్తి.. మీ ఆశీస్సులే నా ధైర్యం.. మిస్ యూ నాన్నా" అంటూ జగన్ భావోద్వేగంతో కూడిన ట్వీట్ చేశారు. వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ఫొటోలను పంచుకున్నారు.




## ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం వైఫల్యం.. కిషన్ రెడ్డి

53 లక్షల మెట్రిక్ టన్నుల కొనగోలుకు కేంద్రం అంగీకారం

రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో వైఫల్యం చెందింది

రైతు గోస ఉద్యమం తరువాతనే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలును వేగవంతం చేసింది

## డిజిటల్ గవర్నెన్స్ దిశగా చర్యలు వేగవంతం చేయాలి

### ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలు డిజిటలైజేషన్

★ దీనివల్ల వారికీ ఒకటో తేదీనే జీతాలిచ్చేలా చర్యలు తీసుకోండి

★ సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుంది

★ పీఎఫ్ ఇవ్వని ఏజెన్సీలపై చర్యలు



హైదరాబాద్: ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాల చెల్లింపుల్లో జాప్యంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మిగతా 2 లో

## పెట్టుబడి పెట్టేందుకు సానుకూలత వ్యక్తం చేసిన బూ యంగ్ గ్రూప్


### ఏపీలో తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని కంపెనీకి లోకేశ్ ఆహ్వానం

★ ఏపీలో పాదరక్షల పరిశ్రమ.. పెట్టుబడికి బూ యంగ్ గ్రూప్ సుముఖత.. లోకేశ్ పర్యటన సక్సెస్

★ దక్షిణ కొరియాలో పాదరక్షల తయారీ సంస్థ బూ యంగ్ గ్రూప్‌తో మంత్రి భేటీ

★ రెడీ బిల్ట్ షెడ్లు అందుబాటులో ఉంటే కార్యకలాపాలు ప్రారంభిస్తామని వెల్లడి

★ రాష్ట్రంలో పెట్టుబడిదారులకు అనుకూల విధానాలు ఉన్నాయని లోకేశ్ హామీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ చేస్తున్న పర్యటనలో కీలక ముందడుగు పడింది. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా, ప్రపంచ ప్రసిద్ధి చెందిన పాదరక్షలు, వాటి అనుబంధ పరికరాల తయారీ సంస్థ 'బూ యంగ్ గ్రూప్' యాజమాన్యంతో ఆయన జరిపిన చర్చలు ఫలప్రదమయ్యాయి. రాష్ట్రంలో తయారీ యూనిట్ ఏర్పాటుకు బూ యంగ్ గ్రూప్ సానుకూలత వ్యక్తం చేసింది. మిగతా 2 లో




## సీఎం రేవంత్‌కు నీళ్లు ఇవ్వాలన్న నిజాయతీ లేదు

### అబద్ధాల ప్రవాహంలో ఆయన మునిగి తేలుతున్నాడు

ప్రాణహిత చేవేళ్ల పేరు మీదు రూ.2,300 కోట్లు దోచేశారు

తుమ్మిడిహెట్టికి అనుమతులు ఉన్నాయని అబద్ధాలు చెప్పారు

గోదావరి నీళ్లు వృథాగా పోతుంటే ఈ ప్రభుత్వానికి సోయి లేదు

హైదరాబాద్: సీఎం రేవంత్‌కు నీళ్లు ఇవ్వాలన్న నిజాయతీ లేదని.. అబద్ధాల ప్రవాహంలో ఆయన మునిగి తేలుతున్నాడంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఆయన తెలంగాణ భవన్‌లో




## ఆ చిరునవ్వు ఎప్పటికీ మరువలేను

### నిరంజన్ మృతిపై పవన్ కల్యాణ్ భావోద్వేగం

అరుదైన జన్యుపరమైన వ్యాధితో పోరాడుతూ చిన్నారి నిరంజన్ మృతి

గత నెలలోనే హనుమకొండకు వెళ్లి నిరంజన్‌ను పరామర్శించిన పవన్

చిన్నారి మనల్ని విడిచి వెళ్లడం జీర్ణించుకోలేకపోతున్నానని ఆవేదన

## గోదావరి నదిలోకి భారీగా చేరుతున్న వరద నీరు

అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ప్రతి ఏటా ఈ సమయానికి కురవాల్సిన సాధారణ వర్ష శాతం కంటే తక్కువ శాతం వర్షాలు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో కురిశాయి. ఇదంతా ఒకవైపు. మరోవైపు గోదావరి నది నీటిమట్టం అంతకంతకు పెరుగుతోంది. క్రమంగా గోదావరి ఉగ్రరూపం దాలుస్తోంది. దీనికి కారుణం... ఎగువన మహారాష్ట్ర, ఒడిసా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో దంచికొడుతున్న వర్షాలే. భారీ వర్షాలతో గోదావరి ఉపనదులు పొంగిపొర్లుతూ గోదావరిలోకి వచ్చి చేరుతున్నాయి. దీంతో వరద ప్రవాహం భారీగా పెరిగింది. పోలవరం ప్రాజెక్టుకు ఏకంగా లక్ష క్యూసెక్కుల నీరు ఉరకలెత్తుతోంది. దీంతో, అలర్ట్ అయిన జలవనరుల శాఖ అధికారులు 48 గేట్లను ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అయితే, స్పిల్‌వే నుంచి వరద నీరు ఊహించని వేగంతో దూసుకురావడంతో.. స్పిల్ చానల్ మధ్య 902 హిల్ నుంచి మహానందీశ్వరస్వామి టెంపుల్ వరకు ఉన్న మట్టి, రాతి రవాణా కాజ్‌వేకు గండిపడింది. ప్రాజెక్టు పనుల కోసం వాహనాలు తిరిగేలా నిర్మించిన ఈ కాజ్‌వే వరద తాకిడికి కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఇటు దిగువన ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద కూడా గోదావరి నీటిమట్టం శరవేగంగా పెరుగుతోంది. ప్రవాహం ఇంతకంటే ఎక్కువైతే, బ్యారేజ్ గేట్ల ఎత్తి నీటిని నేరుగా దిగువకు వదిలేస్తారు. కిందకు వదిలిన నీరంతా సముద్రంలో కలవనుంది.

### ఇరాన్‌తో ఉద్రిక్తతలు.. ట్రంప్ సంచలన ప్రకటన

## ఇరాన్‌తో ఒప్పందం ముగిసినట్టేనన్న ట్రంప్

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో కుదిరిన తాత్కాలిక అవగాహనా ఒప్పందం (ఎంఓయూ) ఇక ముగిసినట్టేనని సంచలన ప్రకటన చేశారు. ఆ దేశంతో చర్చలు కొనసాగించడం సమయం వృథా అంటూ మండిపడ్డారు. అయితే అమెరికా ప్రతినిధులు చర్చలు కొనసాగించాలనుకుంటే తనకు అభ్యంతరం లేదని చెప్పారు. హర్మూజ్ జలసంధిలో నౌకలపై దాడులకు ప్రతీకారంగా అమెరికా ఇరాన్‌లోని బందర్ అబ్బాస్, సిరిక్ పోర్టు నగరాలు, ఖెష్మ్ ద్వీపంలోని లక్ష్యాలపై విరుచుకుపడింది. అదే సమయంలో ఇరాన్ చమురు విక్రయాలకు ఇచ్చిన అనుమతిని కూడా రద్దు చేసింది. దీనికి ప్రతీకారంగా బహ్రెయిన్, కువైట్‌లపై ఇరాన్ దాడులు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో నాటో సదస్సు సందర్భంగా మీడియాతో మాట్లాడిన ట్రంప్.. "నా దృష్టిలో ఇరాన్‌తో చర్చలు ముగిసిపోయాయి. వారితో ఇక చర్చించాలని నాకు లేదు. వాళ్లతో చర్చలు జరపడం సమయం వృథా" అని పేర్కొన్నారు. ఇరాన్ నాయకత్వంపై కూడా ట్రంప్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "వాళ్లు ప్రమాదకరమైన వ్యక్తులు. అణ్వాయుధాలు వారి చేతికి వస్తే కచ్చితంగా ఉపయోగిస్తారు. అందుకే నా దృష్టిలో చర్చలు ముగిసినట్టే" అని వ్యాఖ్యానించారు.

## 6 శాతానికి పైగా పెరిగిన ముడి చమురు ధరలు

అమరావతి: అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తారాస్థాయికి చేరడంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో ఇవాళ చమురు ధరలు 6 శాతానికి పైగా ఎగబాకాయి. పశ్చిమాసియా నుంచి ఇంధన సరఫరాపై నెలకొన్న ఆందోళనలే ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచాయి. అంతర్జాతీయ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 6.52 శాతం (4.69 డాలర్లు) పెరిగి బ్యారెల్‌కు దాదాపు 80 డాలర్ల వద్దకు చేరింది. అదేవిధంగా, అమెరికా బెంచ్‌మార్క్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ ధర కూడా 6 శాతం (4.85 డాలర్లు) పెరిగి బ్యారెల్‌కు 75 డాలర్ల సమీపంలో ట్రేడ్ అయింది. 'ఐఏఎన్ఎస్' తన కథనంలో ఈ వివరాలను వెల్లడించింది. టర్కీలోని అంకారాలో జరుగుతున్న నాటో సదస్సు సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులకు ప్రతిగా తమ సైన్యం రాత్రికిరాత్రి ఇరాన్‌పై కొత్త దాడులు చేసిందని ఆయన తెలిపారు. "నా వరకు ఇరాన్‌తో ఒప్పందం ముగిసిపోయింది. వాళ్లతో ఇకపై చర్చలు జరపను. వాళ్లు రోగగ్రస్తులు, హింసావాదులు. అణుబాంబు దొరికితే దాన్ని వాడటానికి కూడా వెనుకాడరు. వాళ్లతో చర్చలు జరపడం అంటే సమయం వృథా చేసుకోవడమే. వాళ్లు అబద్ధాల కోరులు" అంటూ ఇరాన్ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ పరిణామం భారత మార్కెట్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపింది. ముడి చమురు ధరల పెరుగుదలతో మధ్యాహ్నం 3 గంటల సమయానికి సెన్సెక్స్ 1,900 పాయింట్లు (2 శాతానికి పైగా) నష్టపోయి 76,259 వద్ద ట్రేడ్ అయింది. నిఫ్టీ కూడా దాదాపు 600 పాయింట్లు పతనమై 23,805 వద్ద నిలిచింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ సైతం 20 పైసలు క్షీణించి 95.16 వద్ద కొనసాగుతోంది.

## ఆ చిరునవ్వు ఎప్పటికీ మరువలేను

అమరావతి: జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వీరాభిమాని, తెలంగాణలోని హనుమకొండకు చెందిన పొనుగంటి నిరంజన్ (17) అరుదైన జన్యుపరమైన వ్యాధితో పోరాడుతూ నిన్న రాత్రి కన్నుమూశాడు. ఈ వార్త తెలియగానే పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. సోషల్ మీడియా వేదికగా నిరంజన్‌ను గుర్తుచేసుకుంటూ తీవ్ర భావోద్వేగాన్ని ఆయన వ్యక్తం చేశారు. "నిరంజన్ ఇక లేడనే వార్త నా హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది. కొద్దిరోజుల క్రితమే హనుమకొండలో వాళ్ల ఇంటికి వెళ్లి కలిసిన క్షణాలు ఇంకా నా కళ్లముందే కదలాడుతున్నాయి. అంతటి భయంకరమైన అనారోగ్యంతో పోరాడుతూ కూడా నన్ను చూడగానే ఆ చిన్నారి ముఖంలో విరిసిన చిరునవ్వు ఎప్పటికీ మరువలేని జ్ఞాపకం. శరీరం వ్యాధితో క్షీణిస్తున్నా... మనసు నిండా కొండంత ధైర్యం, ఆత్మవిశ్వాసం ఉన్నాయి. అంతటి ధైర్యశాలి ఇంత త్వరగా మనల్ని విడిచి వెళ్లిపోవడం జీర్ణించుకోలేకపోతున్నా. ఆ చిన్నారి చూపిన ప్రేమ నా గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది" అంటూ పవన్ భావోద్వేగానికి గురయ్యారు. గత నెలలోనే నిరంజన్ అనారోగ్యం గురించి తెలుసుకున్న పవన్ కల్యాణ్ స్వయంగా హనుమకొండ వెళ్లి అతడిని పరామర్శించారు. ఆ సమయంలో నిరంజన్‌ను గుండెలకు హత్తుకుని, తిరుమల ప్రసాదం ఇచ్చి, సెల్ఫీ కూడా దిగారు. తనకు ఒక కుక్కపిల్ల కావాలని అడగ్గానే... ఆ రోజే కుక్కపిల్లను పంపించారు. అంతేకాదు, "నేను 'ఓజీ 2' తీస్తే అందులో నువ్వే నా స్పెషల్ గెస్ట్.. ఇద్దరం కలిసి సినిమా చూద్దాం" అని పవన్ మాట ఇచ్చారు. కానీ, ఈ లోపే చిన్నారి అనంతలోకాలకు వెళ్లిపోవడంతో ఫ్యాన్స్ ఆవేదనకు గురవుతున్నారు. మరోవైపు, బాలీవుడ్ రియల్ హీరో సోనూ సూద్ సైతం నిరంజన్ కుటుంబ సభ్యులకు వీడియో కాల్ చేసి పరామర్శించారు. ఆ కుటుంబానికి తానున్నానంటూ కొండంత ధైర్యాన్ని అందించారు.

## ఏఐ రంగంలో ప్రపంచానికి దిక్సూచిగా తెలంగాణ

హైదరాబాద్: కృత్రిమ మేధ(ఏఐ) రంగంలో ప్రపంచానికి దిక్సూచిగా తెలంగాణ, బాధ్యతాయుతమైన సాంకేతికతకు చిరునామాగా హైదరాబాద్ ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణ, సామాజిక ప్రయోజనాలను జోడించి ఏఐ ప్రమాణాలకు దిక్సూచిలా తెలంగాణ నిలుస్తోందని వివరించారు. హైటెక్స్‌లో 'గ్రీన్ గ్రోత్ ఎకనమిక్ సమిట్– ది హైదరాబాద్ కలెక్టివ్' కార్యక్రమాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. 'ది మెరిడియన్ కలెక్టివ్' ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఈ సమిట్ జరగనుంది. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ "ఏఐ అంటే కేవలం క్లౌడ్ కంప్యూటింగ్, సర్వర్లు మాత్రమే కాదని, దీనివెనుక విద్యుత్, నీరు, భూమి, మానవవనరుల భాగస్వామ్యం ఉంటుందని ప్రభుత్వం గుర్తించింది. మేము ఏఐ వద్దనడం లేదు, కానీ అదెలా ఉండాలో ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తున్నాం. ప్రకృతి వనరులను హరిస్తూ ఏఐని నిర్మించడం కాకుండా, పునరుత్పాదక ఇంధన వినియోగం వంటి బాధ్యతాయుతమైన వనరుల నిర్వహణతో తెలంగాణ ఏఐకి చిరునామాగా మారుతోంది. పెట్టుబడులను ఆహ్వానించడంలో రాష్ట్రం దూకుడుగా ఉన్నప్పటికీ, అవి పర్యావరణానికి మేలు చేసేలా ఉండాలి. భూమి, నీరు, విద్యుత్ తీసుకునే పద్ధతి కాకుండా.. పరిశ్రమలు స్థానిక నైపుణ్యాలను పెంపొందించాలి. హరిత ఇంధనాన్ని, రీసైకిల్ చేసిన నీటిని మాత్రమే వినియోగించాలి. ప్రపంచవ్యాప్తంగా కార్బన్ క్రెడిట్స్ గురించి చర్చిస్తున్న సమయంలో, తెలంగాణ పీపుల్స్ క్రెడిట్ అనే కొత్త భావనను తెరపైకి తెచ్చింది. కంపెనీలు కేవలం ఉద్గారాలను తగ్గించడమే కాకుండా, స్థానిక మేధోసంపత్తిని మెరుగుపరిచే బాధ్యత తీసుకోవాలి. రైతులకు, సామాన్యులకు భరోసా, వ్యవసాయానికి, సామాన్యులకు దక్కాల్సిన నీటితో సాంకేతికత ఎప్పుడూ పోటీ పడకూడదు' అని చెప్పారు. పెట్టుబడులకు తెలంగాణ ఎంతో అనుకూలమని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## 'ఓం నమః శివాయ'తో మార్మోగిన ప్రాంగణం

మొదటి పేజి తరువాయి

ప్రబోవో సుబియాంటోతో కలిసి అక్కడి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి ప్రధాని మోదీ 'ఓం నమః శివాయ' నామస్మరణ చేయడంతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. ఈ ఆధ్యాత్మిక క్షణాలకు సంబంధించిన వీడియోను ప్రధాని తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. అంతకుముందు, ప్రధాని మోదీ, అధ్యక్షుడు ప్రబోవో సంయుక్తంగా ప్రంబనాన్ ఆలయ పునరుద్ధరణ ప్రాజెక్టును ప్రారంభించారు. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన ఈ ఆలయ పరిరక్షణ, పునరుద్ధరణ పనులకు భారత్ ఆర్థిక, సాంకేతిక సహకారం అందించనుంది. ఇందుకు సంబంధించి ఇరు దేశాల మధ్య మంగళవారం కీలకమైన ఒప్పందం (లెటర్ ఆఫ్ ఇంటెంట్) కుదిరింది. ఆలయానికి వెళ్తున్న మార్గంలో ఇరు దేశాల జాతీయ జెండాలతో స్థానికులు ఘన స్వాగతం పలికారు. 10వ శతాబ్దంలో నిర్మించిన ప్రంబనాన్, ఇండోనేషియాలోనే అతిపెద్ద హిందూ దేవాలయాల సముదాయం. ప్రధానంగా ఇది త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు అంకితం చేయబడింది. ఈ సముదాయం నడిబొడ్డున 47 మీటర్ల (154 అడుగులు) ఎత్తుతో శివాలయం అత్యంత ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఈ ఆలయ గోడలపై రామాయణ గాథలను వర్ణించే అద్భుతమైన శిల్పాలు చెక్కబడి ఉన్నాయి. ఇది ఒకప్పుడు దాదాపు 240 చిన్న, పెద్ద ఆలయాలతో ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ క్షేత్రాలలో ఒకటిగా విలసిల్లింది. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, భారత్–ఇండోనేషియా మధ్య కేవలం సముద్ర సంబంధమే కాదని, శతాబ్దాల నాటి చారిత్రక, సాంస్కృతిక బంధం ఉందని అన్నారు. "మన సంబంధాల మూలాలు రామాయణ, మహాభారతాల ఉమ్మడి వారసత్వంలో ఉన్నాయి. బోరోబుదూర్, ప్రంబనాన్ వంటి అద్భుత కట్టడాలు మన అనుబంధానికి ప్రతీకలు" అని ఆయన ఇండోనేషియా పార్లమెంటులో ప్రసంగిస్తూ పేర్కొన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, అధ్యక్షుడు ప్రబోవోతో చర్చలు జరపడంతో పాటు ప్రవాస భారతీయులతో కూడా సమావేశమయ్యారు.

## భారీ ఆర్థిక సేవల సంస్థ బీఎన్‌కే ఫైనాన్షియల్ గ్రూప్‌తో లోకేశ్ కీలక సమావేశం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన నేడు బుసాన్ నగరంలో కీలక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వానికి, కొరియా కంపెనీలకు మధ్య వారధిగా నిలిచేందుకు ఏపీఈడీబీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'అపెక్స్-కొరియా' సహాయ కేంద్రాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై అక్కడి ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ బీఎన్‌కే ఫైనాన్షియల్ గ్రూప్ ఉన్నతస్థాయి బృందంతో సమావేశమయ్యారు.

అమరావతిలో బ్రాంచ్ పెట్టండి: బీఎన్‌కేకు లోకేశ్ పిలుపు

బుసాన్‌లో బీఎన్‌కే ఫైనాన్షియల్ గ్రూప్ ఎండీ లీ క్వాంగ్ జున్, బీఎన్‌కే క్యాపిటల్ సీఈవో సన్ డే జిన్‌తో పాటు పలువురు పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు గల అపార అవకాశాలను వివరించారు. రాష్ట్ర ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న అమరావతిలో బీఎన్‌కే ఫైనాన్షియల్ శాఖను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే, రాష్ట్రంలోని స్టార్టప్‌లు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అండగా నిలిచేందుకు బీఎన్‌కే వెంచర్ క్యాపిటల్ సంస్థ.. ఏపీలోని ఆర్టీఐహెచ్‌లో భాగస్వామి కావాలని ఆహ్వానించారు. అమరావతి, పారిశ్రామిక పార్కులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఫైనాన్సింగ్ అందించే అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, నౌకా నిర్మాణం వంటి రంగాల్లోని తమ క్లయింట్‌లను ఏపీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. మంత్రి లోకేశ్ ప్రతిపాదనలపై బీఎన్‌కే ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. తమ గ్రూప్‌లో మూడు బ్యాంకులు, సెక్యూరిటీస్, క్యాపిటల్, అసెట్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాలు ఉన్నాయని, తమకు కొరియాలో 398, విదేశాల్లో 75 శాఖలు ఉన్నాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. బీఎన్‌కే ఫైనాన్షియల్ గ్రూప్ ఆస్తుల విలువ సుమారు 101.9 బిలియన్ డాలర్లు (దాదాపు రూ. 9.64 లక్షల కోట్లు) ఉండటం గమనార్హం.

కొరియా సంస్థలకు 'అపెక్స్' అండ

అంతకుముందు మంత్రి లోకేశ్ బుసాన్‌లో 'అపెక్స్-కొరియా' (ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌టర్నల్ ఎంగేజ్‌మెంట్-కొరియా) పేరుతో ఏర్పాటు చేసిన పెట్టుబడిదారుల సహాయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇది రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలనుకునే కొరియా సంస్థలకు, ప్రభుత్వానికి మధ్య అనుసంధానకర్తగా వ్యవహరిస్తుందని లోకేశ్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో కార్యకలాపాలు సాగిస్తున్న కొరియా కంపెనీలకు కూడా ఈ కేంద్రం అవసరమైన సేవలు అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఏపీఈడీబీ సీఈవో సగిలి షన్మోహన్, ఏపీ మారిటైమ్ బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య, పరిశ్రమలశాఖ కమిషనర్ శుభం బన్సాల్ పాల్గొన్నారు.

## డిజిటల్ గవర్నెన్స్ దిశగా చర్యలు వేగవంతం చేయాలి

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ కార్యక్రమాల అమలులో బాధ్యతగా పనిచేస్తున్న వారి పట్ల నిర్లక్ష్యం వహించడాన్ని తీవ్రంగా పరిగణించారు. క్షేత్రస్థాయిలో బిల్లులు రాకపోవడంతో చెల్లింపులు నిలిచిపోయినట్లు ఆర్థిక శాఖ అధికారులు చెప్పినప్పటికీ... ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. బిల్లులు అందకపోవడం, చెల్లింపులు చేసినా ఏజెన్సీలు పంపిణీ చేయలేదనే కారణాలపై ఆయన సంతృప్తి చెందలేదు. వేతన చెల్లింపుల్లో జాప్యంపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఏమాత్రం వెనక్కు తగ్గవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. పాలన మరింత పారదర్శకతుతో నిర్వహించేందుకు డిజిటల్ గవర్నెన్స్ దిశగా చర్యలు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయడంతోపాటు అవసరమైన చట్టాలను రూపొందించాలన్నారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్డీలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతోపాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులతోపాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు అందించేందుకు వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ విభాగాల్లోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, వారి జీతాలు, బ్యాంక్ ఖాతాల వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని చెప్పారు.

### పీఎఫ్ ఇవ్వని ఏజెన్సీలపై చర్యలు

రాష్ట్రంలో దాదాపు 4,800 కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఉండగా.. ఇందులో 4,300 ఏజెన్సీలు ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లింపులు చేసినా, ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించడం లేదని వివరించారు. ఉద్యోగులకు వేతనాలు చెల్లించకపోవడంతో ప్రభుత్వానికే చెడ్డపేరు వస్తుందని, నిర్లక్ష్యంగా వహిస్తున్న ఏజెన్సీల పట్ల ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడాన్ని కూడా సీఎం తప్పు పట్టినట్లు సమాచారం. అలాంటి ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డిజిటల్ గవర్నెన్స్‌తో ఈ సమస్యకు చెక్ పెట్టాలని సూచించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 1 నుంచి గరిష్టంగా 5వ తేదీలోగా పారదర్శకంగా జీతాల చెల్లింపులు జరిపేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. పూర్తి వివరాలను డిజిటలైజ్ చేసేందుకు వివిధ విభాగాల అధికారులతో ఒక కమిటీని నియమించాలని సూచించారు. కమిటీ వంద రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. హెల్త్ కార్డులు, ఇతర ప్రయోజనాలు అమలు చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను కూడా డిజిటలైజ్ చేయాలన్నారు. నిరంతరం పర్యవేక్షించేందుకు ఆర్థిక శాఖ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఎంఏయూడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎం ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ వైస్ చైర్మన్ శాంతి కుమారి, వేతన సవరణ కమిషనర్ ఎన్.శివ శంకర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ప్రణాళికా విభాగం కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### పెట్టుబడి పెట్టేందుకు సానుకూలత

## వ్యక్తం చేసిన బూ యంగ్ గ్రూప్

మొదటి పేజి తరువాయి

బుసాన్‌లో బూ యంగ్ గ్రూప్ సీఈవో ఓ ప్రెసిడెంట్ ర్యాన్ కాంగ్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పాదరక్షలు, విడిభాగాల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఆయన కంపెనీని ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు అత్యంత అనుకూలమైన వాతావరణం ఉందని, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని పక్కాగా అమలు చేస్తున్నామని లోకేశ్ వివరించారు. సింగిల్ విండో విధానంలో పరిశ్రమకు కావాల్సిన అన్ని అనుమతులను వేగంగా మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రధాన పారిశ్రామిక జోన్లలో కంపెనీ ఏర్పాటుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్ కనెక్టివిటీ సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మంత్రి లోకేశ్ ప్రతిపాదనలపై బూ యంగ్ గ్రూప్ సీఈవో ర్యాన్ కాంగ్ సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ యూనిట్ ఏర్పాటు చేయడానికి సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. అయితే, కార్యకలాపాలను వెంటనే ప్రారంభించేందుకు వీలుగా 'రెడీ బిల్ట్ షెడ్ల' కోసం అన్వేషిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. తమ సంస్థ స్కైకార్ప్ గ్రూప్‌లో భాగమని, ప్రపంచవ్యాప్తంగా 4,300 మంది కస్టమర్లు, 1.10 లక్షలకు పైగా అంతర్జాతీయ షిప్‌మెంట్లు నిర్వహించేంత పెద్ద నెట్‌వర్క్ తమకు ఉందని వివరించారు. తమకున్న గ్లోబల్ నెట్‌వర్క్ ద్వారా భారతీయ తయారీ రంగాన్ని ప్రపంచ పంపిణీ వ్యవస్థతో సులభంగా అనుసంధానించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం విజయవంతం కావడంతో బూ యంగ్ గ్రూప్ ప్రతినిధులు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించి, రెడీ బిల్ట్ షెడ్ల లభ్యతను పరిశీలించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పెట్టుబడి కార్యరూపం దాల్చితే రాష్ట్రంలో తయారీ రంగానికి, ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని భావిస్తున్నారు.

## తెలంగాణ విఫలం కాలేదు.. సఫలమై నిలిచింది

హైదరాబాద్: 'తెలంగాణ దివాలా తీసింది' అంటూ దిక్కుమాలిన ప్రచారాలు చేసేవాళ్లకు గట్టి కౌంటర్ పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచ బ్యాంకు' ఇచ్చిన తాజా నివేదికలో... తెలంగాణ ఎగువ మధ్య స్థాయిని దాటిన రాష్ట్రం అంటూ పేర్కొనడంపై కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. దేశంలోనే ఈ ఘనత సాధించిన టాప్–5 అగ్ర రాష్ట్రాల్లో తెలంగాణ నిలవడం మనకందరికీ గర్వకారణమంటూ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై పరోక్షంగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కేసీఆర్ దార్శనిక పాలన వల్లే ఈ అద్భుతం సాధ్యమైందని కేటీఆర్ స్పష్టం చేశారు. పదేళ్ల కిందట వరకు దరిద్రం తాండవించిన ప్రాంతం కాస్తా... నేడు ధనిక రాష్ట్రంగా మారిందని అన్నారు. తెలంగాణ ప్రజలు బికారులు కాదని, సిరిసంపదలతో తులతూగే తెలంగాణ తల్లి బిడ్డలని వ్యాఖ్యానించారు. తమ చెమటను, నైపుణ్యాన్ని, మేధస్సును ధారపోసి తెలంగాణను శిథిలాల నుంచి శిఖరాలకు చేర్చిన ప్రతి పౌరుడికీ ఈ సందర్భంగా సెల్యూట్ చేస్తున్నామని చెప్పారు. "తెలంగాణ వస్తే ఏం పెరిగింది అని అడిగేవారు చూడాలి. ఇక్కడ జాతి సంపద పెరిగింది, జనం ఆదాయం అద్భుతంగా వృద్ధి చెందింది" అని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అద్వితీయంగా ముందుకు దూసుకెళ్లిందని కేవలం జాతీయ నివేదికలే కాదు, ఇప్పుడు ఏకంగా అంతర్జాతీయ సంస్థలే స్టాంప్ వేసి చెబుతున్నాయన్నారు. రాజకీయ స్వార్థం కోసం ప్రతిదానికీ 'దివాలా.. దివాలా' అంటూ మైకుల ముందు అరిచే వాళ్ల నోళ్లు మూయించడానికి ప్రపంచ బ్యాంకు ఇచ్చిన ఈ తాజా నివేదికే ఒక పవర్ ఫుల్ సమాధానమని పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌కు నీళ్లు ఇవ్వాలన్న నిజాయతీ లేదు

హైదరాబాద్: సీఎం రేవంత్‌కు నీళ్లు ఇవ్వాలన్న నిజాయతీ లేదని.. అబద్ధాల ప్రవాహంలో ఆయన మునిగి తేలుతున్నాడంటూ మాజీ మంత్రి హరీష్‌రావు మండిపడ్డారు. ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రాణహిత చేవేళ్ల పేరు మీదు రూ.2,300 కోట్లు దోచేశారని.. తుమ్మిడిహెట్టికి అనుమతులు ఉన్నాయని అబద్ధాలు చెప్పారంటూ దుయ్యబట్టారు. "నీళ్లుండి కూడా రైతులకు సాగునీరు ఇవ్వలేకపోతున్నారు. బేసిక? నాలెడ్జ్ లేని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. సీఎంగా రేవంత్, మంత్రిగా ఉత్తమ్ ఫెయిల్ అయ్యారు. చెరువులు నింపే అవకాశం ఉన్న నింపడం లేదు. గోదావరి నీళ్లు వృథాగా పోతుంటే ఈ ప్రభుత్వానికి సోయి లేదు. అసత్యాలు చెప్పడంలో రేవంత్‌కు నోబెల్ బహుమతి ఇవ్వాలి. దేవాదులు నీటిని ఎందుకు ఎత్తిపోయడం లేదు. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయమని అంటే ఎన్డీఎస్ఏ సాకు చెబుతున్నారు. నీళ్లుండి కూడా మోటార్లు ఆన్‌చేయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్" అంటూ హరీష్‌రావు దుయ్యబట్టారు. "నీళ్లు లేని చోట ప్రాజెక్టులకు కాంగ్రెస్ రూపకల్పన చేసింది. చిల్లర రాజకీయాల కోసం రైతుల ప్రయోజనాలు తాకట్టు పెట్టారు. తుమ్మిడిహెట్టి దగ్గర అనుమతి తెచ్చామని రేవంత్ అంటున్నారు. అనుమతి కాపీని సీఎం రేవంత్ బయటపెట్టాలి. అనుమతి డ్యాకుమెంట్‌ను చూపిస్తే నేను రాజీనామా చేస్తా. అనుమతి కాపీ లేకుంటే తప్పయిందని రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పు. రాజకీయాల కోసమే అలా మాట్లాడానని రేవంత్ ఒప్పుకోవాలి" అని హరీష్‌రావు పేర్కొన్నారు.

## నాన్నా.. మీరే నా స్ఫూర్తి

మొదటి పేజి తరువాయి



"మీరే నా స్ఫూర్తి.. మీ ఆశీస్సులే నా ధైర్యం.. మిస్ యూ నాన్నా" అంటూ జగన్ భావోద్వేగంతో కూడిన ట్వీట్ చేశారు. వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళు లర్పిస్తున్న ఫొటోలను పంచుకున్నారు. ఇడుపులపాయలో నిర్వహించిన వేడుకల్లో వైఎస్ విజయమ్మ, వైఎస్ భారతితో పాటు పలువురు వైసీపీ సీనియర్ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిరుపేదల సంక్షేమం, ఉచిత విద్య, వైద్యం, ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా వైఎస్సార్ చేసిన సేవలను ఈ సందర్భంగా నేతలు కొనియాడారు. ప్రజల హృదయాల్లో నిలిచిన నేతగా రాజన్న ఎప్పటికీ స్ఫూర్తిదాయకుడని వారు స్మరించుకున్నారు.

## టెట్‌లో వీళ్లూ పాస్ కావాలనడం ఎంతవరకు కరెక్టు?

తాడేపల్లి: టెట్ నిబంధనలతో టీచర్లు చాలా ఇబ్బందులు పడుతున్నా చంద్రబాబు పట్టించుకోకపోవడం అన్యాయమని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. 2011 ముందు నుంచి టీచర్లుగా ఇప్పటికీ పనిచేస్తున్న వారు కూడా టెట్ పరీక్ష తప్పనిసరిగా పాస్ కావాలన్న నిబంధన పెట్టడంతో దాదాపు లక్షమందికి పైగా టీచర్లు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ మేరకు వైఎస్ జగన్ ఎక్స్‌లో స్పందిస్తూ.. "20-25 ఏళ్లకు పైబడి సబ్జెక్టు టీచర్లుగా కొనసాగుతున్న వీళ్లు, ఇప్పుడు అన్ని సబ్జెక్టుల సిలబస్‌తో ఉన్న టెట్ పరీక్ష పాస్‌కావాలని, అందులోకూడా గరిష్టంగా 60శాతం మార్కులు రావాలని చెప్పడం ఎంతవరకు సమంజసం? పైగా వీళ్లంతా అప్పట్లో డీఎస్సీ ఎలిజిబిలిటీ టెస్టులో ఉత్తీర్ణులు కాబట్టేకదా ఉద్యోగాలు వచ్చాయి? వారికి ఉద్యోగాలు ఇచ్చేటప్పుడు అప్పట్లో "టెట్" అనే పరీక్షే లేనప్పుడు, ఇప్పుడు వీళ్లుకూడా టెట్ పరీక్షలో పాస్ కావాలని రూల్ పెట్టడం ఎంతవరకు కరెక్టు?" అని నిలదీశారు.

టీచర్లకు మానసిక ఒత్తిడి


టీచర్లందరికీ టెట్‌ను తప్పనిసరి చేస్తూ జాతీయ విద్యాహక్కు చట్టం ప్రకారం 2011 నుంచి టెట్‌ను తప్పనిసరి చేస్తే, ఈ చట్టం రాకముందు నుంచే టీచర్ ఉద్యోగాలు చేస్తున్నవారికి "టెట్" పరీక్షను ఎందుకు తప్పనిసరి చేస్తున్నారంటూ వాళ్లు చేస్తున్న వాదనలో న్యాయం ఉంది కదా? అని వైఎస్ జగన్ అన్నారు. "అప్పట్లో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పాస్ అయిన తర్వాతే వారికి ఉద్యోగం ఇవ్వడం జరిగింది కదా? టెట్ పరీక్ష నిబంధన కారణంగా ప్రమోషన్ల సమస్యే కాకుండా, చివరకు ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్నారని, మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని టీచర్లంతా వాపోతున్నారు. కానీ, చంద్రబాబు ఈ టీచర్ల ఇబ్బందుల గురించి పట్టించుకోవడంలేదు. చట్టాన్ని సవరించాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపాలన్న ధ్యాసకూడా ఆయనకు లేకుండా పోయింది. టెట్ రాకముందు అంటే 2011కు ముందు సర్వీసులో ఉన్న టీచర్లందరికీ, టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి, టీచర్లకు ఉపశమనం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాను. వారంతా అప్పట్లో కాంపిటేటివ్ పరీక్షలు పాస్ అయిన తర్వాతనే వారికి ఉద్యోగాలు వచ్చాయి అన్నది మరిచిపోకూడదు అనికూడా ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను మరొక్కసారి" అని చెప్పారు.

## ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం వైఫల్యం.. కిషన్ రెడ్డి

ఢిల్లీ: 53 లక్షల మెట్రిక్ టన్నుల కొనగోలుకు కేంద్రం అంగీకారం తెలిపినా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో వైఫల్యం చెందిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. రైతు గోస ఉద్యమం తరువాతనే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలును వేగవంతం చేసిందన్నారు.రైస్ మిల్లులలో మిల్లింగ్ వేగవంతం చేసి ఖీజ× కి బియ్యాన్ని పంపాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైనే ఉందని తెలిపారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ..ధాన్యం కొనుగోలు విషయంలో ,మిల్లింగ్ విషయంలో పక్కా వ్యవస్థతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలి.ఖరీఫ్ 2024-25 36 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలుకు అంగీకరిస్తే ఈరోజు వరకు 13-14 శాతం బియ్యం పంపలేదు.2024-26 ఖరీఫ్ సీజన్ బియ్యం ఇంకా ఖీజ× కి చేరలేదు. గతంలో బిఆర్ ఎస్ ఇదేవిధంగా వ్యవహరించింది. ధాన్యం కొనుగోళ్ల కోసం చీజణజ ద్వారా రాష్ట్రాలకు కేంద్రం రుణాలిస్తుంది.2024-26 లో 37 వేల కోట్లు రాష్ట్రానికి రుణాలు ఇచ్చాం" అన్నారు. 2026-27 లో కూడా సుమారు 23 వేల కోట్లు రుణాలు ఇచ్చామని ఢిల్లీలో కాంగ్రెస్ బీఆర్ఎస్ కలిసి ధర్నా చెయ్యండని అప్పడు వాస్తవాలు చెబుతామని పేర్కొన్నారు. కేంద్రం చిత్తశుద్ధితో పనిచేస్తుందని. రైతుల ధాన్యం ఉత్పత్తి స్థాయికి తగ్గట్టు మౌలిక వసతులు పెంచాలని. పేదలకు ఇచ్చే సన్నబియ్యంలో 70 శాతం నిధులు కేంద్రం నుంచే వస్తున్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కాగా కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన తెలంగాణ బీజేపీ నేతల బృందం కలిసింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్, ఎమ్మెల్యేలు వెంకట రమణారెడ్డి, పాయల్ శంకర్, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, తెలంగాణ బిజెపి కిసాన్ మోర్చా నేతలు కేంద్రమంత్రిని కలిసి ధాన్యం కొనుగోళ్లు, బియ్యం సేకరణ అంశాలపై కేంద్రమంత్రి ప్రహ్లాద్‌కి వినతిపత్రం అందజేశారు.

### ఏపీలో ఫుట్‌వేర్ హబ్‌కు అడుగులు..

## హ్యోసంగ్‌కు లోకేశ్ కీలక ప్రతిపాదనలు



అమరావతి: దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్.. ప్రముఖ హ్యోసంగ్ గ్రూప్ ఉన్నతస్థాయి ప్రతినిధులతో బుసాన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఫుట్‌వేర్ తయారీ రంగాన్ని మరింత విస్తరించేలా పలు కీలక ప్రతిపాదనలు చేశారు. కుప్పంలో హ్యోసంగ్ ఫుట్‌వేర్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినందుకు కంపెనీ ప్రతినిధులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. అదే ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ ఫుట్‌వేర్ కాంపొనెంట్, మెటీరియల్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని కూడా ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో దిగుమతులపై ఆధారపడటం తగ్గడంతో పాటు ఉత్పత్తి వ్యయాలు తగ్గుతాయని వివరించారు. ప్రీమియం బ్రాండ్ల కోసం పెర్ఫార్మెన్స్ టెక్నాలజీ, ఏఐ ఆధారిత కస్టమైజేషన్, సస్టెయినబుల్ మెటీరియల్స్‌పై పరిశోధనలు జరిగే నెక్స్ట్ జనరేషన్ అథ్లెటిక్ ఫుట్‌వేర్ ఆర్‌అండ్‌డీ, ఆసియా-పసిఫిక్ ఇన్నోవేషన్ సెంటర్‌ను కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుకు సేవలందించేలా సమగ్ర దక్షిణ భారత తయారీ క్లస్టర్‌ను అభివృద్ధి చేయాలని లోకేశ్ ప్రతిపాదించారు. ఇందులో కుప్పంలో ప్రధాన కార్యాలయం, తిరుపతిలో విడిభాగాల తయారీ కేంద్రం, విశాఖపట్నంలో డిజైన్, కార్పొరేట్, లాజిస్టిక్స్ విభాగాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే హ్యోసంగ్ ఫుట్‌వేర్‌కు చెందిన టైర్-1, టైర్-2 విక్రేతలతో ఏపీలో సప్లయర్ సమావేశం నిర్వహించాలని కోరారు. సమావేశంలో హ్యోసంగ్ కార్పొరేషన్ బిజినెస్ సీఈవో హెయో సియోంగ్-రియోంగ్ స్పందించారు. కుప్పంలో రూ.900 కోట్ల పెట్టుబడితో గ్రీన్‌ఫీల్డ్ నాన్-లెదర్ ఫుట్‌వేర్ ప్లాంట్‌ను ఇప్పటికే ప్రకటించినట్లు తెలిపారు. అడిడాస్‌తో పాటు పలు అంతర్జాతీయ బ్రాండ్లకు ఓఈఎం సరఫరాదారుగా ఉన్న ఈ ప్లాంట్‌లో ఏడాదికి 2 కోట్ల జతల స్పోర్ట్స్ షూలను తయారు చేయనున్నట్లు చెప్పారు. మొదట ఎగుమతులను లక్ష్యంగా పెట్టుకుని ఉత్పత్తి ప్రారంభిస్తామని, తర్వాత దేశీయ మార్కెట్‌కు కూడా విస్తరిస్తామని వెల్లడించారు. పుణే, చెన్నై, అనంతపురం జిల్లా గూడపల్లిలో ఆటో విడిభాగాల తయారీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని స్పష్టం చేశారు.

## పదోన్నతి ద్వారా పర్యవేక్షణ ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం. జయ సాల్మన్ రాజ్ కు సన్మానం .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ .నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ జీవి గూడెం నల్లగొండ జిల్లా నందు పదోన్నతి ద్వారా ఎం జయ సాల్మన్ రాజ్ పర్యవేక్షక ఇంజనీర్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేడి జయరావు కార్యదర్శి వి మధుసూదనాచారి సహాధ్యక్షులు సిహెచ్ మహేష్ వైస్ ప్రెసిడెంట్ దుర్గయ్య వైస్ ప్రెసిడెంట్ ఎండి యూనస్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ విజయ రాజు ఏఈ రాజరత్నం సర్కిల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొని పర్యవేక్షకు ఇంజనీర్ గారికి శుభాకాంక్షలు అభినందలు తెలియజేశారు.

## మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా

### ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



లోకల్ గైడ్. ఖమ్మంఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి.జయంతి సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..ఈ సందర్భంగా ప్రజలే తన కుటుంబమని భావించి, వారి సంక్షేమమే పరమావధిగా జీవితాంతం కృషి చేసిన మహోన్నత ప్రజా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కోనియాడారు.. సంక్షేమ పాలనతో సరికోత్త చరిత్ర సృష్టించిన మహానీయుడని పేర్కొన్నారు...ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ ఖాదర్ బాబా,ఆర్.టి.ఏ మెంబర్ గజ్జెల వెంకన్న,మద్దినేని బేబి స్వర్ణకుమారి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి,సయ్యద్ హుస్సేన్,బోడ్డు బోందయ్య,గౌస్,కిలారు అనిల్,బోమ్మడి శ్రీనివాస్,శ్రీలత, బాలగంగాధర్,అజ్గార్,పంది రాజు తదితరులు పాల్గొన్నారు..

## సత్తుపల్లి మున్సిపాలిటీలో - మెయిన్ రోడ్



లోకల్ గైడ్. సత్తుపల్లి.ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ స్వర్గీయ శ్రీ౯ూ రాజశేఖర్ రెడ్డి గారి 77 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ...సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా,వైస్ చైర్మన్ బొంతు సుమలత , పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహా రావు,సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళా, యూత్, అంబఅ నాయకులు పాల్గొన్నారు..,.

## నామినేటెడ్ పదవికై ముఖ్యమంత్రి కి విన్నపం



జూలై 8 . లోకల్ గైడ్ కరీంనగర్ : ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న రాష్ట్ర మరియు జిల్లాస్థాయి నామినేటెడ్ పదవుల భర్తీకి మార్గం సుగమము అవడంతో కరీంనగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరగోని శ్రీనివాస్ గౌడ్ తనకు ఏదైనా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవిని నామినేట్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి వినతి చేశారు తను సుదీర్ఘకాలం 4ూ ఏండ్లు లుగా పార్టీలో ఉంటూ సేవలు చేశానని గత ఎన్నికలలో పార్టీ విజయానికి పొన్నం ప్రభాకర్ గారికి కావ్యం పల్లి సత్యనారాయణ తదితర ఎమ్మెల్యే అభ్యర్థులందరికీ నియోజకవర్గాల్లో తిరిగి వారి గెలుపుకు ఎంతో కృషి చేశానని తనకు వాటికి గుర్తింపుగా నామినేటెడ్ పదవి ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు అలాగే ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర రవాణా బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కూడా వినతి పత్రాన్ని సమర్పించారు తప్పనిసరిగా తనకు గుర్తింపునిచ్చి నామినేటెడ్ పదవి కేటాయిస్తే పార్టీకి మరింత సేవలు చేస్తూ రాబోయే ఎన్నికల్లో కూడా పార్టీ గెలుపునాకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు

## పిత్తాశయ రాళ్లను నిర్లక్ష్యం చేయొద్దు .

డా. శ్రీమన్నారాయణ.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.నల్గొండ: ప్రస్తుతం పిత్తాశయ రాళ్ల సమస్య వయస్సు, లింగ భేదం లేకుండా అన్ని వర్గాల వారిలో పెరుగుతోందని, ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని యశోద హాస్పిటల్స్, సోమాజిగూడకు చెందిన సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. శ్రీమన్నారాయణ అన్నారు. నల్గొండలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో ఈ సమస్య ప్రధానంగా 40 సంవత్సరాలు దాటిన, అధిక బరువు ఉన్న మరియు పలుమార్లు గర్భం దాల్చిన మహిళల్లో ఎక్కువగా కనిపించేదని, ప్రస్తుతం పిల్లల నుంచి పెద్దల వరకు అందరిలోనూ ఈ సమస్యను గుర్తిస్తున్నామని తెలిపారు. పిల్లల్లో జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం, తగినంత నీరు తాగకపోవడం, కొన్ని రక్త సంబంధిత వ్యాధులు ప్రధాన కారణాలుగా ఉంటే, పెద్దల్లో బయట ఆహారం ఎక్కువగా తీసుకోవడం, అధిక కొవ్వు పదార్థాలు తినడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఒకేసారి ఎక్కువగా భోజనం చేయడం ప్రసవానంతర మార్పులు వంటి కారణాలు పిత్తాశయ రాళ్లకు దారితీస్తున్నాయని వివరించారు.గ్యాస్ సమస్య, కడుపు నొప్పి, ముఖ్యంగా కుడివైపు పై పొత్తికడుపులో నొప్పి, వెన్నునొప్పి, కడుపు ఉబ్బరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. చికిత్స ఆలస్యం చేస్తే కామెర్లు , జ్వరం, ప్యాంక్రియాటైటిస్ , సెప్సిస్ వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు.పిత్తాశయ రాళ్లకు శాశ్వత చికిత్స శస్త్రచికిత్స మాత్రమేనని, రాళ్లు ఉన్నట్లు నిర్ధారణ అయిన తర్వాత వైద్యుల సలహా మేరకు సరైన సమయంలో శస్త్రచికిత్స చేయించుకోవడం ఉత్తమమని తెలిపారు. ఈ శస్త్రచికిత్సలో రాళ్లతో పాటు మొత్తం పిత్తాశయాన్ని తొలగిస్తారని వివరించారు.ప్రస్తుతం లాపరోస్కోపిక్, రోబోటిక్ విధానాల్లో శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ముఖ్యంగా రోబోటిక్ శస్త్రచికిత్స ద్వారా తక్కువ నొప్పి, త్వరగా కోలుకోవడం, తక్కువ రక్తస్రావం, తక్కువ సమస్యలు వంటి ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.శస్త్రచికిత్స అనంతరం సుమారు ఒక నెల రోజుల పాటు వేయించిన ఆహారం, అధిక నూనె పదార్థాలు తగ్గించి, తేలికపాటి ఆహారం తీసుకోవాలని సూచించారు.పిత్తాశయ రాళ్ల వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం చాలా అరుదని, అయితే రాళ్లను ఎక్కువకాలం నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో చికిత్స పొందడం ద్వారా అనవసరమైన సమస్యలను నివారించవచ్చని డా. శ్రీమన్నారాయణ పేర్కొన్నారు.ఈ పాత్రికేయుల సమావేశంలో యశోద హాస్పిటల్స్, సోమాజిగూడకు చెందిన మేనేజర్ ఉమేష్, అసిస్టెంట్ మేనేజర్ వినోద్, పాత్రికేయ మిత్రులు ఇతరులు పాల్గొన్నారు.

## ఈనెల 10వ తేదీన రైతు ఆశీర్వాద సభ...



లోకల్ గైడ్. ఖమ్మం. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి తుమ్మల కీలక ప్రకటన.ఈనెల 10వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు మధిర నియోజకవర్గ పరిధిలోని, చింతకాని మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు కాంగ్రెస్ కార్యకర్తలకు కీలక విజ్ఞప్తి చేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం హామీలను అమలు చేస్తుందని మంత్రి తుమ్మల తెలిపారు. తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని దీంట్లో భాగంగానే ఈరోజు వరకు 7.750 45. కోట్ల రూపాయలను అర్హులైన రైతుల ఖాతాల్లో జమ చేసావని మంత్రి తుమ్మల తెలిపారు. తెలంగాణ రాష్ట్రములో. రైతులు వ్యవసాయాన్ని పండుగ లాగా చేసుకోవటమే ప్రభుత్వ ఉద్దేశం అని మంత్రి తుమ్మల తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పామాయిల్ పంట సాగు విస్తీర్ణం దేశంలోనే నెంబర్ వన్ గా ఉందని, వచ్చే రెండు మూడు నెలల్లో ఖమ్మం జిల్లాలో రెండు పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని పంట మార్పిడి ద్వారా రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి తుమ్మల వివరించారు.

## కారేపల్లి లో ప్రజాహృదయ నాయకుడు డాక్టర్.వై ఎస్ ఆర్ 77 వ జన్మదిన వేడుకలు ఘనంగా

### మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 8 : కారేపల్లి మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి దివంగత వైస్.రాజశేఖర్ రెడ్డి 77 జన్మదిన వేడుకలను సింగరేణి మండల కాంగ్రెస్ కమిటీ, మండలఅధ్యక్షులు తోటకూరి రాంబాబు ఆధ్వర్యంలోసినిమా హాల్ సెంటర్ లో ఆయన విగ్రహం వద్ద పూలమాల తో నీవాళ్ళు అర్పించి అనంతరం నినాదలతో స్మరించుకుంటూ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. వైస్సార్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ప్రజాసంక్షేమ పథకాలు అనేకం ఇచ్చారని, వాటిలో ప్రధాన మైనవి రైతు రుణ మాఫీ , ఆరోగ్య శ్రీ , ఉచిత కరెంట్ , ఇందిరమ్మ ఇండ్లు, 1 రూపాయికి రేషన్ బియ్యం లాంటివి అని నాయకులుఅన్నారు . ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల ,జిల్లాకార్యదర్శి బానోత్ రామ్మూర్తినాయక్ ,జిల్లానాయకులు తలారి చంద్రప్రకాష్ ,సురేందర్ మనియర్, భీముడునాయక్ ,విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచ్ లు మేదరిటోనీ , బానోత్ హీరాలాల్ ,వాంకుడోత్ హనుమంతరావు నాయకులు మాజీ ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్ , హనీఫ్ , బొల్లా రమేష్ తాజుద్దీన్ , రూప్లనాయక్ , నాగులు , వెంకటేశ్వర్లు ఈర్య,షఫీ ,చాంద్ పాషా వినోద్ , దేవుసింగ్ , యాకుబ్ అలీ , సంగు , షేరు , గాంధీ , తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం..

### జయంతి వేడుకల్లో కరకగూడెం కాంగ్రెస్ నేతల నివాళి



పినపాక/కరకగూడెం : లోకల్ గైడ్ :కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు డాక్టర్ చందా సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్‌తో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహానేత వైఎస్సార్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కారంగా సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. అనంతరం వరుసగా మూడోసారి కరకగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్‌తో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీలో నియమితులైన ఎర్ర సురేష్, నాగబండి వెంకటేశ్వర్లను డాక్టర్ చందా సంతోష్ కుమార్ శాలువాలతో సత్కరించి అభినందించారు. అలాగే తొలిసారిగా కరకగూడెం విచ్చేసిన డాక్టర్ చందా సంతోష్ కుమార్‌కు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన కన్నాయిగూడెం గ్రామ సర్పంచ్ విజయ్‌ను కూడా శాలువాతో సత్కరించి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎర్ర సురేష్, డీసీసీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు నాగబండి వెంకటేశ్వర్లు, కన్నాయిగూడెం సర్పంచ్ కల్తీ విజయ్, గొల్లగూడెం సర్పంచ్ ఎల్లబోయిన ముత్తమ్మ, ఉపసర్పంచ్‌లు, మండల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధుల విడుదలకు కాంగ్రెస్ శ్రేణుల హర్షం

**చర్లలో సీఎం రేవంత్, మహేష్ కుమార్ గౌడ్‌కు పాలాభిషేకం**



భద్రాచలం/చర్ల : లోకల్ గైడ్ :రైతు భరోసా పథకం కింద రూ.9 వేల కోట్ల పెట్టుబడి సాయాన్ని సకాలంలో విడుదల చేసి రాష్ట్ర రైతాంగానికి అండగా నిలిచిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు చర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. రైతుల పక్షాన నిలిచి సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి, జిల్లా జనరల్ సెక్రటరీ సోడి చలపతి, ఆత్మ కమిటీ చైర్మన్ బుచ్చిబాబు, జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ కారంపూడి సాల్మన్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎదులాపురం మున్సిపాలిటీ పెద్ద తండాలో శీతల పండుగ సందర్భంగా ప్రజలు, స్థానిక.



లోకల్ గైడ్. ఎదులాపురం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుతో కలిసి పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డి గారు

## ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 8: తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'ఇందిరా మహిళా శక్తి' పథకం కింద నిజామాబాద్ జిల్లాలో అర్హులైన మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నగర డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ అధ్యక్షతన బుధవారం జరిగింది.ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఉమారాణి , మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం ?1.02 కోట్ల వ్యయంతో 1,700 కుట్టు మిషన్లను పంపిణీ చేస్తుండగా, అందులో కేవలం నిజామాబాద్ అర్బన్ (పట్టణ) నియోజకవర్గానికి 500 కుట్టు మిషన్లను కేటాయించి అర్హులైన లబ్ధిదారులకు అందించారన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మైనారిటీ మరియు నిరుపేద మహిళలు కుట్టుపని ద్వారా స్వయం ఉపాధి పొంది, ఆర్థికంగా స్థిరపడాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ఉచిత కుట్టు మిషన్ల పంపిణీని చేపట్టిందని తెలిపారు. దీని నిర్వహణను నిజామాబాద్‌లోని ఎన్ఏసీ సెంటర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని ఈ మిషన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ పథకం కింద ఉచిత కుట్టు మిషన్ పొందాలనుకునే మహిళలు ఆన్‌లైన్ పోర్టల్ ొస్త్రశీఎఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీఙ.ఱఅ) ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.దరఖాస్తుదారులు 18 నుండి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని తెలిపారు.కుట్టుపనిలో శిక్షణ పొందిన సర్టిఫికేట్ (ట్రైనింగ్ సర్టిఫికేట్) తప్పనిసరి.వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో ?2 లక్షల కంటే తక్కువ ఉన్నవారే అర్హులని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బోజన్న, కరీం, కోఆప్షన్ సభ్యులు నరేంధర్ సింగ్, ఖైసర్, అంతరెడ్డి విజయపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచులు

## అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ లో చేరికలు

### కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 08 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో సుల్తానాబాద్ మండలం కదంబాపూర్ గ్రామ సర్పంచ్ కర్రె గట్టయ్య కనుకుల గ్రామ సర్పంచ్ కర్రె కవిత కుమార్ పలువురు వార్డు సభ్యులు, నాయకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన



ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రూ.100 కోట్లతో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి నుండి కదంబాపూర్, కనుకుల గ్రామాల మీదుగా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామం వరకు నిర్మించే తారు రోడ్డుతో పాటు పలు అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలనే తలంపుతో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. వీరి సేవలను గ్రామాల అభివృద్ధికి మరింతగాఉపయోగించుకుని ముందుకు వెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శనీయంగా ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు ప్రజా ఆశీర్వాదం లభిస్తోందని ప్రభుత్వ విప్ విజయరమణ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి. దామోదర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నామని రాజిరెడ్డి తోపాటు పలు గ్రామాల సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సాగర్ ఆయకట్టుకు సీతారామ భరోసా



లోకల్ గైడ్. ఖమ్మంఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి లో వరద ప్రవాహం సాగుతున్న దృష్ట్యాసీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసి రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి నీళ్లు వైరా రిజర్వాయర్ కు తరలించాలని నీటి పారుదల శాఖ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీనేటి ఉదయం బిజీ కొత్తూరు వద్ద మోటార్ లు ఆన్ చేసిన అధికారులు.సాగర్ మెయిన్ బ్రాంచ్ కెనాల్ లోకి చేరే గోదావరి నీళ్లు 13 కిలో మీటర్ల దూరం కాలువ లో వెనక్కు నడిపించి ఎస్కేప్ లాకులు నుంచి గోదావరి జలాలు వైరా రిజర్వాయర్ కు రేపు మధ్యాహ్నం వరకు చేరనున్నాయని తెలిపిన మంత్రి తుమ్మల



# కొందుర్గ్ గురుకుల పాఠశాలలో అధ్వానంగా మరుగుదొడ్లు.

**తలుపులు లేక అపరిశుభ్రంలో మరుగుదొడ్లు- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు. అధికారులు ప్రజా ప్రతినిధులకు పట్టని ఈ గురుకుల పాఠశాల దుస్థితి. ఈ గురుకులాల్లో క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కరువు. గురుకుల పాఠశాలలను సందర్శించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కొందుర్గ్ మండల అధ్యక్షులు అనేగాళ్ల ఆనంద్ మాదిగ.**






లోకల్ గైడ్, ( కొందుర్గు ):తలుపులు లేవు...సరిపడా నీళ్లు లేవు... ముక్కుపూటలాదిరే దుర్వాసనతో కొందుర్గు గురుకుల పాఠశాలల్లో మరుగుదొడ్లు కంపుకొడుతున్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం తీవ్ర ఇబ్బందులనేదుర్కొంటున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందుర్గ్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొందుర్గు మండల మాదిగ దండోరా అధ్యక్షులు అనేగాళ్ల ఆనంద్ గురుకులంలో ప్రత్యేకంగా భవనంలోని నాలుగు అంతస్తులలో గల పారిశుధ్య పరిస్థితులు స్వయంగా తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలో అధ్వానంగా ఉన్న మరుగుదొడ్లను చూసి ఆవక్కయ్యారు. పూర్తిగా చిన్న బిన్నమైన పరిస్థితులలో బాత్రూంలో పూర్తిగా మలమూత్ర విసర్జనతో నిండిపోయిన పరిస్థితిని చూసి విస్తూ పోయారు. మాల మూత్ర విసర్జనలో కూరుకుపోయి నిరుపయోగంగా తయారయ్యాయని విద్యార్థులు ఆయన దృష్టికి తెచ్చారు. తెలిపారు. ఇంత దయనియా స్థితిలో ఉన్నా ఈ ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఇలానే కొనసాగితే గురుకులం పరిస్థితిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. మెరుగైన సౌకర్యాలు కల్పించక పోతే విద్యార్థులతో కలిసి రాజీలేని పోరాటం చేస్తానని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాదిగ దండోరా నాయకులు మండల అధ్యక్షులు అనేగాళ్ల ఆనంద్ మాదిగ, బైరశీపల్లీ గ్రామ కమిటీ అద్యక్షులు చిన్న బొక్కి చిన్న. చంద్రయ్య.మహాదేవపూర్ రామకృష్ణ వెంకిర్యాల వెంకటేష్ రవి ఆగిర్యాల.చెన్నయ్య ఎంకేపల్లి దర్శన్ రమేష్ వెంకటయ్య రాములు జంగయ్య ఇంకా వివిధ గ్రామాల విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు..

# ప్రజా పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు.

**రూ.5.60 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణ పనులు పూర్తి. త్వరలోప్రజలకు హై లెవల్ బ్రిడ్జి అందుబాటులో కి. బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన కొందుర్గు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోగురి పురుషోత్తంరెడ్డి. బ్రిడ్జి నిర్మాణంతో ప్రజల చిరకాల స్వప్నం నెరవేరీ నట్లయింది.**



లోకల్ గైడ్, ( కొందుర్గు ): కొందుర్గు మండలంలోని రేగడి చిల్కమర్రి--రామచంద్రపురం గ్రామాల మధ్య రూ.5.60 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి, కల్వర్టుల పనులు తుది దశకు చేరుకున్నాయి. బుధవారం బ్రిడ్జి నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్లమెంటరీ నాయకుడు, కొందుర్గు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోగురి పురుషోత్తంరెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో కొందుర్గు మండలంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మండలంలోని శ్రీరంగాపూర్, చెరుకుపల్లి, అయోధ్యాపూర్ తండా, తంగళ్లపల్లి, ముట్పూర్ గ్రామాలకు రూ.100 లక్షలతో గ్రామపంచాయతీ భవనాలు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా అగిర్యాల, భైరంపల్లి, లక్ష్మీదేవునిపల్లి, టేకులపల్లి గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరై పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. ఉత్తరాస్పల్లి--టేకులపల్లి మధ్య రూ.1.26 కోట్లతో, తంగళ్లపల్లి--చించోడు గ్రామాల మధ్య రూ.1.98 కోట్లతో వంతెనలు, రేగడి చిల్కమర్రి--రామచంద్రపురం మధ్య రూ.1.10 కోట్లతో కల్వర్టులు, తంగళ్లపల్లి--గంగన్నగూడ రహదారిపై రూ.1.26 కోట్లతో కల్వర్టులు, చిన్న వంతెనల మరమ్మతు పనులు పూర్తికి చేరుకున్నాయని తెలిపారు.గతంలో కొందుర్గు మండలానికి ఏకీకృత పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు, పరిగి రహదారి నాలుగు లైన్ల విస్తరణ, మండల కేంద్రంలో మినీ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. మండల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మండల కాంగ్రెస్ పార్టీ తరపున, ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు అంజిరెడ్డి, కోయల నర్సింలు, ఏఈ తేజ్ మెహ్రాన్, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు..

# నిజామాబాదు జిల్లాలో దారుణం వ్యక్తిని హత్య చేసిన కుటింబికులు



నిజామాబాద్? జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 08: నిజామాబాద్? జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. మద్యం తాగి వేధిస్తున్నాడనే నెపంతో ఓ వ్యక్తిని కుటుంబీలకులంతా కలిసి హత్య చేశారని ఆరోపణ .స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోపాల్ మండలంలోని అమ్రాబాద్? గ్రామ పంచాయితీ పరిధిలోని కోక్యా నాయక్ తండాలో బానోత్? హరి నిత్యం మద్యం తాగేవాడు. అయితే మద్యం తాగి వేధిస్తున్నాడనే నెపంలో ఆయన కుటుంబీకులంతా కలిసి మంగళవారం రాత్రి బానోత్? హరి గొంతు పిసికి హత్య చేసినట్లు సమాచారం.కొడుకు, కోడలు సహకారంతో భార్యనే భర్త మరణానికి కారణం అని సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బుధవారం నిజామాబాదు ప్రభుత్వ జనరల్ హాస్పత్రికి తరలించారు.

# అజ్మీరా వీరన్న కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 8 : సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ బీక్యతండా మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న తల్లి దివంగత అజ్మీరా ఈరీ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.బుధవారం నాడు ఈరి దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై ఈరి చిత్ర పటానికి నివాళులు అర్పించి , కుటుంబ సభ్యులను పరామర్శించిన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు.ఈ కార్యక్రమంలో హన్మకొండ రమేష్, బత్తుల శ్రీను, జాల సాంబ , కాంగ్రెస్ నాయకుడు నర్సింగ్, గేట్ కారేపల్లి ఉపసర్పంచ్ కందుల శ్రీనివాసరావు, పలువురు పార్టీ నాయకులు , కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ వంద శాతం జరగాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**బిఎల్‌వోలు, బిఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలి**

**రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, జూలై - 8:లోకల్ గైడ్ :స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయినట్లు, పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలు ఓటర్లచే పూరించి తిరిగి బిఎల్ఓకి ఇవ్వడం వంద శాతం జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలు వివరాలు, ఓటరుచే పూర్తిచేసిన మీదట తిరిగి బిఎల్ఓకు అప్పగించడం కీలకమని అన్నారు. ఓటరు వివరాలతో పూర్తిచేసిన ఫారాలు బిఎల్ఓ తీసుకున్న మీదట అట్టి ఫారాలు డిజిటలైజేషన్ చేస్తారని, ఇట్టి వారి పేర్లు మాత్రమే ఓటరు డ్రాఫ్ట్ రోల్ లో వస్తాయని అన్నారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో వివరాలు పూర్తి చేసి అందించని ఓటరు పేర్లు డ్రాఫ్ట్ రోల్ లో వుండే విధంగా ప్రతి ఒక్క ఓటరు తమ ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి అందించాలని, ఈ ప్రక్రియలో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని పూరించిన పిదప తిరిగి స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. ఈ దశలో బూత్ లెవల్ ఏజంట్ లు ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి, బూత్ స్థాయి అధికారులకు అందజేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 99.07 శాతం పూర్తయినట్లు, కేవలం 3744 మంది ఓటర్లకు సంబంధించి అందుబాటులో లేకపోవడం, వివరాలు ట్రెస్ కాకపోవడంతో పంపిణీ కాలేదని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 31.57 ఎన్యుమరేషన్ ఫారాలు ఓటరుచే వివరాలు పూరించిన మీదట తిరిగి తీసుకున్నట్లు, డిజిటలైజేషన్ ప్రక్రియ చేపడుతునట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) క్రియాశీలకంగా ఉండి, వివరాల సేకరణలో సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు భూక్యా శ్యామసుందర్ నాయక్, వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, కె. వెంకట్ రావు, మంకెన రమేష్, ఆల్ల రాంబాబు, కోడిరెక్క ఉమాశంకర్, బిఆర్ఎస్వి ప్రతినిధి లింగనబోయిన సతీష్ బాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పసుమర్తి శ్రీనివాస్, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఎం పార్టి ప్రతినిధి డి. తిరుపతి, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సెక్రటరీ (కోఆర్డినేషన్) నిర్వహించిన విసిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**తెలంగాణలో చేపట్టిన నీటి పారుదల, రైల్వే ప్రాజెక్ట్ ల పెండింగ్ భూసేకరణ అంశాలపై సమీక్ష**

**కాజీపేట--విజయవాడ మూడో రైల్వే లైన్ భూసేకరణపై సమీక్ష**

**కాజీపేట--విజయవాడ మూడో రైల్వే లైన్ ప్రాజెక్టులో ఖమ్మం జిల్లాలో పెండింగ్ భూసేకరణ పూర్తయినట్లు వెల్లడి-**



ఖమ్మం, జూలై -- 08:లోకల్ గైడ్ :న్యూఢిల్లీ కేబినెట్ సెక్రటేరియట్ నుండి సెక్రటరీ (కోఆర్డినేషన్) మనోజ్ గోవిల్ బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే తెలంగాణలో చేపట్టిన నీటి పారుదల, రైల్వే ప్రాజెక్టుల పురోగతిని, కాజీపేట-- విజయవాడ మూడో రైల్వే లైన్ (విద్యుదీకరణతో సహా) ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు సంబంధించి కాజీపేట-- విజయవాడ మూడో రైల్వే లైన్ విద్యుదీకరణ ప్రాజెక్టు కోసం పెండింగ్‌లో ఉన్న 0.786 హెక్టార్ల భూసేకరణను 2026 మే నెలలో పూర్తి చేసి సమస్యను పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో కాన్ఫరెన్స్‌లో వెల్లడించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్డీసి సదానందం, సంబంధిత శాఖల అధికారులు, కలెక్టరేట్ భూసేకరణ విభాగ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**రెండు, మూడు రోజుల పాటు జ్వరం, జలుబు ఉంటే తప్పనిసరిగా పీహెచ్‌సీని సందర్శించాలి**

**ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా పరిశుభ్రత పాటించాలి**

**ప్రజల భాగస్వామ్యంతోనే సీజనల్ వ్యాధుల నివారణ సాధ్యం**



ఖమ్మం, జూలై - 08 :లోకల్ గైడ్ :సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు.జ్వరం, జలుబు, దగ్గు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు రెండు నుంచి మూడు రోజుల పాటు కొనసాగితే వాటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను సందర్శించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. స్వీయ చికిత్సకు పాల్పడకుండా వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధులు తీవ్రం కాకుండా నివారించవచ్చని అన్నారు.సీజనల్ వ్యాధుల నివారణలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండే పరిస్థితులను పూర్తిగా నివారించాలని, నిల్వ నీటిలోనే దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా, చికన్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఇళ్లలో ఉపయోగించకుండా ఉన్న పాత టైర్లు, పాత ఎయిర్ కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, డబ్బాలు, బకెట్లు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా తరచూ పరిశీలించి శుభ్రం చేయాలని సూచించారు. ఇంటి నీటి ట్యాంకులను కూడా క్రమం తప్పకుండా శుభ్రం చేయడంతో పాటు మూతలు వేసి ఉంచాలని తెలిపారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు, స్థానిక సంస్థలు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు.జ్వరం, జలుబు, ఒళ్లునొప్పులు, తలనొప్పి లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి లేదా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య సేవలు పొందాలని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా తమ కుటుంబాన్ని, సమాజాన్ని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలి , ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లకు, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి - కాలే రాజు



లోకల్ గైడ్, ( రాజేంద్ర నగర్ ): పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించడంతో పాటు డ్రైవర్లకు, కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి కాలే రాజు డిమాండ్ చేశారు. బుధవారం బుధవారం సులేమాన్ నగర్ క్రాస్ రోడ్ వద్ద డ్రైవర్లు, కార్మికులతో కలిసి ప్ల కార్డ్స్ లతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఎం డీ ఆరిఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి కాలే రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో మూడి చమురులు ధరలు తగ్గుతున్నా కేంద్ర ప్రభుత్వం దేశంలో ఇంధన ధరలను పెంచి వాహనరంగంపై, సామాన్య ప్రజలపై అదనపు భారం మోపిందని విమర్శించారు . కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేందుకు బిజెపి ప్రభుత్వం ఇలా ప్రజల జేబులు ఖాళీ చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వము మొన్నటికి మొన్న ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత పెట్రోల్ పై 3 రూపాయలు, డీజిల్ పై 3 రూపాలు పెంచింది , అట్లాగే ఈరోజు పెట్రోల్ పై 80 పైసలు , డీజిల్ పై 80 పైసలు మళ్లీ నాలుగు రోజుల వ్యవధిలోనే పెంచింది అని ఆరోపించారు ఇలా 4 రూపాయలు పెట్రోల్ , డీజిల్ ధరలు పెంచడం మూలంగా ఈరోజు రవాణా రంగం ఆటో, ట్రాలీ , క్యాబ్ , డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు, కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులు ఆదాని అంబానీ కొరకు 4 లేబర్ కోడ్స్ ను అమలు చేసిందని , కార్మికుల పొట్ట కొడుతుందని విమర్శించారు. వెంటనే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు . ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు వల్ల వందమంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు కారు ట్రావెల్స్ , ఆటో, ట్రాక్టర్ , లారీ వాహనాలకు గిరాకి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు అని ఈ తరుణంలో ములిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు చందనంగా ధరలు పెంచడం తయారైందని ఈ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు . పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని , రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెట్రోల్, డీజిల్, రేట్లను జీ ఎస్ టి పరిధిలోకి తీసుకురావాలని , ఓలా, ఊబర్, రాపిడో ,పోర్టర్ లాంటి ప్రైవేట్ సంస్థలను రద్దుచేసి, ప్రభుత్వమే టిజీ యాప్ తీసుకొచ్చి డ్రైవర్లకు అనుగుణమైన రేట్లు ఇవ్వవలసిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజా హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ 77వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబి స్వర్ణకుమారి, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణతో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అంతకుముందు ఖమ్మం నగరంలోని 16వ డివిజన్, 7వ డివిజన్లతో పాటు ఖమ్మం రూరల్ మండలంలోని కొండాపురంలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు దయాకర్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్ వంటి పథకాలతో వైఎస్సార్ పేదల గుండెల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని, కార్యకర్తలంతా ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, బోడా మంగీలాల్, ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిన అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తోట వీరభద్రం, నాయకులు కల్లెం వెంకట్ రెడ్డి, బండి జగదీష్, డివిఆర్ బాబు, మద్ది మల్లారెడ్డి, పుల్లయ్య, లింగాల రవికుమార్, మందడపు రామకృష్ణ రెడ్డి, మందడపు మనోహర్, ఉమ్మినేని కృష్ణ, భీమనాథుల అశోక్ రెడ్డి, కొప్పెర ఉపేందర్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, షేక్ ఇమామ్, చింతమల్ల గురుమూర్తి, బోడా శ్రావణ్ కుమార్, తాళ్లూరి రాము, చంద్రు నాయక్, బాణోతు దివ్య, బట్టపోతుల సతీష్, చల్లా కృష్ణారెడ్డి, హారిక నాయుడు, మొగిలిచర్ల సైదులు, ఎయిర్‌టెల్ నర్సింహారావు, వెనిగళ్ళ నాగేశ్వరరావు, ఆటోప్రసాద్, నాగరాజు, విప్లవ్ కుమార్, మద్ది వీరారెడ్డి, వెంపటి రవి, పంతులు నాయక్, చింతమల్ల రవి, బండి సతీష్, కన్నెటి అనిల్, తంబి, కరాటే వేణు, ఉపేందర్, రాజు, తిరుపతమ్మ, రుడావత్ రమాదేవి, కన్నెగంటి రావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్సార్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ : తుంబూరు దయాకర్ రెడ్డి

**- మంత్రి పొంగులేటి సిఫారసుతో 75 మందికి చెక్కుల పంపిణీ**

**- రూ.27 లక్షల ఆర్థిక సాయం అందజేత**



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సిఫారసుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ జరిగింది. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 75 మంది లబ్ధిదారులకు సుమారు రూ.27 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి లబ్ధిదారులకు ఈ చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా మారిందని, మంత్రి పొంగులేటి చొరవతో ఉమ్మడి జిల్లాలోని ఎందరో నిరుపేదలకు వైద్య, ఆర్థిక సాయం అందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 8: వనపర్తి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పరిధిలో రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి శంకుస్థాపన చేశారు. ఆలయ అభివృద్ధి ద్వారా భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ఈ పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు ఆలయానికి చేరుకున్న మంత్రులకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రూ.10 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రాజా గారి బంగ్లా పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పునరుద్ధరణతో పురాతన రాజ భవనా నికి పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయనున్నట్లు ఆయన చెప్పారు . అదేవిధంగా రూ. 2.25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రేవల్లి మండల కాంప్లెక్స్ సముదాయ నిర్మాణ పనులకు సైతం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు.వనపర్తి జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రులకు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్య నాయక్, జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, ఆర్డీఓ సుబ్రమణ్యం పూల మొక్కలు, పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీ హరి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మేన్ శివసేనారెడ్డి , వనపర్తి మున్సిపల్ ఛైర్పర్సన్ మాధవి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వనపర్తి పట్టణంలోని వెంకటేశ్వర దేవాలయం, రాజావారి ప్యాలేస్ పునరుద్ధరణ కు శంకుస్థాపన చేసిన మంత్రులు పొంగులేటి, జూపల్లి,శ్రీహరి ,ఎమ్మెల్యే మేఘారట?డ్డి శివసేనా రెడ్డిలు . .

## గురుకులాల్లో కామన్ డైట్ మెనూ తప్పనిసరి

**రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందించాలి: జిల్లా కలెక్టర్ కె. హైమావతి**



సిద్దిపేట, జూలై 8లోకల్ గైడ్: జిల్లాలోని అన్ని గురుకులాల్లో కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి గురుకుల యాజమాన్యాలను ఆదేశించారు.బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించారు. అన్నం, వెజిటేబుల్ బిర్యానీ, ఆలుగడ్డ-టమాట కూర, ఫ్రైడ్ ఎగ్ కర్రీ, సాంబారు, పెరుగు నాణ్యతను పరిశీలించిన ఆమె, వెజిటేబుల్ బిర్యానీ నాణ్యతను ప్రశంసించారు. ప్రతిరోజూ కామన్ డైట్ మెనూను పాటిస్తూ రుచికరమైన ఆహారం అందిస్తున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల హాజరు మేరకు వంట సరుకులు, కూరగాయలను వినియోగించాలని, ఉదయం టిఫిన్ నుంచి రాత్రి భోజనం వరకు ప్రతి భోజన ప్రక్రియను ప్రిన్సిపాల్ లేదా ఒక ఉపాధ్యాయుడు పర్యవేక్షించాలని సూచించారు.వంటగది, డైనింగ్ హాల్తో పాటు గురుకుల ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకుని దోమలు, ఈగలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి - బిజెపి రంగారెడ్డి జిల్లా నాయకులు గుడిసె యాదయ్య.



లోకల్ గైడ్, (రాజేంద్రనగర్ )అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని బిజెపి రంగారెడ్డి జిల్లా నాయకులు గుడిసె యాదయ్య కోరారు. బుధవారం రాజేంద్రనగర్ లో బిఎల్ఓ లతో కలిసి ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్ అప్లికేషన్ ఫారంలో వివరాలు ఎలా నమోదు చేయాలి అనే అంశాలను ఓటర్లకు వివరించారు. ఓటు నమోదులో ఏ ఒక్కరూ నిర్లక్ష్యం వహించరాదన్నారు. అర్హులైన ఓట్లను తొలగిస్తే ఏమాత్రం సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ నాయకుడు ఎస్. పెంటయ్య, బచ్చల రాజు , అనసూయ, శివ తదితరులు పాల్గొన్నారు.

## దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా.. ఆపై ఆయిల్ ఫాం సాగు

**భూమి కబ్జాతో బాటలేక పై భూములు బీడు**

**మూడేళ్లుగా రిటైర్డ్ ఉపాధ్యాయుడి పోరాటం పట్టించుకొని అధికారులు**



నారాయణపేట జూలై 8: నారాయణపేట మండలం అభాంగాపూర్ శివారులో కోటకొండకు చెందిన వ్యక్తి కరుబసప్ప ప్రభుత్వ భూమిని ఆక్రమించడమే కాకుండా ఆభూమిలో ఆయిల్ ఫాం సాగు చేస్తున్నాడు. అంతే కాకుండా ఆక్రమించిన ప్రభుత్వ భూమి చుట్టూ కంచె వేయడంతో ఆపై భాగంలో ఉన్న దాదాపు 50 ఎకరాలకు పైగా బాటలేక సభ్యులు బీడుగా మారాయి.ఈ విషయాన్ని కోటకొండకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ గత మూడేళ్లుగా పోరాటం చేస్తున్న రెవిన్యూ అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదు.కరుబసప్ప సర్వే నెంబర్ 524 ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు సర్వే లో తేలినా ఈ విషయాన్ని తహశీల్దార్ దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడం లేదని చంద్ర శేఖర్ తెలిపారు. ఈ వ్యవహారం మొత్తం తహశీల్దార్ అవినీతి కారణంగానే జరిగిందని తెలిపారు.కాగా ఫిర్యాదు చేస్తే తననే కేసు పెడతానని తహసీల్దార్ భయపెడుతున్నారని అన్నారు.ప్రజావాణిలో పలుమార్లు వినతి పత్రం సమర్పించినా న్యాయం జరుగడం లేదని అన్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా ఆయిల్ ఫాం సాగు చేస్తూ ప్రభుత్వ పరంగా సబ్సిడీ పొందుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆవ్యక్తి సహకరిస్తున్న నారాయణపేట తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## హుస్నాబాద్‌లో జూలై 10న మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన

లోకల్ గైడ్ హుస్నాబాద్, జూలై 8: హుస్నాబాద్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జూలై 10న ఉదయం 11 గంటలకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని తిరుమల గార్డెన్స్‌లో మెగా జాబ్ మేళా మరియు టామ్‌కామ్ (టావీజూవీ) అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.తెలంగాణ బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక, ఉపాధి శిక్షణ మరియు పరికముల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి సంయుక్త ఆదేశాల మేరకు ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది.ఈ జాబ్ మేళాలో సిద్దిపేట, కరీంనగర్, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాల్లోని వివిధ ప్రైవేట్ కంపెనీలతో పాటు టామ్‌కామ్ (టావీజూవీ) ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. టెలికాలర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, ఫిట్టర్, డ్రైవర్లు, బైక్ రైడర్స్, నర్సులు, టైలర్లు, ఫిజియోథెరపిస్టులు, బార్బర్లు, మేస్త్రీలు, ఫార్మాసిస్టులు తదితర ఉద్యోగాలకు నియామకాలు చేపట్టనున్నారు.స్థానిక ఉద్యోగాలకు నెలకు రూ.12,000 నుంచి రూ.25,000 వరకు వేతనం ఉండగా, టామ్‌కామ్ ద్వారా లభించే ఉద్యోగాలకు రూ.40,000 నుంచి రూ.3 లక్షల వరకు వేతన ప్యాకేజీలు ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూలై 10న ఉదయం 11 గంటలకు హుస్నాబాద్‌లోని తిరుమల గార్డెన్స్‌లో జరిగే మెగా జాబ్ మేళాకు హాజరు కావాలని ఉపాధి మరియు శిక్షణ శాఖ విజ్ఞప్తి చేసింది.

## ఓటర్ల ఎన్యూమరేషన్ గడువును. ఆగస్టు 30 వరకు పొడిగించాలి

ప్రజల్లో అవగాహన కల్పించాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . తెలంగాణలో జరుగుతున్న ఎన్యూమరేషన్ ('సర') ప్రక్రియను మరో నెల రోజులపాటు పొడిగించాలని జిల్లా అధికారులను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు కోరారు. రాష్ట్ర వ్యాపితంగా ఎన్యూమరేషన్ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో తీవ్ర జాప్యం, గందరగోళం నెలకొని వున్నది. ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తిస్థాయిలో గ్రామాలలో ప్రజలకు చేరలేదు అని బతుకుదెరువు కోసం వేరే ప్రాంతాలకు వెళ్లిన వారికి సమాచారం అంది తిరిగి సొంత గ్రామాలకు చేరుకొని ఎన్యూమ రేషన్ ఫారం లు తీసుకోవడం లో కొంచెం జాప్యం జరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గడువును ఆగస్టు 30 వరకు పెంచాలని వారు కోరారు. 30 శాతం మందికి ఎన్యుమరేషన్ ఫారాలు చేరలేదని, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. దీంతో ప్రజలు ఈ ప్రక్రియపై దృష్టి సారించడం కష్టంగా మారింది. ఎన్యూమరేషన్ ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో సరైన అవగాహన లేదు. ఫారాలు నింపే విషయంలో ప్రజలు అనేక అనుమానాలకు, అపోహలకు లోనవుతున్నారని , ఓటర్ల అనుమానాలను నివృత్తి చేసే విషయంలో కొంత అవగాహన లోపం కనిపిస్తుందనే ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రజలు వివరాలు నమోదు చేసి బీఎల్‌వోలకు అందజేయడానికి మరింత సమయం అవసరం.ఈ నేపథ్యంలో ప్రజలంతా తమ వివరాలను నమోదు చేసుకునేందుకు వీలుగా ఎన్నికల కమిషన్ వెంటనే గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టి అపోహలను తొలగించి, 'సర' ప్రక్రియను సరళతరం చేయాలి. ఈ వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, ఎన్యూమరేషన్ గడువును మరో నెల రోజుల పాటు, అంటే ఆగస్టు 30 వరకు పొడిగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సి ఎమ్ ఎం మండల కమిటీ సభ్యులు కుంచం శేఖర్, మల్లికంటి చంద్రశేఖర్, వింజమూరు శివ, ఖమ్మం పాటి కోటేష్, పులిజాల దయాకర్ తదితరులు పాల్గొన్నారు

## వైఎస్సార్ 77వ జయంతి వేడుకల్లో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాసేవకు వైఎస్సార్ ఆదర్శమని ఆయనకు ఘనమైన నివాళి అర్పించారు**



లోకల్ గైడ్ దౌల్తాబాద్, జూలై 8: మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా దౌల్తాబాద్ పట్టణ కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల సమర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని కొనియాడారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని అనేక ప్రజాహిత పథకాలను అమలు చేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని తెలిపారు.వైఎస్సార్ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్న ఆయన, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన వైఎస్సార్ సేవలను స్మరించుకోవడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్



లోకల్ గైడ్ జులై 8 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం సీరోలు మండల కేంద్రానికి చెందిన తగరం వెంకన్న -విజయ గార్ల కుమార్తె మౌనిక వివాహం కందికొండ స్టేజి లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరుగుగా, ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన..

**మాజీ మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్**

కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు మహబూబాబాద్ మాజీ జడ్పీచైర్ పర్సన్ కుమారి ఆంగోత్ బిందు, కాంపల్లి పిఏసిఎస్ చైర్మన్ కొండపల్లి శ్రీదేవి, కురవి మండల మాజీ వైస్ ఎంపీపీలు దొంగలి నరసయ్య , పెద్ది వెంకన్న గౌడ్,సీరోల్ మండల సీనియర్ నాయకులు భోజ్య నాయక్, ఐలి నరహరి గౌడ్, బోడ శ్రీను నాయక్,మన్యు ప్యాట్నీ, బాణోత్ హరి నాయక్,కాంపల్లి మాజీ సర్పంచ్ తోట రమేష్, పిఏసియస్ డైరెక్టర్ కానుగంటి వెంకటరమణ,మక్కా గోపన్న,తదితరులు

## ఏఐటియుసి నల్లగొండ జిల్లా 11 మహాసభలు జయప్రదం చేయండి.

పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ . కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాటాల నిర్వహించే ఏఐటియుసి నల్లగొండ జిల్లా 11 మహాసభలు ఈనెల 19వ తేదీన గుర్రంపోడ్ లో జరుగుతున్నాయనీ ఈ మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా మహాసభల కరపత్రాలని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై నిరంతరం రాజిలేని పోరాటాలు నిర్వహిస్తూ 107 సంవత్సరాలుగా ఈ దేశంలో కార్మికుల పక్షాన పోరాడుతున్న అతిపెద్ద కార్మిక సంఘం ఏఐటియుసి అని అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తూ కార్మికుల పోట్టగొడుతున్నారని ఆరోపించారు. 44 కార్మిక చట్టాలు నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులని బానిసలుగా మారుస్తున్నారని ఆరోపించారు. కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని కనీస వేతనాల చట్టాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 19వ తేదీ ఆదివారం గుర్రంపోడ్ లో జరిగే ఏఐటీయూసీ నల్గొండ జిల్లా 11 మహాసభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్ రెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు విశ్వనాధుల లెనిన్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఏం నందం, ఎండి జానీ సహాయ కార్యదర్శి,పెద్ది నాగరాజు, బాసాని వెంకటయ్య,పూల చంద్రమౌళి, సైదులు వెంకటయ్య,సత్తయ్య యాదయ్య, శంకరయ్య, నారాయణ, చందపాష, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**రైతులకు గోదావరి నీళ్లు అందించాలి: ములకల కనకరాజు**



లోకల్ గైడ్ సిద్దిపేట జూలై 8: కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారాలు చేయకుండా, ప్రాజెక్టులో ఏర్పడిన సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు గోదావరి జలాలను అందించాలని గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం విడుదల చేసిన ప్రెస్‌నోట్‌లో పిన్నింటి అబ్బిరెడ్డి, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాముని ఉమేష్ చంద్ర, కొండం రవీందర్ రెడ్డిలతో కలిసి మాట్లాడిన ఆయన, వంద పిల్లర్లలో రెండు పిల్లర్లకు మాత్రమే సమస్య ఏర్పడిందని చెప్పి మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును విఫలమైనదిగా చిత్రీకరించడం సరైంది కాదన్నారు.కాంగ్రెస్ పార్టీ పాలనలో కరువు పరిస్థితులు ప్రజలు చూశారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు సాగునీటి కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోసి లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో తెలంగాణ వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పు వచ్చిందని తెలిపారు.మాజీ మంత్రి హరీష్ రావు నిరంతరం శ్రమించి కాళేశ్వరం నిర్మాణాన్ని వేగవంతం చేశారని, కొండపోచమ్మ సాగర్ వరకు గోదావరి జలాలను తీసుకువచ్చి తెలంగాణను సస్యశ్యామలం చేయడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ప్రస్తుతం రెండు పిల్లర్ల వద్ద ఏర్పడిన సమస్యను సాంకేతికంగా పరిష్కరించే అవకాశం ఉందని, అక్కడ కాఫర్ డ్యాం నిర్మించి గోదావరి జలాలను రైతులకు అందించే చర్యలను ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని కోరారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాజకీయాలకు అతీతంగా కాళేశ్వరం ద్వారా సాగునీటిని అందించి రాష్ట్రాన్ని కరువు పరిస్థితుల నుంచి గట్టెక్కించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పిన్నింటి అబ్బిరెడ్డి, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాముని ఉమేష్ చంద్ర, కొండం రవీందర్ రెడ్డి, మిట్టపల్లి సుధాకర్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్



లోకల్ గైడ్ మహబూబాబాద్ జిల్లా కురవి--కాంపెల్లి రహదారిలో స్కూల్ బస్సు, లారీ ఢీకొన్న ప్రమాదంలో గాయపడిన విద్యార్థులు మరియు బాధితులను ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రాంచంద్రు నాయక్ పరామర్శించారు.బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, వారికి ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు.అదేవిధంగా, ఈ ప్రమాదంపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## నేడు ఛలో కొత్తగూడెం... ప్రపంచ ఆదివాసీ (గిరిజన ) దినోత్సవ సభను జయప్రదం చెయ్యండి

**గోర్ బోలిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించి, రాజ్యాంగంలోనీ 8 వ షెడ్యూల్లో చర్చాలి**

**ఎల్ ఎచ్ పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి శివ నాయక్**



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 8 : ప్రపంచ ఆదివాసి( గిరిజన )దినోత్సవ సభను జయప్రదం చెయ్యాలని కారేపల్లి మండల కేంద్రం సినిమాహాల్ ప్రాంగణంలో జర్పుల ధోని నాయక్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. నేడు 9 ఆగస్టు 2026 వేదిక కొత్తగూడెం క్లబ్ కొత్తగూడెం గోర్ బోలిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చర్చాలి. లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ ఎచ్ పీ ఎస్ ) ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ నాయక్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

### ప్రధాన డిమాండ్లు:

ఎస్టీ ల రిజర్వేషను, కేంద్ర ప్రభుత్వం 7.5% రిజర్వేషన్ ను జనాభా ధమాషాప్రకారంగా 14%శాతం పెంచాలి. తెలంగాణ రాష్ట్ర ఎస్టీ ల 10% రిజర్వేషన్ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో వెంటనే చేర్చాలి.దేశవ్యాప్తంగా ఉన్న బంజారాలను ఒకే ఎస్టీ జాబితాలో కేంద్ర ప్రభుత్వం చేర్చాలి.తాండాల గ్రామపంచాయతీలను -రెవెన్యూ గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేయాలి. తండా డెవలప్మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలి.ఎస్టీ లు సాగు చేస్తున్న లావాణి, సీలింగ్, పోడు భూములకు శాశ్వతంగా పూర్తి హక్కులతో అసెంబ్లీలో చట్టం చేసి పట్టాలు ఇవ్వాలి.రాజ్యాంగం లోని 5వ షెడ్యూల్ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100%శాతం రిజర్వేషన్ ఎస్టీ లకు రాష్ట్రములో అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శిలు కుశాల్ నాయక్ , కుమార్ నాయక్ , జర్పుల ధోని , శుభవురావు , వీరన్న, రామ్ కిషోర్ , హారు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యం

**మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి**

**సిసి రోడ్లు, డ్రైనేజీల కల్పనకు ప్రాధాన్యతమున్సిపల్ ను సుందరంగా తీర్చిదిద్దుతా**

**ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి జులై 08 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో 12వ వార్డులో శానిటేషన్ క్లీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఒకటవ వార్డు సుగ్లాంపల్లిలో మున్సిపల్ ఎన్నికలలో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూసుల్తానాబాద్ మున్సిపల్ ను సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అందులో భాగంగానే వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణంతో పాటు రాజీవ్ రహదారికి ఆనుకొని ఉన్న శ్రీరాంపూర్ రోడ్డును ఆధునికరించి సెంటర్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే నాలుగు నెలల కాలంలో నిర్మాణ పనులు పూర్తి చేస్తామని వివరించారు. 1,2,13,14,15 వార్డులలో పనులు మొదటి విడతలో శ్రీకారం చుట్టామని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ప్రజలు విశ్వాసం ఉంచి 15 వార్డులలో 13 వార్డులు కాంగ్రెస్ అభ్యర్థులను ఘనవిజయంతో గెలిపించడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని వివరించారు.మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయక సంఘాల బలోపేతం, ఉపాధి అవకాశాల కల్పన, మహిళలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన దిశగా నిరంతరం కృషి చేస్తోందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ టి రమేష్, మహిళా సంఘ సభ్యులు వార్డుల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## జనసంద్రంగా మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

ఐదో రోజుకు విశేష స్పందన.. 4,300 మందికిపైగా సందర్శన -- 64 మందికి విజయవంతంగా శుక్లాల శస్త్రచికిత్సలు




ఆమనగల్లు, జూలై 8: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి లో శ్రీ దేవకి ఫంక్షన్ హాల్‌లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ప్రముఖ శంకర నేత్రాలయ వైద్య బృందం నిర్వహిస్తున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఐదో రోజుకు చేరుకుని ప్రజల నుంచి అపూర్వ స్పందన పొందుతోంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందిస్తూ శిబిరం విజయవంతంగా కొనసాగుతోంది.ఐదు రోజుల వ్యవధిలో 4,300 మందికిపైగా శిబిరాన్ని సందర్శించగా, 2,520 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు, 1,618 మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ, 142 మంది కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపిక చేయబడ్డారు. ఇప్పటికే రెండు రోజులుగా నిర్వహించిన శస్త్రచికిత్సల్లో 64 మంది రోగులకు విజయవంతంగా కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి చేశారు.శిబిరాన్ని సందర్శించిన ఎస్‌ఐ శేఖర్ఐదో రోజు శిబిరాన్ని తలకొండపల్లి ఎస్‌ఐ శేఖర్ సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు పూర్తిగా ఉచితంగా కంటి వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్స చేయించుకోలేని పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు, కంటి అద్దాలు, శుక్లాల



శస్త్రచికిత్సలు అందించడం గొప్ప సేవ అని కొనియాడారు. ప్రజాసేవను బాధ్యతగా భావిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 10వ తేదీ వరకు పరీక్షలు -- 12వ తేదీ వరకు శస్త్రచికిత్సలుఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రజల నుంచి లభిస్తున్న విశేష స్పందన తమకు ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు ఉచిత కంటి పరీక్షలు, 12వ తేదీ వరకు కంటి శుక్లాల శస్త్రచికిత్సలు కొనసాగనున్నందున తలకొండపల్లి మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఐదో రోజు గణాంకాలుశిబిరాన్ని సందర్శించిన వారు -- 1,100 మందికి పైగాఉచిత కంటి పరీక్షలు -- 710 మందికి పైగాఉచిత కంటి అద్దాల పంపిణీ -- 440 మందికి పైగాశుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపిక -- 30 మందిరెండో రోజు శస్త్రచికిత్సల్లో -- 34 మంది రోగులకు విజయవంతంగా ఆపరేషన్లుఈ కార్యక్రమంలో సర్పంచ్ కళ్యాణ్ నాయక్, ఉపసర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు విజయ్ కుమార్, రఘు, యాదయ్య, మల్లేష్, శ్రీపతి, శేఖర్, శివ కాకి, భాస్కర్, సాయి కిరణ్, శంకర నేత్రాలయ వైద్య బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బి ఎల్ ఓ లకు సహకరిస్తున్న బిజెపి నాయకుడు












నారాయణపేట జూలై 8:నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ సర్వే లో బి ఎల్ ఓ లకు బిజెపి నాయకులు సహకరిస్తున్నారు.పట్టణంలోని 15 వ వార్డులో నిర్వహిస్తున్న సర్వే లో పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి నక్క సత్యనారాయణ ఓటర్ల ఫారాలు నింపుతూ బి ఎల్ ఓ లకు సహకరిస్తున్నారు. ఏ ఒక్క ఓటు చేసారా కుండా దొంగ ఓట్లు నమోదు కాకుండా జాగ్రత తీసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ బండి.రాజేశ్వరి, సూపర్వైజర్.అశోక్ .బి ఎల్ ఓ.జ్యోతిర్మయి ఆశ వర్కర్.హైమావతి, రఘు పాల్గొన్నారు.

## సి ఎం,మంత్రి,ఎమ్మెల్యే లకు కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం



నారాయణపేట జూలై 8:నారాయణపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు రైతు భరోసా నిధులను సకాలంలో జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతు భరోసా నిధులను రైతులు సక్రమంగా వినియోగించుకోవాలి అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రైతుల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా రైతు సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కర్రే వెంకటేష్ గౌడ్,మండల అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి పాటు పార్టీ నాయకులు, కౌన్సిలర్లు మహేష్, రాజ్ ఘూట్, జిల్లా అధికార ప్రతినిధి వకీల్ సంతోష్, మాజీ మార్కెట్ చైర్మన్ సరేఫ్ నాగరాజు, అమీరుద్దీన్ అడ్వకేట్, బోయ రమేష్, షార్నప్ప భాస్కర్ రెడ్డి సీతారామ్ రెడ్డి పట్టణ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ వీరాచారి మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు

ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 08(లోకల్ గైడ్ న్యూస్):** సిపిఎం సీనియర్ నాయకుడు కామ్రేడ్ కడియాల వీరాచారి ఆకస్మిక మరణం ప్రజా ఉద్యమాలకు కమ్యూనిస్టు నిర్మాణానికి తీరనిలోటని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. అనారోగ్యంతో అశువులు బాసిన సిపిఎం సీనియర్ నాయకుడు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అమరజీవి కడియాల వీరాచారి మృతదేహాన్ని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ వీరాచారి మార్క్సిజాన్ని వంట పట్టించుకోని సమసమాజ స్థాపన కోసం తుది శ్వాస వరకు పనిచేశాడని ఈ క్రమంలో అనేక భూ పోరాటాలను ప్రజా ఉద్యమాలను నల్లబెల్లి మండలంలో నిర్వహించారని నీతిగా నిజాయితీగా అనేక నిర్బంధాలు వచ్చిన తట్టుకొని నిలబడ్డాడని అలాంటి కామ్రేడును కోల్పోవడం ఎంతో బాధాకరమని ఆయన ఆశయ సాధన కోసం వర్గ సామాజిక ఐక్యత బలోపేతానికి కృషి చేయడమే వీరాచారికి ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని తెలిపారు. అంతిమయాత్రలో ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న పాడిన పాటలు కంటతడి పెట్టించాయి.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దామ సాంబయ్య, సహాయ కార్యదర్శి మార్త నాగరాజు సిపిఎం జిల్లా నాయకులు మండల ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.

# గుడిసెల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..

రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజా పారదర్శక పాలన.

మంత్రి జూపల్లి కృష్ణారావు..

పేదలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు పరుస్తోన్నాం .

రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి శ్రీహరి..

వనపర్తి సెగ్మెంట్ కు రెండో విడతలో 2 వేల ఇందిరమ్మ ఇళ్లు..

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ..

రాష్ట్రంలో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్న కాంగ్రేస్...

రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ చైర్మేన్ శివసేనారెడ్డి.




వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జూలై 8 :గుడిసెల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికి శాశ్వత గృహం కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి నిరుపేదకు విడతల వారీగా ఇందిరమ్మ ఇల్లు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు . బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే తూడి మేఘారట?డ్డి అధ్యక్ష తన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదవాడికి అండగా ఉంటారని, పేదల అభ్యున్నతికి అంకిత భావంతో పాటు పడతారని రాష్ట్ర ప్రజలు నమ్మి ఈ ప్రభుత్వాన్ని బలపరిచిందని, ప్రజల నమ్మకాన్ని తల తాకట్టు పెట్టీ అయిన ఇచ్చిన మాట నిలబెట్టు కుంటామన్నారు . ప్రజా ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని, తద్వారా పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని, పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు శాశ్వత గృహం కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి విడతల వారీగా ఇళ్లను మంజూరు చేస్తూ, రాష్ట్రంలో గృహరహితులు లేని తెలంగాణగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండో విడతలో మూడు లక్షల 50 వేల ఇండ్లు మొత్తంగా 8 లక్షల ఇండ్లు పేదలకు కట్టిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియలో పేదలు ఒక్క రూపాయి లంచం ఇవ్వకుండా అత్యంత పారదర్శకంగా వారి ఖాతాలోనే డబ్బులు పడే విధంగా అమలు చేస్తున్నామని , ఇది ఎంతో గొప్ప విషయమని ఆయన తెలిపారు. హైదరాబాద్ నుంచి బటన్ నొక్కితే నేరుగా డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో పడుతున్నాయని తెలిపారు. ఇంతకు ముందు ఇళ్ల నిర్మాణం చేపట్టి ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు సైతం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలు మతి భ్రమించి మాట్లాడుతున్నాయని, గత ప్రభుత్వం 8.21 లక్షల కోట్ల అప్పు భారం మోపినప్పటికీని గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే రైతును రాజు చేయాలనే సంకల్పంతో రైతులందరికీ 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని తెలిపారు. పెట్టుబడి సాయం కింద రైతులకు ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున 9,300 కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. రైతులు పండించిన సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ కూడా అందిస్తున్నట్లు తెలియజేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.63 వేల కోట్లు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ఇక ఉద్యోగాల విషయానికొస్తే ఇప్పటికే 72,000 ఉద్యోగాలను భర్తీ చేశామని త్వరలోనే మరో 22 వేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. పేద ప్రజలకు కుటుంబ సభ్యుడిగా ఉండి అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎమ్మెల్యే ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. మేఘా రెడ్డి నాయకత్వంలో వనపర్తి నియోజకవర్గానికి కేవలం ఇందిరమ్మ ఇండ్లకే రూ.275 కోట్లు వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. వనపర్తికి రెండో విడతలో భాగంగా 2000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక, మట్టి విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, వీటి విషయంలో పేదలను ఇబ్బంది పెట్టకుండా ఉచితంగా ఇవ్వాలని ఆదేశించారు. రెండో విడతలో ఎంపికైన లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణ పనులను ప్రారంభించాలని సూచించారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షించి లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. సాదా బైనామా దరఖాస్తుల విషయంలో ప్రతి అప్లికేషన్ వెరిఫై చేసి పరిష్కరించే దిశగా రెవెన్యూ అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. సాదా బైనామ ఉండి పొజిషన్ లో ఉన్న రైతులకు రెగ్యులరైజ్ చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజాప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**---- మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ...**

తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే ఉన్న పథకాలను ఏమాత్రం తీసివేయకుండా వాటికి అదనంగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తోందని మంత్రి జూపల్లి తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు అత్యంత పారదర్శకంగా కొనసాగుతున్నాయని ప్రశంసించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వేగంగా తమ ఇండ్లను నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. అయితే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియలు లబ్ధిదారులు తమకు నిర్దేశించిన పరిమితుల్లోనే ఇల్లు కట్టుకోవాలని, అప్పులు చేసి ఇండ్లు కట్టవద్దని సూచించారు. వనపర్తి నియోజకవర్గంతో పాటుగానే కొల్లాపూర్ నియోజక వర్గానికి అదనంగా 2 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని పొంగులేటిని కోరారు. ప్రభుత్వంపై కొందరు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని, ప్రజలు అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి వాస్తవాలను తెలుసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో పేదలకు ఇల్లు కట్టిస్తామని చెప్పి మోసం చేసిందని విమర్శించారు. అంతేకాకుండా రూ. 8.21 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని మంత్రి విమర్శించారు. అప్పుల భారం ఎంత ఉన్నప్పటికీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, వేల కోట్ల రూపాయలు వెచ్చించి రైతు రుణమాఫీ చేసింద న్నారు.

**---- మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ...**

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించడం, వారి కలల్ని సాకారం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆర్థిక పరిస్థితి బాలేనప్పటికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామన్నారు. సుమారు రూ.60 వేల కోట్ల రూపాయలతో మిగులు బడ్జెట్ తో ఏర్పడిన రాష్ట్రాన్ని గత పాలకులు అప్పుల పాలు చేసారని విమర్శించారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. గుడిసెల్లో నివసించే కుటుంబాలందరికీ శాశ్వత గృహం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.

**--- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ....**

ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో వనపర్తి నియోజకవర్గంకు 2 వేల ఇండ్లు మంజూరు చేయడం ఆనందకరమని తెలిపారు. అందులో భాగంగా ఈ రోజు గుడిసెల్లో నివసించే అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. గతేడాది వనపర్తి కి సీఎం వచ్చినప్పుడు వనపర్తి నియోజకవర్గలో రూ.1,000 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారని, ఇప్పటి వరకు రెండున్నర ఏళ్ళలో దాదాపు 2200 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా మరో 2000 ఇళ్లు మంజూరు చేయాలని, అదేవిధంగా జిల్లాలోని 32 ఎస్టీ హ్యాబిటేషన్లకు ప్రతి హ్యాబిటేషన్ కు 20 ఇళ్ల చొప్పున మరో 640 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. వనపర్తి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయా భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పెబ్బేరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్ లో ఉన్న వనపర్తి బైపాస్ రహదారి నిర్మాణం పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు వనపర్తి లో ప్రెస్ క్లబ్ మంజూరు చేయాలని కోరారు. మత్రికుంటలో భూములు కోల్పోయిన రైతు లకు ఎన్ ఓ సీ ఇప్పించే ఏర్పాట్లు చేయాలన్నారు. వనపర్తి లో క్రీడల అభివృద్ధికి స్పోర్ట్స్ స్కూల్, హాకీ టర్ఫ్ ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టిన క్రీడల మంత్రికి, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి కు ధన్యవాదములు తెలిపారు. టూరిజం శాఖ తరపున రూ. 12 కోట్లు, సంస్కృతిక శాఖ తరపున రూ. 1 కోటి వనపర్తి అభివృద్ధి కి కేటాయించినదుకు మంత్రి జూపల్లికి ధన్యవాదములు తెలిపారు.

**----- స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ...**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందన్నారు. గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు శాశ్వత నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. వనపర్తి నియోజకవర్గానికి మరో రెండు వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని మంత్రికి కోరారు. అనంతరం మంత్రులు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన
## వై ఎస్ ఆర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివరాం రెడ్డి



నారాయణ పేటజులై 08 (లోకల్ గైడ్ )మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శివరాం రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, అనంతరం రైతుల అకౌంట్ లో రైతు భరోసా వేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి చిత్ర పటాలకు పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగా శివరాం రెడ్డి మాట్లాడుతూ, పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ పాలన సాగిందన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాలు, విలువలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మార్కెట్ డైరెక్టర్ శంకర్ లింగం, నర్సింహా రెడ్డి, ముష్టి లక్ష్మన్న, వాకిటి శ్రీనివాస్, ఉజ్జలి కృష్ణయ్య, వేణుగౌడ్, సర్పంచ్ లు ముద్దు రాములు, హంపన్న, నాయకులు మౌలాలి,తిప్పయ్య, కావాలి మొగుళప్ప,వర్కుర్ నర్సింహా,ఆశప్ప తదితరులు పాల్గొన్నారు,

## ఎస్ ఐ ఆర్ ను పకడ్బందీగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ శ్రీను



నారాయణపేట జూలై 8:ఎస్ ఐ ఆర్ వివరాలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ శ్రీను బి ఎల్ ఓ లను ఆదేశించారు.బుధవారం మాగనూర్ మండలం వడ్వాట్ గ్రామంలో బి ఎల్ ఓ లు చేస్తున్న ఎస్ ఐ ఆర్ సర్వే ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ సర్వేలో ఎక్కడ కూడా తప్పులు జరగకుండా ప్రతి కుటుంబం దగ్గరకు వెళ్లి ఓటర్ యొక్క సమాచారం తీసుకుని పొరపాటు జరగకుండా గణన ఫారం పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రహమాన్,ఆర్ ఐ సుధాకర్ రెడ్డి,సర్పంచ్ రవీందర్,జి పి ఓ శ్రీనివాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సి ఎం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పర్యవేక్షించిన కలెక్టర్



నారాయణపేట జూలై 8:రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎన్. శ్రీధర్ బుధవారం కొడంగల్ నియోజకవర్గం, నారాయణపేట జిల్లాలోని కోస్గి పట్టణంలో పర్యటించి ఇక్కడ కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. కోస్గి పర్యటనకు వచ్చిన సీఎం ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీధర్ కు కోస్గి మున్సిపాలిటీ వద్ద జిల్లా కలెక్టర్ ప్రియాంక పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆయన కోస్గి పట్టణంలో కొనసాగుతున్న ప్రధాన రహదారి విస్తరణ పనులు, అరబిందో ఫార్మా ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం, సైన్స్ మ్యూజియం, అమృత్ పథకం కింద నిర్మిస్తున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పనులను పరిశీలించారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ ద్వారా నిర్మించిన పాఠశాల భవనం చుట్టూ ప్రహరీని నిర్మించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలని అధికారులకు సూచించారు. సైన్స్ మ్యూజియం నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయని, మ్యూజియంలో ఏర్పాటు చేసే పరికరాలు, తదితర వాటి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ లోని బిర్లా మ్యూజియం నుంచి అత్యాధునిక సైన్స్ పరికరాలు, ప్రదర్శన వస్తువులను ఇక్కడి మ్యూజియంలో ఏర్పాటు చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని సంబంధిత అధికారులు సీఎం ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీధర్ కు వివరించారు. అమృత్ పథకం లో భాగంగా చేపట్టిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య శాఖ ఈ ఎన్ సీ భాస్కర్ రెడ్డి,ఎస్.ఈ లు వెంకటేశ్వర్లు, చిన్నారావు, ఈ ఈ విజయ భాస్కర్ రెడ్డి, ఆర్ అండ్ బీ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కోస్గి మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఏ ఈ జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

## కృత్యాధర బోధన తోనే గుణాత్మక విద్య

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..



**కామారెడ్డి జూలై 8 (లోకల్ గైడ్)కృత్యాధర బోధనతో విద్యార్థులను ఆకట్టుకుని తద్వారా గుణాత్మక విద్య అందించవచ్చునని జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గాంధారి మండల కేంద్రం లోని బాలికల ప్రాథమిక పాఠశాల ను ఆయా సందర్శించి విద్యార్థుల ప్రగతిని ఆయన పరిశీలించారు. పాఠశాల లో అవలంబిస్తున్న కృత్యాధర బోధన , ఆట పాటల ద్వారా విద్యను నేర్పించడం పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులను అదనంగా డిప్యూటేషన్ పద్ధతిలో సర్దుబాటు చేయాలని ఆయన జిల్లా విద్యాశాఖాధికారి ని ఆదేశించారు. గ్రామస్తుల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాల లను అభివృద్ధి చేయాలనిఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాల లలో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచాలని ఆయన సూచించారు. కలక్టర్ ఆదేశాల మేరకు ఇద్దరు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి మల్లికార్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ వో మల్లికార్జున్, ఏం ఈ వో శ్రీహరి, స్థానిక సర్పంచ్ పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.**

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకోవాలి
## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జులై 8 లోకల్ గైడ్కామారెడ్డి జిల్లా గాంధారి మండలం గ్రామములలో ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. జిల్లాలో (45) ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా (14) గ్రామములకు ప్రతికలొచ్చాయి, (19) గృహములు పూర్తి అయినవిత్వరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా ఇసుక, మురం, ఇటుకలు వీలైనంత కోటా లేకుండా లబ్ధిదారులకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పి.డి. విజయ్ పాల్ రెడ్డి, ఆర్డిఓ ఎల్లారెడ్డి, ఎంపీడీవో, తహసీల్దార్, హౌసింగ్ డి ఈ ఈ, ఏఈ, మండల స్థాయి అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు

## వర్షాకాలంలో అంటువ్యాధుల నివారణకు
## అప్రమత్తంగా ఉండాలి: డీఎంహెచ్ఓ డా. సి.హెచ్. ధనరాజ్

రాజగోపాలపేట, గట్ల మల్యాల పీహెచ్‌సీల ఆకస్మిక తనిఖీ -- నాణ్యమైన వైద్య సేవలు,

100% టీకాలు, ఇంటింటి జ్వర సర్వేలపై ఆదేశాలు



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 8: జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డా. సి.హెచ్. ధనరాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం రాజగోపాలపేట,



గట్ల మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల అమలును సమీక్షించారు.ఎన్‌సీడీ స్క్రీనింగ్‌ను విస్తృతంగా నిర్వహించాలని, ఓపీ సేవలను మెరుగుపర్చాలని, సార్వత్రిక టీకా కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. అత్యవసర మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసి, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం, సమయపాలన లోపించిన సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.హాస్టళ్లు, పాఠశాలలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంటింటి జ్వర సర్వేలు నిర్వహించి బాధితులకు వెంటనే చికిత్స అందించాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం ల్యాబ్, ఫార్మసీని పరిశీలించి మందుల నిల్వలు, రికార్డులను తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ, ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ తనిఖీలో వైద్యాధికారులు డా. ఉదయ్ కుమార్, డా. విపిన్, డా. శివకుమార్, సీహెచ్‌వో భాస్కర్, హెచ్ఈఓ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భోసి ప్రభుత్వ పాఠశాలలో ఒడిస్సీ నృత్య ప్రదర్శన.




నిర్మల్ : లోకల్ గైడ్:ఐఐటీ పూర్వ అచార్యులు, పద్మశ్రీ డా.కిరణ్ సేన్ సొసైటీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండియా క్లాసికల్ మ్యూజిక్, కల్చర్ అనే స్వచ్ఛంద సంస్థ దేశమంతా భారతీయ నృత్యా లను పరిచయం చేయుటకు జిల్లాలోని ఉన్నత పాఠశాల లలో ఒడిస్సా నృత్యం ప్రదర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుదువారంతానూర్ మండలంలోని భోసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఒడిస్సీ నృత్య ప్రదర్శన చేశారు. పాఠశాలలో ఒడిస్సీ కళాకారిణి ఆశాకుమారి తన నృత్య ప్రదర్శనతో అందరిని అలరించారు. నృత్యం లో భంగిమలు, ముద్రలను..వాటి లాభాలను విద్యార్థులకు వివరించారు. కొందరు విద్యార్థులతో నృత్యం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాజశేఖర్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

మద్యం సేవించి వాహనం నడిపిన ఒకరికి 10 రోజుల జైలు శిక్ష

-- లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేసిన 21 మందికి జరిమానా



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 8: సిద్దిపేట పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 37 కేసులు నమోదు చేసి రూ.2,62,000 జరిమానా విధించారు.ట్రాఫిక్ సీఐ చెట్టుక్రింది ముత్యం రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 16 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వీరిని సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు ఎదుట హాజరుపరచగా, 15 మందికి కలిపి రూ.1,57,000 జరిమానా విధించగా, జమ్మికుంటకు చెందిన ఎరబాటి శ్రీకాంత్‌కు 10 రోజుల జైలు శిక్ష విధించారు.అదే విధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 21 మందికి రూ.1,05,000 జరిమానా విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ చెట్టుక్రింది ముత్యం రాజు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల వాహనదారులతో పాటు ఇతర రోడ్డు వినియోగదారుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే ఒక్కొక్కరికి రూ.5,000 జరిమానా విధిస్తామని, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

## బిహ్యాపీ మొబైల్స్ కొత్త అధ్యాయానికి శ్రీకారం

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా ఫ్రాంచైజీ భాగస్వాములకు ఆహ్వానం.

బిసినీనటి నిధి అగర్వాల్ చేతుల మీదుగా హ్యాపీ మొబైల్స్ ఫ్రాంచైజీ వ్యాపారం ప్రారంభం




హైదరాబాద్ జులై 08 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఎనిమిదేళ్ల క్రితం వినియోగదారులకు నమ్మకమైన పారదర్శకమైన సులభమైన టెక్నాలజీ సేవలను అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన హ్యాపీ మొబైల్స్ నేడు ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో ప్రముఖ మల్టీ బ్రాండ్ ఎలక్ట్రానిక్స్ రిటైల్ చైన్ గా ఎదిగింది ఒకే స్టోర్ తో ప్రారంభమైన సంస్థ ప్రస్తుతం 100కు పైగా స్టోర్లతో లక్షలాదిమందివినియోగదారులకు సేవలు అందిస్తూ విశ్వసనీయ బ్రాండ్ గా నిలిచింది.సినీనటి నిధి అగర్వాల్ మాట్లాడుతూ హ్యాపీ మొబైల్ ఫ్రాంచైజీ ప్రారంబొత్సవానికి తిరుపతి రావడం చాలా సంతోషంగా ఉంది, నాకు ఎప్పుడు తిరుపతి వచ్చిన చాలా హ్యాపీ ఉంటుంది. నేను పెళ్ళి చేసుకున్నా ఫస్ట్ తిరుపతి కె వస్తా అని అన్నారు.ప్రస్తుతం హ్యాపీ మొబైల్స్ కేవలం మొబైల్ ఫోన్లకే పరిమితం కాకుండా స్మార్ట్ ఫోన్లు, లాప్టాప్స్, టెలివిజన్లు, టాబ్లెట్లు, స్మార్ట్ గాడ్జెట్స్ లో వేరబుల్స్ యాక్సిసరీస్ పై ఉత్పత్తుల ఫైనాన్స్ సదుపాయాలు, ఆఫ్టర్ సేల్స్ సపోర్ట్ వంటి సేవలను ఒకే చోట అందిస్తోంది. అలాగే మొదటి సారి రాజంపేట హ్యాపీ మొబైల్ ఫ్రాంచైజీ స్టోర్ లో ఏసీ మరియు వాషింగ్ మెషీన్ల కూడా అందుబాటులో ఉన్నాయి.బలమైన రిటైల్ నెట్వర్క్ సమర్థవంతమైన వ్యాపార విధానాలు మార్కెట్ అనుభవంతో హ్యాపీ మొబైల్స్ ఇప్పుడు తన తదుపరి అభివృద్ధి దశలోకి అడుగుపెడుతోంది, ఇప్పుడు మరిన్ని నగరాలకు హ్యాపీ ని తీసుకెళ్లే సమయం వచ్చింది.తదుపరితరం పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో వ్యాపార అవకాశాలను అన్వేషిస్తున్న పారిశ్రామికవేత్తలకు హ్యాపీ మొబైల్స్ ఫ్రాంచైజీ భాగస్వామిగా మారెందుకు ఆహ్వానం పలుకుతోంది, ఇది కేవలం వ్యాపార అవకాశం మాత్రమే కాదు, విశ్వసనీయమైన బ్రాండ్ తో కలిసి విజయవంతమైన రిటైల్ వ్యాపారాన్ని నిర్మించుకునే అరుదైన అవకాశం.ఫ్రాంచైజీ భాగస్వాములకు లభించే ప్రయోజనాలు. విజయవంతమైన మల్టీ బ్రాండ్ ఎలక్ట్రానిక్స్ రిటైల్ బిజినెస్మోడల్,బలమైనబ్రాండ్గుర్తింపువినియోగదారుల విశ్వాసం.స్టోర్ ప్లానింగ్, ప్రారంభానికి పూర్తి సహకారం.మార్కెటింగ్, ప్రమోషన్ సపోర్ట్, ప్రముఖ జాతీయ అంతర్జాతీయ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ల ఉత్పత్తులకు ప్రాధాన్యత నిరంతర ఆపరేషనల్ గైడెన్స్ వ్యాపార సహాయం,అత్యాధునిక టెక్నాలజీ ఆధారిత రిటైల్ సిస్టమ్స్, ప్రాసెస్లు.హ్యాపీ మొబైల్స్ సి.ఎమ్.డి కృష్ణ పవన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోట సంతోష్ మరియు సి.ఓ.ఓ శశి కిరణ్ మాట్లాడుతూ ప్రతి కొత్త స్టోర్ మా వ్యాపార విస్తరణ మాత్రమే కాదు, కొత్త ప్రాంత ప్రజలకు కూడా అదే స్థాయి విశ్వాసం, సేవ, నిబద్ధతను అందించే మరో అవకాశం. భాగస్వాములను ఆహ్వానించడం ద్వారా రిటైల్ వ్యాపారాన్ని మాత్రమే కాకుండా, బలమైన సంబంధాలను నిర్మించే మా ఈ ప్రయాణంలో మీరు భాగస్వాములు కావాలని మరియు ఆంధ్రప్రదేశ్ తెలంగాణలలో మరిన్ని నగరాలకు హ్యాపీని తీసుకెళ్లాలి అని తెలిపారు.

## మోదీ పాలనలో అన్ని రంగాలు అభివృద్ది
## కేంద్రప్రభుత్వ అదనపు న్యాయవాది నందు



నారాయణపేట జూలై 8: దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ అయ్యాక మౌలిక సదుపాయాల రంగం శరవేషంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయ వాది నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.2014కు ముందు, ప్రస్తుత పరిస్థితులకు మధ్య ఉన్న స్పష్టమైన వ్యత్యాసమే సుపరిపాలనకు నిదర్శనం అన్నారు.జాతీయ రహదారులు 60 శాతం వృద్ధి చెందాయని,హైస్పీడ్ కారిడార్లు 3181శాతం వృద్ధి చెందాయని అన్నారు.విమానాశ్రయాలు 121శాతం ్నమెట్రో నెట్‌వర్క్ 341శాతం వృద్ధిచెందిందన్నారు.అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ గ్రామానికి రహదారుల సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.ఇదే ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలనకు నిదర్శనం అన్నారు.

## జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలి:
## ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు




**లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 8: జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కె. హైమావతితో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో దేవాదుల ప్రాజెక్టు పరిధిలోని తపాస్పల్లి రిజర్వాయర్ డిస్ట్రిబ్యూటరీ కాలువలు, గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల కోసం పెండింగ్‌లో ఉన్న భూసేకరణను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే మల్లన్నసాగర్ నిర్వాసితులకు అందాల్సిన పెండింగ్ ఆర్ అండ్ ఆర్ అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్డీవోలు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.**

## పల్లెల ప్రగతి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి

### అవగాహన సదస్సులో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 08 : గ్రామాల సంపూర్ణ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన పై సర్పంచ్ లు, గ్రామ సచివాలయ కార్యదర్శులకు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. స్వచ్ఛ భారత్ మిషన్ అమలు, పన్ను వసూళ్లు, తడి, పొడి చెత్త, హానికారక, సానిటేషన్ వ్యర్థాల సేకరణ, వీబీ జీ రాంజీ అమలు



తీరు, మౌలిక వసతులు, సదుపాయాల కల్పన, వాటర్ షెడ్ కార్యక్రమాల అమలు, లింకు రోడ్లు, సీ.సీ రోడ్ల నిర్మాణాలు, వీధి దీపాల నిర్వహణ, నిధుల వినియోగం, వన మహోత్సవం, తాగు నీటి సరఫరా పర్యవేక్షణ, పాఠశాలలు, అంగన్వాడీలు, ఆసుపత్రులు, ఇతర ప్రభుత్వ సంస్థల నిర్వహణ తీరుతెన్నుల పరిశీలన, పెన్షన్ల పంపిణీ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రజా సమస్యలను గుర్తిస్తూ, వాటి పరిష్కారం కోసం గ్రామ సర్పంచ్ లు, కార్యదర్శులు పరస్పర సమన్వయంతో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, తద్వారా సంబంధిత అధికారులు, సిబ్బందితో నిర్దేశిత పద్ధతిలో సమస్యల పరిష్కారానికి కృషి చేయవచ్చని సూచించారు. ఏ గ్రామానికి ఏం అవసరం ఉంది అన్న వివరాలను ప్రభుత్వం తెలుసుకునేందుకు, తద్వారా అవసరమైన నిధులు, తగిన వనరులను సమకూర్చేందుకు గ్రామ పంచాయతీల సమగ్ర ప్రణాళిక దోహదపడుతుందని తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో పనులను గుర్తిస్తూ, 2026 -- 2029 కాల పరిమితితో కూడిన మూడు సంవత్సరాలకు సంబంధించి ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న వనరుల ద్వారా ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని అన్నారు. అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని హితవు పలికారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తు చేశారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏవైనా లోటుపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణాలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, సమగ్ర ప్రణాళికలు రూపొందించుకుని, తదనుగుణంగా ముందుకు వెళ్తే పల్లెలన్ని సంపూర్ణ ప్రగతితో వికసిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలు, సర్పంచ్ లు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా కళామందిర్ ఫౌండేషన్ వేడుకలు సమాజ సేవకులకు 'సేవా రత్న' పురస్కారాలు, దివ్యాంగుల ఫ్యాషన్ షోహాజరైన రాజకీయ, సినీ, వ్యాపార రంగ ప్రముఖులు



కుత్బుల్లాపూర్ జులై 08 (లోకల్ గైడ్ ప్రతినిధి)కళామందిర్ ఫౌండేషన్' 18వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను గచ్చిబౌలిలోని ప్రధాన్ కన్వెన్షన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ మెగా ఈవెంట్‌కు సినీ, రాజకీయ, వ్యాపార రంగాల ప్రముఖులు హాజరయ్యారు. వీరిలో ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, గంటా శ్రీనివాసరావు, భాష్యం ప్రవీణ్, మాజీ ఎమ్మెల్యే బిగాలా గణేష్ గుప్తా, పోలీస్ అఫీసర్ సజ్జనార్, నిర్మాతలు బండ్ల గణేష్, ఎస్కెఎన్, సినీ నటులు మురళి మోహన్, అక్కినేని అమల, శివాజీ, శివాజీ రాజా, రాజా రవీంద్ర, డాక్టర్ సీహెచ్ ప్రీతిరెడ్డి, డైరెక్టర్ నందిని రెడ్డి, నికత్ జరీన్ తదితరులు పాల్గొన్నారు. సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్న కళామందిర్ ఫౌండేషన్ ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టింది. సేవా రత్న పురస్కారాలు – సమాజం కోసం తెరవెనుక ఉండి నిరంతరం శ్రమిస్తున్న వీరులను గుర్తించి ఈ అవార్ఎడులతో సత్కరించారు. మెరిట్ స్కాలర్‌షిప్‌ల పంపిణీ – ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఫౌండేషన్ తరపున మెరిట్ స్కాలర్‌షిప్‌లను అందజేశారు.చేనేత కార్మికులకు, అనాథ శరణాలయాలకు ఆర్థిక సాయం – చేనేత రంగానికి అండగా నిలుస్తూ నేత కార్మికులకు, అనాథ శరణాలయాలకు ఈ వేదికగా విరాళాలు అందజేశారు. ఈట వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా దివ్యాంగుల ఫ్యాషన్ షో నిలిచింది. సామాజిక అంశాలు, సేవా కార్యక్రమాల విస్తృతిపై ప్రముఖులతో కూడిన ప్రత్యేక ప్యానెల్ చర్చను నిర్వహించారు. ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఈ వేదికపై గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. పద్మశ్రీ దీపికా రెడ్డిని ఘనంగా సత్కరించారు. జాతీయ బ్యాడ్మింటన్ సూర్య చరిష్మాను ఎమ్మెల్యేలు గంటా, ప్రత్తిపాటి సన్మానించారు. ప్రత్యేక అవార్డులు ఏనుగు శివ ఆర్యన్ రెడ్డి, అమృత హస్తం ట్రస్ట్ కరుణశ్రీ కి అందజేశారు. ప్రణవ్ ఎంటర్‌ప్రైజెస్ సీఈఓ, స్వయం కృషి ట్రస్ట్ ఫౌండర్ క్రాంతి సాగర్ మాట్లాడారు. నక్షత్ర ఆర్ గోల, మళ్ల తులసీ రాంబాబు, గుంతిరామ్ జెనా, గజగాధర్ గుప్తా, ట్యాంక్ బండ్ శివ డాక్టర్ రఘునాథన్ రామారావులను సేవా రత్న అవార్డులతోసత్కరించారు. గజం నరేంద్రను సత్కరించారు. ముప్పై మంది చేనేత కార్మికులను ప్రీతి రెడ్డి సత్కరించారు. క్యాప్స్ గోల్డ్ ముప్పై లక్షలు విరాళం ఇచ్చింది. ఈ సందర్భంగా సినీ నటుడు మురళి మోహన్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ మదర్ థెరీసా చెప్పినట్టు ప్రార్థించే పెదవుల కన్నా సేవ చేసే చేతులే మిన్న అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడారు స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా సినీ నటుడు శివాజీ మాట్లాడుతూ అందరూ బాగుండాలి, అందులో మనం ఉండాలన్నది ఈ సంస్కృతి మనకు నేర్పిన ఉత్తమమైన ఆలోచన అన్నారు. కళామందిర్ ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించినందుకు అభినందించారు. ఎంత సంపాదించిన జానెడు పొట్ట కోసమేనన్నారు. ఎక్కడో ఒకచోట ఏదో ఒక రూపంలో అవసరం అయిన వారికి సహాయపడితే, అది మన బిడ్డలకు కలిసి వస్తుందని నమ్మే వ్యక్తినన్నారు. నేను ఈరోజు ఈ విధంగా ఉన్నానంటే దానికి కారణం నా తల్లిదండ్రుల మంచి పనుల వల్లేనన్నారు. ఈ కార్యక్రమం కళామందిర్ ఎండీ చలవాడి ప్రసాద్, డైరెక్టర్ కళ్యాణ్ అన్నం, సీఈఓ భరద్వాజ్ ఆధ్వర్యంలో జరిగింది.

## జానకంపెట్ గూడ్స్ షెడ్ ను జాతికి అంకితం చేయనున్న ఎంపి

నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 08: నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ 2026 జూలై 9వ తేదీన తెలంగాణలోని జానకంపెట్ గూడ్స్ షెడ్ ను దేశానికి అంకితం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి సభ్యులు, బి. మహేష్ కుమార్ గౌడ్, సి. అంజి రెడ్డి, ఎం. కొమరయ్య , శాసన సభ్యులు ఆర్. భూపతి రెడ్డి ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉంది. హైదరాబాద్ డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ డి.ఎస్. రామారావు; దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఎ. శ్రీధర్; హైదరాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ అనిరుధ్ పమర్తో పాటు ఇతర సీనియర్ రైల్వే అధికారులు కూడా హాజరు కానున్నారు.దక్షిణ మధ్య రైల్వే భారతీయ రైల్వే అభివృద్ధి పథంలో కీలక పాత్ర పోషిస్తూ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రయాణికుల సేవలు వంటి విభిన్న రంగాల్లో విశేషంగా తోడ్పడుతోంది. ఈ క్రమంలో, సరుకు రవాణా విభాగాన్ని మరింత విస్తరించేందుకు పలు సరుకు రవాణా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ ఒరవడిని కొనసాగిస్తూ, నిజామాబాద్ ప్రాంతం సమీపంలో సరుకు రవాణా మరియు వస్తువుల నిర్వహణ సౌకర్యాలను మరింత మెరుగుపరచడం, అలాగే స్థానిక వ్యాపారులకు ప్రయోజనం చేకూర్చడం లక్ష్యంగా, ఈ జోన్‌లోని హైదరాబాద్ డివిజన్ తెలంగాణలోని జానకంపెట్ రైల్వే స్టేషన్‌లో రూ . 9 కోట్ల వ్యయంతో ఒక కొత్త గూడ్స్ షెడ్‌ను అభివృద్ధి చేసింది.జానకంపెట్ లో నూతనంగా ప్రారంభించబడిన గూడ్స్ షెడ్ ఈ ప్రాంతంలో సరుకు రవాణాకు గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తుంది. సరుకు రవాణా వినియోగదారులకు, వర్తకులకు, వ్యాపారులకు అపారమైన ప్రయోజనాన్ని చేకూరుస్తుంది. ఈ గూడ్స్ షెడ్‌లో మరిన్ని సరుకు రవాణా రైళ్ల నిర్వహణతో పాటు కొత్త వస్తువుల లోడింగ్‌కు కూడా విస్తృత అవకాశాలు ఉన్నాయి.

## ఖమ్మంలో ఘనంగా మహానేత వైయస్సార్ 77వ జయంతి వేడుకలు వైయస్సార్ ఆశయాలు సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని : తుంబూరు దయాకర్ రెడ్డి




– లోకల్ గైడ్. ఖమ్మం– రూ.27 లక్షల ఆర్థిక సాయం అందజేతఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సిఫారసుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ జరిగింది. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 75 మంది లబ్ధిదారులకు సుమారు రూ.27 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి లబ్ధిదారులకు ఈ చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా మారిందని, మంత్రి పొంగులేటి చొరవతో ఉమ్మడి జిల్లాలోని ఎందరో నిరుపేదలకు వైద్య, ఆర్థిక సాయం అందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్ బాగున్నావా రవీందర్ అని పలకరించిన కేసీఆర్

రవీందర్ భుజం తట్టి ప్రోత్సహించిన గులాబీ బాస్బాగున్నాను సార్ అంటూ తెలిపిన చిర్రా రవీందర్

దూసుకువెళ్లాలని సూచించిన భారాస దళపతికేసీఆర్ ను మళ్లీ సీఎంగా చూడాలని ప్రజలు

కోరుకుంటున్నారుభారాస బంపర్ మెజార్టీతో విజయం సాధించబోతుంది

శేరిలింగంపల్లి ఉద్యమనాయకులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:భారాస అధినేత కేసీఆర్ ను శేరిలింగంపల్లి ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. ఏఐజీ హాస్పిటల్ లో హిమాన్షును పరామర్శించిన అనంతరం తిరుగు పయనం అవుతున్న సందర్భంలో చిర్రా రవీందర్ యాదవ్ కేసీఆర్ ను ప్రత్యేకంగా కలిశారు. చిర్రా రవీందర్ యాదవ్ ను చూసిన కేసీఆర్ బాగున్నావా అంటూ పలకరించారు. చిర్రా రవీందర్ యాదవ్ భుజం తట్టి కేసీఆర్ ప్రోత్సాహాన్ని అందించారు. యువకుడివి, మరింత దూసుకువెళ్లాలని చిర్రా రవీందర్ యాదవ్ కు సూచించారు. సరదాగా కొద్ది సేపు కేసీఆర్ ముచ్చటించారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన సంక్షేమాన్ని ఎవరూ చెరపలేరని, వచ్చే ఎన్నికల్లో బంపర్ మెజార్టీ సాధిస్తామన్నరు. కేసీఆర్ ను ప్రజలు మరోసారి సీఎంగా కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. తమ అధినేత కేసీఆర్ ను సీఎంగా గెలిపించుకుంటామన్నారు. అంతేకాదు.. శేరిలింగంపల్లిలో గులాబీ జెండా రెపరెపలాడబోతుందని, పార్టీ బలోపేతం దిశగా కృషి చేస్తున్నామని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో బంపర్ మెజార్టీని సాధిస్తామని వెల్లడించారు.

## ఫోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార జైలు శిక్ష

బాలికలపై లైంగిక నేరాలకు కఠిన శిక్షలు తప్పవు

జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,




నిర్మల్ : లోకల్ గైడ్ : గత నాలుగు సంవత్సరముల క్రితం (2022)కుబీర్ మండలం నిగ్వ గ్రామానికి చెందిన బనెల్లి విఠల్ అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన 09 ఏళ్ల బాలికకి చాక్లెట్ల ఆశ చూపి, ఆ బాలిక తో అసభ్యకరంగా ప్రవర్తించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘోర ఘటనపై కుబీర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కేసు విచారణ సందర్భంగా సంబంధిత సాక్ష్యాలు, ఆధారాలను పరిశీలించిన తరువాత, బుదువారం నిర్మల్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు -- ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానంలో న్యాయమూర్తి శ్రీవాణి, నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించడంతో పాటు రూ.10,000/- జరిమానా విధించారు.ఈ సందర్భంగా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ...సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకోలేరని ఎస్పీ తెలిపారు.నిర్మల్ పోలీసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్ష లు పడేలా చేస్తారని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టటానికి నిర్మల్ పోలీసులు కృషి చేస్తున్నారు.. నిందితుడి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుదర్శన్ రెడ్డి, విచారణ అధికారులు సాయి కిరణ్,, ఎస్ఐ షరీఫ్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ శ్రీనివాస్, లైజెనింగ్ ఆఫీసర్స్ రమేష్ ఎస్ఐ,ప్రభాకర్ హెచ్. సి. ,లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ఉపాధ్యాయుల నైపుణ్యాల అభివృద్ధితోనే నాణ్యమైన విద్య సాధ్యం



నారాయణపేట జూలై 8: ఉపాధ్యాయుల నైపుణ్యంతోనే నాణ్యమైన విద్య సాధ్యమని ఏ ఎం ఓ విద్యాసాగర్ అన్నారు.పాఠశాల విద్యాశాఖ -- సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలో నిర్వహిస్తున్న 3 రోజుల జిల్లా స్థాయి సమీకృత ఇన్-సర్వీస్ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం బుధవారం జడ్పీహెచ్ఎస్ జాజాపూర్లో ఘనంగా ప్రారంభమైంది.ఈ శిక్షణ కార్యక్రమాన్ని కోర్సు కోఆర్డినేటర్ ఏఎంఓ విద్యాసాగర్, సీఎంఓ రాజేంద్ర కుమార్, జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాశ్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపా ధ్యాయురాలు శ్రీమతి భారతి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏఎంఓ విద్యాసాగర్ మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణ ద్వారా పొందిన నూతన బోధనా పద్ధతులను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి విద్యార్థిలో నేర్చుకునే ఆసక్తి, ఆలోచనా శక్తి, సృజనాత్మకతను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. నిబద్ధత, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి నిజమైన శిల్పులని పేర్కొన్నారు.సీఎంఓ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ, నేటి విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు నిరంతరం తమ బోధనా నైపుణ్యాలను నవీకరించుకోవాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని పాఠశాలల్లో ఆచరణలో పెట్టినప్పుడే శిక్షణ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం ప్రతి ఉపాధ్యాయుడి బాధ్యత అని పేర్కొన్నారు.డీఎస్ఓ భానుప్రకాశ్ శిక్షణ కార్యక్రమం లక్ష్యాలు, నిర్వహణ విధానం గురించి వివరించగా, ప్రధానోపాధ్యాయురాలు భారతి శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులకు స్వాగతం పలికి, కార్యక్రమం విజయవంతానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ శిక్షణలో హిందీ సబ్జెక్టుకు చెందిన 60 మంది ఉపాధ్యాయులు, ఫిజికల్ సైన్స్ సబ్జెక్టుకు చెందిన 90 మంది ఉపాధ్యాయులు, మొత్తం 150 మంది ఉపాధ్యాయులు పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మధ్యాహ్న భోజన సమన్వయకర్త యాదయ్య శెట్టి, రిసోర్స్ పర్సన్లు రాకేష్,శంకర్ తిరుమల్, మిస్కిన్ శ్రీనివాస్, యాదమ్మ, సంతోష్ కుమార్, శ్రీనివాస్, దామోదర్ రెడ్డి, జైపాల్ రెడ్డి పాల్గొని శిక్షణ కార్యక్రమాల నిర్వహణలో తమ సేవలను అందించారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో బోధన నాణ్యతను మరింత మెరుగుపరచడం, విద్యార్థుల అభ్యాస ఫలితాలను పెంపొందించడం లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ం

## సర్ పేరుతో ఓట్లను దొంగలించే బిజెపి కుట్రను అడ్డుకోవాలి., మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు..



మధిర జులై :08:లోకల్ గైడ్ :బిజెపి ప్రభుత్వం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ పేరుతో ఓట్లను దొంగలించేందుకు చేపట్టిన ప్రక్రియలను బూత్ లెవల్ ఏజెంట్లు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మండల




పరిధిలోని రేమిడిచర్ల గ్రామంలో మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశాన్ని గామాసు జోగయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ పేరుతో జరిగిన రాష్ట్రాలలో భారీగా ఓట్లు తొలగించారని అన్నారు.బిజెపి ప్రభుత్వం కనుసైగలలో ఎన్నికల కమిషన్ పనిచేస్తుందనటానికి ఇదొక ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు.తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో లక్షలాది ఓట్లను తొలగించి బిజెపి కూటమి పార్టీలు లబ్ధి పొందాయని విమర్శించారు.అర్హత కలిగిన ఓట్లను కాపాడేందుకు బూత్ లెవెల్ ఏజెంట్లే కీలకమని తెలిపారు.ఎన్యూమనే షన్ ఫారాల పంపిణీ గ్రామాలలో ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో పార్టీ శ్రేణులు ఏజెంట్లు ప్రతి ఒక్కరికి ఫారాలు అందేలాగా కృషి చేయాలని కోరారు. 90 రోజులలో జరిగే సర్ ప్రక్రియలు ఏమాత్రం పార్టీ శ్రేణులు అలసత్వం వహించకూడదని సూచించారు.బిజెపి ప్రభుత్వం చేపట్టిన కుట్రలపై రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అర్హులైన ఓటర్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.సర్ పేరుతో స్కీం వర్కర్లను ఉన్నతాధికారులు వేధింపులకు గురి చేయటం సరికాదని అంగన్వాడి తదితర కార్మికులు తమ విధులు నిర్వహిస్తూనే సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో పనిచేపించడం సరైనది కాదని అన్నారు.పని ఒత్తిడి తట్టుకోలేక స్కీము వర్కర్లు పలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.రేమిడిచర్ల గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సానుభూతిపరులు లగడపాటి వెంకట సత్యనారాయణ దశ దిశ కార్యక్రమంలో పాల్గొని ఘనమైన నివారణ అర్పించారు.మీనవోలు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు షేక్ నాగుల్ మీరా ఇటీవల గుండె సమస్యతో హైదరాబాద్ కామినేని హాస్పిటల్ నందు వైద్య చికిత్స చేయించుకుని ఇంటికి తిరిగి వచ్చిన సందర్భంలో పార్టీ శ్రేణులు వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్,నల్లమోతు హనుమంతరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు,దూదిగం బసవయ్య, కూడెల్లి నాగేశ్వరరావు,లగడపాటి అప్పారావు, చిత్తారి కిషోర్,షేక్ మస్తాన్వలి,కొండేపాటి శివయ్య,గొబ్బురి కృష్ణంరాజు,పొట్టేటి వెంకటనారాయణరెడ్డి, తాళ్లూరు వెంకటనారాయణ,వేముల వెంకటేశ్వరరావు, కన్నెబోయిన శ్రీనివాసరావు,బి శ్రీను,మేకల పుల్లయ్య,షేక్ మొద్దిన్,తదితరులు,పాల్గొన్నారు.

## ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారిన రోడ్డు...

నాసిరకంగా బ్రిడ్జి నిర్మాణం..

రోడ్డు అధికారుల పైన మండిపడ్డ..

ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా కన్వీనర్ కుంజ మహేష్...



ములుగు జిల్లా ప్రతినిధి వెంకటాపురం (లోకల్ గైడ్ )బ్రిడ్జి ఎగువ భాగం లో ఉన్న కాలువ లో పేరుకుపోయిన మట్టిని తొలించాలి..నిత్యం వేలాది వాహనాలు తిరిగే వెంకటాపురం వాజేడు జాతీయ రహదారి ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. ఆరుగుంట పల్లి జెల్లా కాలనీ మధ్యలో పాలెం వాగు ప్రాజెక్ట్ ప్రధాన కాలువ మీద నాసిరకంగా నిర్మించిన బ్రిడ్జి పనులు నేడు ప్రయాణికులకు ప్రాణ సంకటం మారిందని ఆదివాసీ నవనిర్మాణ సేన ములుగు జిల్లా కన్వీనర్ కుంజ మహేష్ ఆరోపించారు. బుధవారం ద్విచక్ర వాహనం పైనుండి ఒక గర్భిణీ స్త్రీ గుంతలో పడిపోయింది అని మహేష్ అన్నారు. బుధవారం ఆయన బ్రిడ్జి దెగ్గర పడ్డ ఈ గుంతను పరిశీలించి నట్టు మీడియా కు తెలిపారు. 12 కోట్ల రూపాయలతో ఈ బ్రిడ్జికి నిర్మాణ వ్యయం చేశారు. కానీ నాసిరకంగా నిర్మాణ పనులు చేసినట్టు ఆరోపించారు. బ్రిడ్జి కి అనుకోని నడి రోడ్డు మీద పెద్ద గుంత పడి ప్రయాణికులు నరకాయతన పడుతున్న రోడ్డు అధికారులు గాని బ్రిడ్జి నిర్మించిన సదరు కాంట్రాక్టు గాని స్పందించక పోవడం ప్రయాణికులకు శాపంగా మారిందన్నారు. వందలాది లారీలు తిరిగి రోజు రోజుకు ఆ గుంత మృత్యు కుహరంగా మారుతోంది అన్నారు. సంబంధిత అధికారులు, బ్రిడ్జి కాంట్రాక్టర్ స్పందించి ఆ గుంతను పూడ్చాలని లేకుంటే పెద్ద గొయ్యి పడి రాకపోకలు బందు అయ్యే అవకాశం ఉందన్నారు. పాలెం వాగు ప్రధాన కాలువ బ్రిడ్జి ఎగువ భాగంలో కాలువలో మట్టిని పూర్తిగా తొలిగించలేదని వర్షం ఎక్కువ కురిస్తే మట్టి మొత్తం కాలువలోనే పడిపోయి మళ్ళీ కాలువ పూడిక వచ్చి దిగువ బాగానికి నీళ్లు వెల్లని దుస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రాజెక్ట్ అధికారులు దృష్టి పెట్టి ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. చర్ల నుండి వందలాది లారీలు రోడ్డు మార్గం గుండా వేగంగా వెళ్తూ ఉండడం తో ఇతర వాహనదారులు, స్కూటీల పైన వెళ్లే మహిళలు ఎప్పుడు ఏ లారీ కింద పడతామో అనే భయాందోళనలో ఈ ప్రాంత ప్రజలు ఉన్నారని తెలిపారు. లారీలను రాత్రి పది గంటల తర్వాత మాత్రమే అనుమతించాలని తెలిపారు. ఈ సమస్యను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించక పోతే ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో ప్రధాన రోడ్డు పై రాస్తా రోకో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రైతులు ప్రయాణికులు ఉన్నారు.

## రైతు ఆశీర్వాద సభను ప్రతిష్టత్మాకంగా తీసుకోని రైతులను తీసుకురావాలి

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 8 : ఈ నేల 10తారీఖున చింతకాని మండలం జగన్నాధపురం ఎక్స్ రోడ్ లోజరిగే రైతుఆశీర్వాద సభనువిజయవంతం చేయాలనీ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు . సింగరేణి మండలఅధికారులు, ప్రజాప్రతినిధులతో అప్పయిగూడెం రైతువేదికలోసన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసి అందరు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ సభను విజయవంతం చేయాలనీ కోరారు, రైతులకు చెప్పిన మాట ప్రకారం ఖరీఫ్ సీజన్ రైతుబందుపెట్టుబడి సహాయాన్ని వారి వ్యక్తిగతఖాతాలకు జమచేయడంజరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్రగిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయలనాగేశ్వరావు,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్,తహసీల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ పద్మావతి,ఎంపీవో రాజేంద్రప్రసాద్, ఏ ఓ అశోక్ కుమార్,సెర్ప్ ఏపీఎంవెంకటేశ్వర్లు,యస్.ఐ,గోపి,పార్టీ మండల అధ్యక్షులురాంబాబు, జిల్లానాయకులురామ్మూర్తినాయక్, చంద్రప్రకాష్,సురేందర్ మనియర్,మండల సర్పంచ్ లు రంజిత్ కుమార్,టోనీ,హీరాలాల్, రాందాస్, రాఘవులు,కిరణ్ కుమార్,వెంకటేశ్వర్లు, వీరాస్వామి,ఎల్లయ్య, బాలు,ఏఈఓ లు, పంచాయతీ కార్యదర్శులు, జీపీవో లు తదితరులు పాల్గొన్నారు

## పెనమలూరు నియోజకవర్గం ఉయ్యూరులో తహసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి అనగాని సత్య ప్రసాద్, ఎమ్మెల్యే బోడె ప్రసాద్, కలెక్టర్ బాలాజీ



కృష్ణాజిల్లా ఉయ్యూరు మండలం జులై 8()ఉయ్యూరు మండలంలో నూతనంగా నిర్మించిన ఉయ్యూరు తహసిల్దార్ కార్యాలయాన్ని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ చేతుల మీదగా ప్రారంభించారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ.. 2014లో తమ ప్రభుత్వం



చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని మరల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అసంపూర్తిగా మిగిలిన అభివృద్ధి పనులను తాము పూర్తి చేశామని ఎమ్మెల్యే తెలిపారు.జిల్లా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ అన్ని వసూలుతులతో చక్కని కార్యాలయం నిర్మాణం జరిగిందని అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు మన్ననలు పొందే విధంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ఉయ్యూరు లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల సముదాయం ఒకే చోట ఉండడం పాలనపరంగా సులభతరం చేస్తుందని కొనియాడారు. ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించుకోవడానికి స్థలము మరియు ఇతర వనరులు సమకూర్చిన దాతలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. గొడ్డలి పార్టీ సృష్టించిన విధ్వంసం నుండి రాష్ట్రాన్ని రక్షించి వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రప్పించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దూసుకెళ్లే కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ సముదాయంలో ఆర్డిఓ కార్యాలయం నిర్మించుకోవడానికి కోటి రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి జాతీయ సంస్కృతిక అధ్యక్షులు గుమ్మడి గోపాలకృష్ణ ఆర్డీవో అనురాధ తాసిల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు



కళ్యాణదుర్గంప్రతినిధి బి గోవిందు జులై 8భారీగా తరలివచ్చిన ఐదు మండలాల వైసీపీ నాయకులు, కార్యకర్తలుముఖ్య అతిథిగా పాల్గొన్న వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్యకళ్యాణదుర్గం పట్టణంలోని వైయస్ఆర్ పార్క్ లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు



ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా తలారి రంగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, పార్టీ సి.ఇ.సి సభ్యులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు లతో కలిసి వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ.వైఎస్ రాజశేఖర రెడ్డి నాయకత్వం, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాయని కొనియాడారు. వైఎస్ఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు వివిధ అనుబంధ విభాగాల కమిటీ అధ్యక్షులు, సభ్యులు ఐదు మండలాల వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వైఎస్సార్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే.. ముదిగల్లులో దాహార్తికి చెక్!

ప్రభుత్వ నిధులతో రెండు బోర్లు.. ఒకదాంట్లో ఒక అంగుళం, మరో దాంట్లో రెండున్నర అంగుళాల నీరు



కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 8ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ వంశీ భార్గవ చర్యలుకళ్యాణదుర్గం,ముదిగల్లు గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఇచ్చిన ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ నిధులతో రెండు బోర్లు వేయించారు. మున్సిపల్ కమిషనర్ వంశీ భార్గవ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనుల్లో ఒక బోర్‌లో సుమారు ఒక అంగుళం, మరో బోర్‌లో రెండున్నర అంగుళాల మేర నీరు లభించింది.గత కొన్ని రోజులుగా గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో మహిళలు, గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లగా, వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు యుద్ధప్రాతిపదికన బోర్లు వేయించడంతో సమృద్ధిగా నీరు లభించింది.దీంతో గ్రామంలో తాగునీటి సమస్యకు ఊరట లభించగా, మహిళలు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి ప్రభుత్వ నిధులతో శాశ్వత పరిష్కారం చూపించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వేగంగా చర్యలు తీసుకుని పనులు పూర్తి చేసిన మున్సిపల్ కమిషనర్ వంశీ భార్గవతో పాటు అధికారులను కూడా అభినందించారు.

## దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఘన నివాళులు



నెల్లిమర్ల నియోజకవర్గం జూలై 08దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా బుధవారం డెంకాడ మండలంలోని పెద్దతాడివాడ, పినతాడివాడ, డెంకాడ గ్రామాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు, డెంకాడ



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో జోన్ ఐటీ ఇంచార్జ్ బద్దుకొండ మణిదీప్ నాయుడు, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బద్దుకొండ ప్రదీప్ నాయుడు పాల్గొని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పాలన,సేవలను స్మరించుకున్నారు.అలాగే డెంకాడ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నింటి తమ్మునాయుడు,సీనియర్ నాయకుడు రొంగలి కనక సింహాచలం,బీసీ అధ్యక్షుడు కోటి నాయుడు, పంచాయతీరాజ్ అధ్యక్షుడు బద్దుకొండ రమేష్,జిల్లా పార్టీ సహకార సభ్యుడు లంక లక్ష్మణరావు,బుగత రమణ, ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ బాలికకు బాసటగా జనసేన నేత ఉల్లి సీతారాం

తన పుట్టినరోజున వినూత్నంగా సేవా కార్యక్రమం

బాలిక చదువు, బాగోగుల బాధ్యత స్వీకరణ

చింతపల్లి బాల సదనంలో పరామర్శించి ఆర్థిక సాయం అందజేత




చింతపల్లి మన్యవాణి ప్రతినిధి, జూలై 8 )జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం తన జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, ఓ అనాథ బాలికకు అండగా నిలిచి ఆదర్శంగా జరుపుకున్నారు. ఆపదలో ఉన్న చిన్నారికి భరోసా కల్పిస్తూ తన ఉదారతను, సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. జీకే వీధి మండలం దారకొండ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని ఓ మైనర్ బాలిక ఇటీవల ఒక ఇంటి వద్ద పని చేస్తూ యజమానుల చేతిలో తీవ్ర గాయాల పాలైంది. ఈ అమానుష ఘటన నేపథ్యంలో, బాధిత బాలిక భద్రత దృష్ట్యా ఆమె కుటుంబ సభ్యులు చింతపల్లిలోని బాల సదనమునకు (చిల్డ్రన్ హోమ్) తరలించారు. చిన్నారి దీనస్థితిని తెలుసుకుని చలించిపోయిన ఉల్లి సీతారాం, తన పుట్టినరోజు సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి నేరుగా చింతపల్లి బాల సదనానికి చేరుకున్నారు. మీరు పంచుకున్న చిత్రంలో



కనిపిస్తున్నట్లుగా, ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులతో కలిసి ఆ చిన్నారిని పరామర్శించి, ఆమెకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ?తక్షణ సాయం కింద బాధిత బాలికకు నూతన వస్త్రాలతో పాటు రూ. 5,000 నగదును తక్షణ ఆర్థిక సాయంగా అందజేశారు. అంతేకాకుండా చిన్నారి బాగోగులు, కనీస అవసరాలు, మరియు చదువుకు అవసరమైన అన్ని సదుపాయాలను ఇకపై తానే స్వయంగా కల్పిస్తానని సీతారాం హామీ ఇచ్చారు. అదే క్రమంలో ఆ బాలిక విద్యాభ్యాసానికి ఎల్లవేళలా అండగా ఉంటానని, ఆమె భవిష్యత్తుకు ఎటువంటి లోటు రాకుండా చూసుకుంటానని సభాముఖంగా మాట ఇచ్చారు. ?నాయకుడంటే కేవలం రాజకీయాలు చేయడం మాత్రమే కాదని, కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానంటూ ఆపద్బాంధవుడిలా ముందుకు రావడమే నిజమైన నాయకత్వ లక్షణమని ఆయన ఈ సేవ ద్వారా నిరూపించారు. సామాజిక బాధ్యతతో ఆయన తీసుకున్న ఈ నిర్ణయం పట్ల స్థానికులు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది మరియు జనసేన పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఉగ్రంగి లక్ష్మణ్ రావు, చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిముడు కృష్ణమూర్తి, చింతపల్లి జనసేన ప్రధాన కార్యదర్శి వనబరింగి సాయిరామ్, గూడెం జనసేన మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు, కొత్తపాలెం అధ్యక్షులు మఠం శ్రీనివాస్, నాయకులు కూడ అబ్బాయిదొర, పోటుకూరి అబ్బాయిదొర, రాచకుట్ల వినోద్, ఐటీ ఇన్చార్జ్ సాగిన. వెంకటేశ్వర్లు, జనసేన నాయకుడు లోచల రమేష్, బోనంగి విజయ్, గబులంగి గణేష్, అరడ కోటేశ్వరరావు, గడుతూరి రమణ, బొర్ర నూకరాజు, అలాగే బిజెపి నాయకులు పోటుకూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం గద్దె క్రాంతి కుమార్



విజయవాడ జులై 8 తెలుగుదేశం పార్టీలో కింది స్థాయి కార్యకర్త నుంచి అత్యున్నత నాయకత్వం వరకు ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతోనే పనిచేస్తారని, టీడీపీ శ్రేణులు ఏ కార్యక్రమం చేసినా అందులో సేవ దాగి ఉంటుందని టీడీపీ నాయకులు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. బుధవారం



ఉదయం 20వ డివిజన్ కృష్ణలంక ఎం. హోటల్ వద్ద దివంగత గల్లా కామేశ్వరరావు 36వ వర్ధంతి సందర్భంగా డివిజన్ అధ్యక్షులు గల్లా శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో టీడీపీ నాయకులు గద్దె క్రాంతి కుమార్, కాట్రగడ్డ శ్రీనులు పాల్గొని పేద కుటుంబాలకు చెందిన 20 మందికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువైన చేసే నిత్యావసర వస్తువులతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. తొలుత గల్లా కామేశ్వరరావు, కాట్రగడ్డ వెంకట నారాయణల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్, కాట్రగడ్డ శ్రీనులు మాట్లాడుతూ ప్రతి నెలా పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందిస్తూ గల్లా శ్రీను చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మైలమూరి ఫీరుబాబు, వాస పల్లపు రాజు, పోనమోలు లక్ష్మి, భాగం సాయి ప్రసాద్, రాయి రంగమ్మ, పెద్ది అన్నారావు, గోగుల ఏసు, పోడూరు పవన్, గల్లా సుబ్బారావు, బండారు కుమారి, రాధా, రేమల సత్యనారాయణ, మహేష్, రాజేష్, సుభాని, అమీనా తదితరులు ఉన్నారు.

## గోపాలపురం నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్చార్జ్ తానేటి వనిత ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమం



గోపాలపురం నియోజకవర్గ ప్రతినిధి జూలై 8 (దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా గోపాలపురం నియోజకవర్గం గోపాలపురం లో పూలమాలలు వేసి నివాళు లర్పించి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళను అందజేశారు అనంతరం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో లో బస్టాండ్



సెంటర్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పేద ప్రజలకు దుప్పట్లు పళ్ళను అందజేశారు అనంతరం నల్లజర్ల మండలం దుబజర్ల గ్రామంలో వైయస్




రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు ద్వారక తిరుమల గ్రామంలో గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సభ్యులు మాజీ మంత్రి తానేటి వనిత ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తానేటి వనిత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ద్వారకాతిరుమల మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతాపనేని శ్రీనివాసరావు (వాసు) పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్ పెద్దిరెడ్డి నాగేశ్వరరావు బొండాడ వెంకన్న బాబు అచ్యుత యేసు బాబు పొనమాల ఉమామహేశ్వరరావు ఉక్కుర్తి వెంకటరావు చిలుకూరి నాగసుబ్రమణ్యం చిలుకూరి చంద్రశేఖర రావు దూలపల్లి ప్రసాద్ కనుగొల్ల కాశి మరియు మండల నాయకులు ఎంపిటిసిలు సర్పంచులు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు

# యాదాద్రి దేవస్థానం నూతన పాలక మండలికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం



లోకల్ గైడ్ : హైదరాబాద్: ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పేవిలియన్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.

**ఈ సమావేశంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు.**



ఇటీవల నియమితులైన యాదాద్రి దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ ఎం. సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బోర్డు సభ్యులు వినోద్ వెంకటస్వామి (శాసనసభ్యుడు), కొణిదెల సురేఖ, విజయరాజం, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, డాక్టర్ మల్లయ్య, స్వాతి కాంతమనేని, ఎం. రాఘవేందర్ రావు, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలక మండలి సభ్యులకు ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, పారదర్శక పరిపాలన, సేవాభావంతో విధులు నిర్వహించే అంశాలపై దిశానిర్దేశం చేశారు. యాదాద్రి దేవస్థానాన్ని దేశంలోనే ఆదర్శవంతమైన ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని పాలక మండలికి సూచించారు.

## అనుమానస్పదంగా వ్యక్తి చోర పడడంతో పోలీసులు స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు



. ఏలూరు జిల్లా ,ఏలూరు ,జులై 8 (ఏలూరులోని ఎన్ఆర్ పేటలో ఆంధ్ర మిలిటరీ హోటల్ ఎదురుగా ఉన్న ఇంట్లో అనుమానస్పదంగా వ్యక్తి చొరబడడంతో స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు...పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ఆసుపత్రి భవన్ నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



ఏలూరు జిల్లా ,చింతలపూడి ,జులై 8)చింతలపూడి లో నిర్మాణంలో ఉన్న ఏరియా ఆసుపత్రి భవనాన్ని మరియు అర్బన్ హెల్త్ సెంటర్ భవనాన్ని పట్టణ నాయకులతో కలిసి పరిశీలించారు.ఆస్పత్రి భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఏరియా ఆసుపత్రిలో ఫ్లోరింగ్ టైల్స్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఏరియా ఆసుపత్రి మరియు అర్బన్ హెల్త్ సెంటర్లను భవనాలు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తేవాలని ఆయన అధికారులు ఆదేశించారు.

## ఘనంగా వైసీపీ కౌన్సిలర్ సద్దాం పుట్టినరోజు వేడుకలు



పెనుకొండ, జూలై 8(: పెనుకొండ పట్టణ వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ సద్దాం పుట్టినరోజు వేడుకలు బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు అర్ధరాత్రి నుంచే పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,స్నేహితులు పెద్ద సంఖ్యలో చేరుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు.అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా కార్యకర్తలు మిఠాయిలు పంపిణీ చేస్తూ సంబరాలు నిర్వహించారు. చిన్న వయసునుండే సద్దాం ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకున్నారని, ప్రజలకు మరింత చేరువై సేవా కార్యక్రమాలను విస్తృతంగా కొనసాగించాలని పలువురు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కౌన్సిలర్ సద్దాం ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని కొనియాడారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.యువతకు ఆదర్శంగా నిలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని ప్రశంసించారు.పుట్టినరోజు సందర్భంగా పలువురు అభిమానులు ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు.కొందరు అవసరమైన వారికి పండ్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు, మహిళా నాయకులు, అభిమానులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని కౌన్సిలర్ సద్దాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనకు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం, ప్రజాసేవలో మరిన్ని విజయాలు కలగాలని ఆకాంక్షించారు.

## 77వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి చింతలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ విజయరాజు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .



ఏలూరు జిల్లా ,లింగపాలెం ,జులై 8వీడియోస్ )లింగపాలెం మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు అన్నపునేని శాంతారావు ఆధ్వర్యంలో లింగపాలెం గ్రామం లో ఉన్న వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర దివంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి చింతలపూడి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కంభం విజయరాజు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు తనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కంభం విజయ రాజు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన మహా నేతని కొనియాడారు రైతులు విద్యార్థులు మహిళలు వృద్ధుల వంటి ప్రతి వర్గం సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో ప్రజాహిత పథకాలను అమలు చేసి ప్రజల జీవితాన్ని వెలుగులు నింపారని ఆయన అన్నారు వైయస్సార్ ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకువెళ్లాలని ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతు ఆయన చూపిన మార్గంలోనే పార్టీ నాయకులు కార్యకర్తలు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగపాలెం మండలం వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేసి జయంతి శుభాకాంక్షలు తెలియపరిచారు.

## ఏలూరు నగరంలో శబ్ద కాలుష్యానికి మరియు ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘించి శబ్ద కాలుష్యంపై ఏలూరు పోలీసుల ఉక్కుపాదం భారీగా సైలెన్సర్లు, స్పీకర్ల స్వాధీనం



ఏలూరు జిల్లా ,ఏలూరు ,జులై 8 )ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు ఏలూరు డీఎస్పీ శ్రీ డి. శ్రావణ్ కుమార్ యొక్క ఆదేశాలపై ఏలూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. లక్ష్మణరావు మరియు వారి సిబ్బంది. నగరంలో ఒక ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు.పట్టణ ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న శబ్ద కాలుష్యం మరియు నిబంధనలకు విరుద్ధంగా మార్పులు చేసిన వాహనాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ సందర్భంగా నిర్వహించిన డ్రైవ్ లో సుమారు 50 మోటార్ సైకిల్ సైలెన్సర్లను స్వాధీనం చేసుకున్నారు. 15 స్పీకర్ బాక్సులను మరియు 225 ఎల్.ఈ.డీ లైట్లనులిసీజ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులకు మరియు వ్యాపారులకు కఠినమైన



హెచ్చరికలు జారీ చేశారు.వాహనాలకు అనుమతి లేకుండా డార్జిలింగ్ లైట్లు, శబ్ద కాలుష్యాన్ని పెంచే మోడిఫైడ్ సైలెన్సర్లు లేదా భారీ స్పీకర్ బాక్సులను అమర్చడం చట్టరీత్యా నేరం.ఇటువంటి నిబంధనలు పాటించని వాహనదారులపై ట్రాఫిక్ నిబంధనల ప్రకారం మరియు బి.ఎన్.ఎస్ చట్టం ప్రకారం కఠినమైన కేసులు నమోదు చేస్తాం.ఈ అక్రమ లైట్లు, సైలెన్సర్లను విక్రయించే షాపు యజమానుల పట్ల కూడా కఠినంగా ఉంటామని, అక్రమ అమ్మకాలు జరిపే దుకాణాలపై కేసులు నమోదు చేస్తామని ఎస్పీ స్పష్టం చేశారు.నగరంలో వాహనాల వల్ల కలిగే శబ్ద కాలుష్యాన్ని అరికట్టి, ప్రజలకు ప్రశాంతమైన జీవనాన్ని అందించేందుకు పోలీసు శాఖ ఈ చర్యలు చేపట్టింది.వాహనదారులు తమ వాహనాల్లో ఎటువంటి మార్పులు చేయకుండా, ఫ్యాక్టరీ నిర్దేశిత ప్రమాణాలకే కట్టుబడి ఉండాలని పోలీసులు సూచించారు.నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

## ఓటర్ల సౌలభ్యం కోసం సెప్టెంబర్ 15 వరకు గడువు పొడిగించాలి: పీఓడబ్ల్యూ జిల్లా కార్యవర్గం డిమాండ్




శ్రీకాకుళం జిల్లా పలాస భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ప్రక్రియ పేరుతో ఓటు హక్కును హరించే చర్యలను వెంటనే నిలిపివేయాలని ప్రగతిశీల మహిళా సంఘం శ్రీకాకుళం జిల్లా కార్యవర్గం డిమాండ్ చేసింది.బుధవారం పలాస సూదికొండలోని పీఓడబ్ల్యూ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు బతకల ఈశ్వరమ్మ,జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, జిల్లా కమిటీ సభ్యులు సవలాపురపు కృష్ణవేణి, వంకల డిల్లేశ్వరి పాల్గొని మాట్లాడుతూ,ఓటు హక్కు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ముఖ్యంగా మహిళలు,పేదలు,వృద్ధులు,దివ్యాంగులు, ఆదివాసీలు,దళితులు,వలస కార్మికులు వంటి వర్గాలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించడం కష్టంగా మారడంతో వారు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం కొనసాగుతున్న ప్రక్రియలో తగినంత గడువు లేకపోవడం, ప్రజలకు సరైన అవగాహన కల్పించకపోవడం,గ్రామీణ ప్రాంతాల్లో సహాయక కేంద్రాల లేమి కారణంగా లక్షలాది మంది ఓటర్లు జాబితా నుంచి తొలగిపోయే పరిస్థితి నెలకొనే అవకాశముందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం వెంటనే జోక్యం చేసుకుని ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని,ఓటర్ల నమోదు దరఖాస్తుల గడువును 2026 సెప్టెంబర్ 15 వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రతి గ్రామంలో ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలు,వృద్ధులు,దివ్యాంగులు,వలస కార్మికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి,ప్రతి అర్హుడి ఓటు హక్కును పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో పీఓడబ్ల్యూ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సొంగరోషన్ కుమార్



ఏలూరు జిల్లా ,చింతలపూడి ,జులై 8 కామవరపుకోట మండలం వెంకటాపురం గ్రామంలో జెహొవ షమ్మ ప్రార్థన మందిరం లో జరుగుతున్న యంత్రపాటి దుర్గారావు -- శ్రీమతి నాగలక్ష్మి దంపతుల కుమారుడు సతీష్- శిరీషల వివాహ వేడుకకు చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ హాజరయ్యారు.నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందమయం, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం మండలం గోళ్ల గ్రామంలో తీవ్ర తాగునీటి కొరత..

### అధికారుల నిర్లక్ష్యంతో.. ప్రజలు అవస్థలు..

కళ్యాణదుర్గంప్రతినిధి బి గోవిందు జులై 8పండుగ సమయంలో కూడా మంచినీరు అందక మహిళలు, యువకులు బిందెలు, క్యాన్లు పట్టుకుని దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి..సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కనిపించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం.కళ్యాణదుర్గం మండలంగోళ్ల గ్రామంలో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ఇంటింటికీ తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో మహిళలు బిందెలు మోసుకుంటూ, యువకులు ద్విచక్ర వాహనాలపై క్యాన్లు తీసుకెళ్లి దూర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రజల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పండుగ పూట కూడా తాగునీరు అందక చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గోళ్ళ గ్రామానికి తక్షణమే తాగునీటి సరఫరా పునరుద్ధరించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



## విజయవాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఐఏ సోదాలు



విజయవాడ జులై 8 విజయవాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వించిపేటలో తెల్లవారుజాము నుంచి ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.వించిపేట గాంధీ బొమ్మ సెంటర్‌లోని ఓ నివాస గృహంలో ఎన్ఐఏ బృందం తనిఖీలు చేపట్టింది. స్థానిక పోలీసుల సహకారంతో సోదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. సోదాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. ఎన్ఐఏ అధికారులు పలు పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం.ఈ ఘటనతో వించిపేట ప్రాంతంలో స్థానికంగా ఉన్న ప్రజల భయాందోళనకు గురయ్యారు.

## మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు: ఘనంగా నిర్వహించిన జీకే కృష్ణమూర్తి అభిమాన సంఘం సభ్యులు



కళ్యాణదుర్గం జులై 8కళ్యాణదుర్గం,దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను జీకే కృష్ణమూర్తి అభిమాన సంఘం సభ్యుల లి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు ఆయన విగ్రహా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జీకే కృష్ణమూర్తి అభిమాన సంఘం సభ్యులు మాట్లాడుతూ.వైఎస్సార్ సేవలను కొనియాడారు. “ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జననేత వైఎస్సార్. పేదల పాలిట దేవుడిగా ఉంటూ, సంక్షేమ పథకాలతో సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు ఆయన అని అన్నారు.రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు, రైతుల సంక్షేమం కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటికీ ఆదర్శనీయం” అని వారు పేర్కొన్నారు. ప్రజాసేవలో ఆయన చూపిన నిబద్ధత అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన అడుగుజాడల్లో నడవడం మన బాధ్యత అని సభ్యులు ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి అభిమాన సంఘం సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోళ్ల తిప్పే స్వామి, కొత్తూరు తలారి రమేష్, గోళ్ళ పాపన్న యాదవ్, కొత్తూరు వీరేష్ యాదవ్, కంబాలపల్లి బాగురప్ప, కంబాలపల్లి హనుమంత్ రెడ్డి, దొడగుట్ట రామ్మూర్తి యాదవ్, దొడగట్ట సూరి యాదవ్, మల్లికార్జునపల్లి చిత్తప్ప,కొత్తూరు మాజీ డీలర్ మిత్తి ఈరన్న, దొడగట్ట తదితరులు పాల్గొన్నారు.

## సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కాళీపట్నం వెస్ట్ విలేజ్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ సాయి బాబా చింతరేవు నియర్ దగ్గర కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు







జులై 8 ప్రతినిధి మొగల్తూరు మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు కాళీపట్నం వెస్ట్ విలేజ్ ముత్యాలపల్లి కార్యకర్తలు అభిమానులు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు అభిమానులు ఆయన




విగ్రహ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బలం సాయిబాబు వీర అభిమానులు సభ్యులు మాట్లాడుతూ వైయస్ సేవలను కొనియాడారు ప్రజల గుండెల్లో చిరస్థాయి నిలిచిన జననేత వైయస్ పేదల పాలిట దేవుడు అంటూ సంక్షేమ పథకాలతో సామాన్యుల జీవితాలు లో వెలుగులు నింపిన మహనీయుడు అయిన అని అన్నారు రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు రైతులు సంక్షేమం కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటికీ ఆదర్శం అని వారు పేర్కొన్నారు ప్రజా సేవలో ఆయన చూపిన నీ బంధాత అందరికీ స్ఫూర్తి దయకమని ఆయన అడుగుజాడల్లో నడవడం మన బాధ్యతని బలం సాయిబాబా వైయస్సార్ వీర వీర అభిమానులు ఉద్బాటించారు ఈ కార్యక్రమంలో అభిమానులు సభ్యులు వైఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జూనోటిక్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

నల్లగొండ నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి,

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ జిల్లా పశు వైద్యశాలలో జూనోసిస్ డే సందర్భంగా నిర్వహించిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ బి. చంద్రశేఖర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పశువుల నుండి మనుషులకు, మనుషుల నుండి పశువులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అని పేర్కొన్నారు. రేబిస్, జపనీస్ ఎన్సెఫలైటిస్, బ్రుసెల్లోసిస్, బర్డ్ ఫ్లూ, లెప్టోస్పిరోసిస్, టీనియాసిస్ వంటి అనేక వ్యాధులు జంతువుల ద్వారా వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా రేబిస్ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనదని, పిచ్చికుక్క కాటు వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుందని తెలిపారు. కుక్కల జనాభా నియంత్రణ కోసం పెంపుడు , వీధి కుక్కలకు జంతు జనన నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించడం అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం నల్లగొండలో జంతు జనన నియంత్రణ కేంద్రం పనిచేస్తుండగా, మిర్యాలగూడ మరియు దేవరకొండలో కూడా ఇటువంటి కేంద్రాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వర్షాకాలంలో కుక్కలు ఎక్కువగా ఆవేశంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని సూచించారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా చెత్త సేకరణ వాహనాల్లోనే వేయాలని, తద్వారా వీధి కుక్కలు గుంపులుగా చేరడాన్ని నివారించవచ్చని తెలిపారు. అలాగే కుక్కలకు వీధులలో ఆహారం వేయకుండా, ఇళ్లలోనే ఆహారం అందించాలని సూచించారు. అన్ని పెంపుడు కుక్కలకు స్థానిక సంస్థల ద్వారా లైసెన్సులు జారీ చేయడంతో పాటు, వీధి కుక్కలన్నింటికీ రేబిస్ నిరోధక టీకాలు వేయించాలని పిలుపునిచ్చారు. జూనోటిక్ వ్యాధుల నివారణలో పశుసంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా 210 కుక్కలకు రేబిస్ నిరోధక టీకాలు వేయడంతో పాటు, బలహీనంగా ఉన్న కుక్కలకు టానిక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ అమీర్, అదనపు కలెక్టర్ శ్రీ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాహుల్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ పరిశీలకులు శామ్యూల్ జాన్, జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి.వి. రమేష్, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, వెటర్నరీ రెసిడెంట్ సర్జన్లు, పారా వెటర్నరీ సిబ్బంది, జంతు ప్రేమికులు, పెంపుడు కుక్కల యజమానులు పాల్గొన్నారు.

## ప్రతి కేసును పారదర్శకంగా విచారణ చేపట్టాలి

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్




నారాయణపేట జూలై 8:జిల్లా లో నమోదు అవుతున్నా అయా కేసులలో అధికారులు పకడ్బదీగా పారదర్శకంగా విచారణ చేపట్టాలని, అందుకు క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ను పెంపొందించుకోవాలని, ప్రతి కేసును లోతుగా విచారణ చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీస్ అధికారులకు తెలియజేశారు. బుధవారం రోజు జిల్లా పోలీసు అధికారులు డీఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ కార్యాలయంలో నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు.అందులో బాగంగా ముందుగా జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లలో లాంగ్ పెండింగులో ఉన్న కేసుల వివరాలను,యు ఐ కేసులను అడిగి పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగులో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి కృషి చేయాలని, ప్రాపర్టీ నేరాలను లోతుగా విచారణ చేపట్టి నేరస్తులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయాలని తెలిపారు. నేరాల నియంత్రణ పై దృష్టి సారించాలని, మహిళా, బాలికల నేరాల పై కఠిన చర్యలు తీసుకోవాలని, ముందస్తు నేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.ఈ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో బాధితులకు మరింత సౌకర్యం కల్పించడం కోసం ఇంటి వద్దకు వెళ్లి ఆన్ సైట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలి అని సూచించారు.తమ పరిదిలో జరిగే నేరాల లో పకడ్బదీగా విచారణ చేసి నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసుల విచారణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి భాదితులకు న్యాయం చేకూరేలా పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి కేసు విచారణలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేసుకొని పకడ్బదీగా విచారణ చేపట్టాలని, పార్ట్-1, పార్ట్-2 స్టేట్మెంట్ రికార్డ్,సి డి ఎఫ్ ఫీల్ చేయుట, పోటో స్ , ప్రాపర్టీ సీజ్, నిందితుల వివరాలు ఎంట్రి చేయట, రిమాండ్ డైరీ చార్జి షీట్ ఫీల్ చేయుట తదితర అంశాల పై ఆయా కేసులలో ఫైల్ లను పరిశీలించి ఎస్ ఎచ్ ఓ లకు తగు సూచనలు చేశారు. రోడ్డు భద్రత నియమాలు, రోడ్డు సేఫ్టీ గురించి విస్తృతంగా ట్రాపిక్ నియమాల పై అవగాహనా కల్పించాలని అన్నారు. ఎస్సై లు తప్పని సరిగా గ్రామాలను సందర్శించాలని, ప్రతి రోజు రోల్ కాల్ ఎర్పాటు చేసి విధుల గురించి తెలపాలని, ప్రతి నెల చీఫ్ ఆఫీస్ కు పంపే రిపోర్ట్స్ సమయానికి పంపాలని తెలిపారు. వీధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరిరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రానున్న పండగలను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిధిలో ఉన్న రౌడీ షీటర్ లను, కమ్యునల్ షీటర్స్ నీ బైండోవర్ చేయాలని తెలిపారు.నూతన అప్లికేషన్స్ పై అవగాహన కల్గిఉండాలని ప్రాపర్టీ నేరాల పై నిఘా ఉంచి దృష్టి సాధించాలని అన్నారు.నేరాల నియంత్రణ చేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ లు నల్లపు లింగయ్య , మహేష్, సిఐ లు రామ్ లాల్, భగవంత్ రెడ్డి, సైదులు,ఆర్ ఐ విజయ్ భాస్కర్, ఎస్సై లు వెంకటేశ్వర్లు, రాజు, నరేష్, రమేష్, భాగ్య లక్ష్మీ రెడ్డి, అశోక్ బాబు, నవీద్, విజయ్ భాస్కర్, పురుషోత్తం, శ్రీనివాసులు, సునీత, గాయత్రి, మహేశ్వరి, స్టేషన్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభలో
## రైతులకు న్యూ టెక్నాలజీ అవగాహన స్టాల్స్ నిర్వాహణ

రేపు, ఎల్లుండి. ప్రత్యేకమైన స్టాల్ ఏర్పాటు..




చింతకాని:లోకల్ గైడ్ :రైతులకు వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి అవగాహన కల్పించడమే లక్ష్యంగా రైతు ఆశీర్వాద సభ ప్రాంగణంలో ప్రత్యేక వ్యవసాయ ప్రదర్శన స్టాల్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ స్టాల్స్‌లో నాణ్యమైన విత్తనాలు, అధిక దిగుబడి ఇచ్చే పంట రకాలు, ఆధునిక వ్యవసాయ యంత్రాలు, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగునీటి పద్ధతులు, సహజ వ్యవసాయం, సేంద్రీయ సాగు, పంటల యాజమాన్య పద్ధతులు, ఎరువులు--పురుగుమందుల శాస్త్రీయ వినియోగం, పంటల సంరక్షణ, వాతావరణానికి అనుగుణంగా సాగు విధానాలు, మార్కెటింగ్ అవకాశాలు వంటి అనేక అంశాలపై నిపుణులు రైతులకు ప్రత్యక్షంగా వివరించనున్నారు.అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు వివిధ సంస్థల ప్రతినిధులు రైతుల సందేహాలకు సమాధానాలు అందిస్తూ, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే మార్గాలను వివరించనున్నారు. రైతులు ఆధునిక సాంకేతికతను తమ పొలాల్లో ఎలా అమలు చేయాలో ప్రదర్శనల ద్వారా చూపించనున్నారు.ఈ వ్యవసాయ ప్రదర్శన స్టాల్స్‌ను ప్రతి రైతు తప్పకుండా సందర్శించి, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకుని, ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా దిగుబడిని పెంచుకొని అధిక ఆదాయం పొందాలని నిర్వాహకులు కోరారు.

## జూనోటిక్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.




నల్లగొండ జిల్లా :లోకల్ గైడ్ :పశు వైద్యశాలలో జూనోసిస్ డే సందర్భంగా నిర్వహించిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ బి. చంద్రశేఖర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పశువుల నుండి



మనుషులకు, మనుషుల నుండి పశువులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అని పేర్కొన్నారు. రేబిస్, జపనీస్ ఎన్సెఫలైటిస్, బ్రుసెల్లోసిస్, బర్డ్ ఫ్లూ, లెప్టోస్పిరోసిస్, టీనియాసిస్ వంటి అనేక వ్యాధులు జంతువుల ద్వారా వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా రేబిస్ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనదని, పిచ్చికుక్క కాటు వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుందని తెలిపారు. కుక్కల జనాభా నియంత్రణ కోసం పెంపుడు , వీధి కుక్కలకు జంతు జనన నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించడం అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం నల్లగొండలో జంతు జనన నియంత్రణ కేంద్రం పనిచేస్తుండగా, మిర్యాలగూడ మరియు దేవరకొండలో కూడా ఇటువంటి కేంద్రాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వర్షాకాలంలో కుక్కలు ఎక్కువగా ఆవేశంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని సూచించారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా చెత్త సేకరణ వాహనాల్లోనే వేయాలని, తద్వారా వీధి కుక్కలు గుంపులుగా చేరడాన్ని నివారించవచ్చని తెలిపారు. అలాగే కుక్కలకు వీధులలో ఆహారం వేయకుండా, ఇళ్లలోనే ఆహారం అందించాలని సూచించారు. అన్ని పెంపుడు కుక్కలకు స్థానిక సంస్థల ద్వారా లైసెన్సులు జారీ చేయడంతో పాటు, వీధి కుక్కలన్నింటికీ రేబిస్ నిరోధక టీకాలు వేయించాలని పిలుపునిచ్చారు. జూనోటిక్ వ్యాధుల నివారణలో పశుసంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా 210 కుక్కలకు రేబిస్ నిరోధక టీకాలు వేయడంతో పాటు, బలహీనంగా ఉన్న కుక్కలకు టానిక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ అమీర్, అదనపు కలెక్టర్ శ్రీ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాహుల్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ పరిశీలకులు శామ్యూల్ జాన్, జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి.వి. రమేష్, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, వెటర్నరీ రెసిడెంట్ సర్జన్లు, పారా వెటర్నరీ సిబ్బంది, జంతు ప్రేమికులు, పెంపుడు కుక్కల యజమానులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియకు
## అన్ని రాజకీయ పార్టీల సహకారం అవసరం.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయడానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల



ప్రతినిధులతో సర్ పై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 15 లక్షల 16 వేల 253 మంది ఓటర్లు ఉన్నారని ,ఇందులో 15 లక్షల 12 వేల 548 ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం జరిగిందని, ఇప్పటివరకు 99.76 శాతం ఫారాల పంపిణీ పూర్తయిందన్నారు. మిగిలిన ఫారాల పంపిణీని కూడా త్వరలో పూర్తి చేసి 100 శాతం లక్ష్యాన్ని సాధిస్తామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 33.58 శాతం ఫారాలను తిరిగి స్వీకరించామని, ఇంకా సుమారు 66 శాతం ఫారాలను సేకరించాల్సి ఉందన్నారు.క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సర్ సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రారంభ రోజుల్లో బీఎల్‌ఓల పనితీరులో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ, ప్రస్తుతం బిఎల్ఓలు అన్ని ప్రాంతాల్లో సమర్థవంతంగా పనిచేస్తూ సహకరిస్తున్నారని తెలిపారు. బీఎల్‌ఓలు ప్రతిరోజూ ఇంటింటికీ వెళ్లి ఫారాల సేకరణ చేపడుతున్నారని పేర్కొన్నారు.2002 ఓటరు జాబితాకు సంబంధించి ఫారాలను ఎలా నింపాలనే సందేహాలపై ఎన్నికల కమిషన్‌కు వివరించామని, 2002 ఓటరు జాబితాను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఇప్పటివరకు 88 శాతం మ్యాపింగ్ పూర్తయిందని, ప్రతి బీఎల్‌ఓ వద్ద సంబంధిత జాబితా అందుబాటులో ఉందన్నారు.మరణించిన ఓటర్ల పేర్లను తొలగించాలని, ఇతర ప్రాంతాలకు మారిన వారి ఓట్లను కూడా రిజిస్టర్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. డబుల్ ఓట్లను తొలగించేందుకు ఓటర్లు సహకరించాలని కోరారు. గ్రామంలో ఓటు ఉంచుకోవాలా లేదా పట్టణంలో ఉంచుకోవాలా అనే విషయంలో ఓటర్లు ఒక నిర్ణయం తీసుకొని, . ఎక్కడైనా ఒకఓటును ఉంచుకోవాలని తెలిపారు. సర్ ప్రక్రియను ఈ నెల 20వ తేదీ నాటికి పూర్తిచేయాలని, పట్టణ ప్రాంతాల్లో ఓటర్లు అందుబాటులో లేకపోవడం, ఇళ్లు తాళం వేసి ఉండడం వంటి కారణాలతో ఫారాల సేకరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల బీఎల్‌ఏలు బీఎల్‌ఓలకు పూర్తి సహకారం అందించాలని కోరారు.కొన్ని కుటుంబాలకు చెందిన ఓట్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో నమోదై ఉన్నాయని తమ దృష్టికి వచ్చిందని, అటువంటి సందర్భాల్లో ఫారం-8 ద్వారా కుటుంబ సభ్యుల ఓట్లను ఒకే పోలింగ్ కేంద్రానికి మార్చుకునే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల ఆమోదం తీసుకున్న తర్వాత, జిల్లా స్థాయిలో కూడా ఆమోదం పొంది తుది జాబితాను ప్రదర్శిస్తామని తెలిపారు. పనిభారం ఎక్కువగా ఉన్న లేదా పనితీరు బలహీనంగా ఉన్న బీఎల్‌ఓలకు సహాయకులను నియమించామని కలెక్టర్ తెలిపారు. ప్రతి బీఎల్‌ఓ ఇంటింటికీ తిరిగి ఫారాలు నింపాలని సూచించారు. ప్రతి ఫారంపై సంబంధిత బీఎల్‌ఓ ఫోన్ నంబర్ ఉంటుందని, ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే నేరుగా సంప్రదించాలని సూచించారు.అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఇచ్చే సూచనలను పరిశీలించి, అవసరమైతే ఎన్నికల కమిషన్‌కు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్‌ఏలు, బీఎల్‌ఓలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ ,రెవెన్యూ అధికారి దశరథ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ముంతాజ్ అలీ ,బి ఆర్ఎస్ నుండి బక్క పిచ్చయ్య ,బిజెపి తరపున లింగస్వామి, సిపిఎం నుండి నర్సిరెడ్డి, ధర్మసమాజ్ పార్టీ ప్రతినిధి రవికుమార్, ఆప్ పార్టీ నుండి రవీందర్,ఎంఐఎం. నుండి కలీం ,టిడిపి నుండి రవి తదితరులు పాల్గొన్నారు .

## మంత్రుల పర్యటనను
## విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు..

---- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి .



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 8 :వనపర్తి నియోజకవర్గ వర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల చేయడానికి వచ్చిన మంత్రుల పర్యటనను విజయవంతం చేసిన అధికారుల కు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు,ప్రజలకు ఎమ్మెల్యే మేఘారట?డ్డి కృతజ్ఞతలు చెప్పారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కోసం రూ:2 కోట్లు, రాజవారి బంగ్లా పునరుద్ధరణ అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వాకిటి శ్రీహరి , జూపల్లి కృష్ణారావు లు శంఖుస్థాపనలు చేసినందుకు మేఘారెడ్డి వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, పార్టీ శ్రేణులకు, పెద్దలకు,మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పట్టణాధ్యక్షులు, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం, బీ ఎల్ ఏ లు, సింగిల్ విండో అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు ,మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, జిల్లా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అనుబంధ సంఘాల నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు .

## ఘనంగా తెలంగాణ లెక్చరర్ ఫోరం
## 19వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చెర్మన్ కత్తి వెంకటస్వామి ఆధ్వర్యంలో వేడుకలు ముఖ్య అతిథులు హాజరైన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మరియు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ హాజరైన టి,ఎల్,ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిప్పిశెట్టి కరుణాకర్ రాష్ట్ర కార్యదర్శి నీరటి మచ్చేందర్ కే.రాఘవేందర్




( లోకల్ గైడ్ షాద్ నగర్ ) తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసమే ఆవిర్భవించిన అధ్యాపక పోరాట యోధుల ఉద్యమ సంస్థ తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ( టీఎల్ఎఫ్ ), సోమవారం 19వ ఆవిర్భావ వేడుకను




తెలంగాణ లెక్చరర్ ఫోరం వ్యవస్థాపకా అధ్యక్షులు డాక్టర్ కత్తి వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది."ద్విదశాబ్ది ఉత్సవ ప్రారంభ సభగా సుందరయ్య విజ్ఞాన భవనంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఉద్యమ నేతలు ఎమ్మెల్సీ డా॥ అద్దంకి దయాకర్,మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్,ముఖ్య అతిథులుగా హాజరై వారి సందేశాం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణయ్య .మరియు టి,ఎల్,ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ సదానంద గౌడ్,మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర 3వ పోలీస్
## డ్యూటీ మీట్--2026 జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక.

పోలీస్ డ్యూటీ మీట్‌లు వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపరుస్తాయి .

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 3వ తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్--2026లో పాల్గొనేందుకు యాదాద్రి జోన్--వి పరిధిలోని నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల పోలీసు అధికారులకు, సిబ్బందికి జోనల్ స్థాయి ఎంపిక పోటీలను నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది.ఈ పోటీల్లో శాస్త్రీయ దర్యాప్తు సహాయక పద్ధతులు, యాంటీ సబోటేజ్ చెక్, కంప్యూటర్ అవేర్‌నెస్,డాగ్ స్క్వాడ్,ఫోటో మరియు వీడియోగ్రాఫి తదితర విభాగాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది తమ ప్రతిభను, వృత్తి నైపుణ్యాలను ప్రదర్శించనున్నారు. ఎంపికైన అధికారులు, సిబ్బంది జోనల్ స్థాయి ట్రయల్స్‌లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించేందుకు సిద్ధమవుతున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఈ పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ, పోలీస్ డ్యూటీ మీట్‌లు పోలీసు సిబ్బంది వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచడానికి అత్యంత ఉపయోగపడే వేదికలని అన్నారు. శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులు, నేరాల విచారణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పేలుడు పదార్థాల గుర్తింపు, భద్రతా తనిఖీలు, కంప్యూటర్ ఆధారిత పోలీసింగ్ వంటి అంశాల్లో సిబ్బందికి ప్రాయోగిక అనుభవాన్ని ఈ పోటీలు కల్పిస్తాయని పేర్కొన్నారు.ఇలాంటి పోటీలు పోలీసు సిబ్బందిలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే సామర్థ్యం, సమస్యలను వేగంగా విశ్లేషించి పరిష్కరించే నైపుణ్యాలను పెంపొందిస్తాయని ఎస్పీ తెలిపారు. నిత్యం విధుల్లో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఈ పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు.అంతేకాకుండా, రాష్ట్రంలోని వివిధ జిల్లాల పోలీసు సిబ్బందితో అనుభవాలను పంచుకోవడం ద్వారా ఉత్తమ విధానాలను తెలుసుకునే అవకాశం లభిస్తుందని, ఆధునిక పోలీసింగ్‌లో అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. యాదాద్రి జోన్ నుంచి ఎంపికైన అధికారులు, సిబ్బంది అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలోనూ రాణించి మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అన్ని విభాగాల్లో కఠినంగా సాధన చేసి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, ఎస్బి డిఎస్పీ మల్లారెడ్డి, ఏ. ఆర్ డిఎస్పీ లు శ్రీనివాసులు, నరసింహ చారి, ఆర్.ఐలు సంతోష్,శ్రీను,హరిబాబు,నరసిం హ,సూరపు నాయుడు,పోలీస్ ప్రెసిడెంట్ జయరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నవీన్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం..

వెంటనే వెనక్కి తీసుకోవాలి

ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవని ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, ఆధారాలు లేకుండా ప్రజా ప్రతినిధులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు. సిద్ధాపూర్ డంప్ యార్డ్ అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం సరికాదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని, వారి ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని నవీన్ రెడ్డికి సూచించారు.ఇలాంటి అసత్య ప్రచారం, వ్యక్తిగత విమర్శలతో రాజకీయాలు చేయకుండా ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా స్పందించాలని రాయికల్ శ్రీనివాస్ కోరారు. లేనిపక్షంలో ప్రజలే తగిన సమయంలో తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు..

# మీసేవ కేంద్రాల్లో నిబంధనల అమలు తప్పనిసరి

-- అదనపు కలెక్టర్ వేణుగోపాల్ హెచ్చరిక

డిజిటల్ రసీదుల అమలు, నాణ్యమైన సేవలపై అధికారులకు కీలక ఆదేశాలు

భద్రాద్రి కొత్తగూడెం, లోకల్ గైడ్ : ( జిల్లా బ్యూరో ) :ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన,



నాణ్యమైన సేవలు అందించాలంటే మీసేవ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆదేశించారు. బుధవారం బూర్గంపాడు మండల తహసీల్దార్ కార్యాలయంలో మీసేవ కేంద్రాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం భద్రాచలం మండలంలో కూడా తహసీల్దార్‌లు, గ్రామ పంచాయతీ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మీసేవ కేంద్రాల వీఎల్ఈలు, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, జిల్లా మేనేజర్ కృష్ణమూర్తితో సమీక్ష చేపట్టారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మీసేవ కేంద్రాలు నిర్ణీత పని వేళలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. దరఖాస్తుదారుల నుంచి అవసరం లేని భౌతిక పత్రాలను కోరకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ రసీదుల విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసి, దరఖాస్తుదారుల మొబైల్‌కు రసీదు సందేశం పంపడంతో పాటు అవసరమైతే ఈ-ప్రింట్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన సేవా రుసుములకు మించి ఎట్టి పరిస్థితుల్లోనూ అదనపు మొత్తాలు వసూలు చేయరాదని హెచ్చరించారు. దరఖాస్తులకు సంబంధించిన చెల్లుబాటు అయ్యే పత్రాలనే స్పష్టంగా స్కాన్ చేసి నాణ్యతతో అప్లోడ్ చేయాలని, ప్రతి కేంద్రంలో రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు ప్రభుత్వ సేవల కోసం మీసేవ కేంద్రాలను ఆశ్రయిస్తారని, వారితో మర్యాదపూర్వకంగా, గౌరవప్రదంగా వ్యవహరించాలని సూచించిన వేణుగోపాల్.. పారదర్శకత, బాధ్యతతో సేవలు అందించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని అన్నారు. సమీక్ష సమావేశాల్లో తహసీల్దార్లు, గ్రామ పంచాయతీ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మీసేవ కేంద్రాల వీఎల్ఈలు, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచేందుకే ఎన్నికలు
## ఆల్ఫోర్స్ లో విజయవంతంగా హౌస్ ఎలక్షన్స్
## ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి






పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 08 (లోకల్ గైడ్ తెలంగాణ) విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలతో పాటు పోటీ తత్వాన్ని పెంచేందుకే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు హౌసె ఎలక్షన్స్ నిర్వహిస్తున్నామని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులకు హౌసెస్ ఎలక్షన్స్ నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో నాలుగు గ్రూపుల మధ్య సంవత్సర కాలం పాటు వివిధ రంగాల్లో పోటీలను నిర్వహించడంతో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు దీంతో వారిలో దాగి ఉన్న సృజనాత్మకత వెలుగులోకి వస్తుందన్నారు ధ్రువ, లక్ష ,తేజస్ ,సరస్ గ్రూపుల మధ్య పోటీలు నిర్వహించగా విద్యార్థులు కెప్టెన్, వైస్ కెప్టెన్ల కోసం పోటీపడ్డారు. సాధారణ ఎన్నికల మాదిరిగా వారికి సింబల్స్ కేటాయించి ఎన్నికల తీరును ఏర్పాటు చేయక విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.సాధారణ ఎన్నికలు ఎలా ఉంటాయో విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే నిర్వహించడంతో విద్యార్థులకు పూర్తి అవగాహన కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీఎస్ ప్రాజెక్టు పరిశీలనకు బయలుదేరిన ఉమ్మడి పాలమూరు జిల్లా బీఆర్ఎస్ నేతలు

మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలతో కలిసి బయలుదేరిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నివాసం మహబూబ్ నగర్ నుండి కర్ణాటక రాష్ట్రములోని ఆర్డీఎస్ ప్రాజెక్ట్ పరిశీలనకు బయలుదేరిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్,లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి,జైపాల్ యాదవ్ అంజయ్య యాదవ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, విజయ్ కుమార్, అంజయనేయులు, రాజేశ్వర్ గౌడ్ తదితరులు బయలుదేరారు.

## గ్రామ పంచాయతీల
## సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ

జూలై 9, 10 తేదీల్లో మూడు కేంద్రాల్లో నిర్వహణ -- డీఆర్డీవో విద్యాచందన



భద్రాద్రి కొత్తగూడెం, లోకల్ గైడ్ : (జిల్లా బ్యూరో):గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) రూపకల్పన, అమలుపై జిల్లాలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నియోజకవర్గాల వారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్డీఓ) విద్యాచందన తెలిపారు. జూలై 9న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొత్తగూడెం క్లబ్‌లో కొత్తగూడెం, ఇల్లందు, వైరా నియోజకవర్గాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించనున్నారు. అదే రోజు భద్రాచలంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్‌లో భద్రాచలం, పినపాక నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇవ్వనున్నారు. జూలై 10న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పట్వారిగూడెంలోని చలికాని ఆదమ్మ ఫంక్షన్ హాల్‌లో అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణలో గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక తయారీ, గ్రామ అవసరాల గుర్తింపు, అభివృద్ధి ప్రాధాన్యతల నిర్ణయం, కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన, ప్రభుత్వ మార్గదర్శకాల అమలుపై అవగాహన కల్పించనున్నట్లు డీఆర్డీవో విద్యాచందన తెలిపారు. సంబంధిత నియోజకవర్గాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు నిర్ణీత తేదీ, సమయానికి ఆయా శిక్షణా కేంద్రాలకు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# నేడు (జూలై 9 న) జరిగే రైతు మేళా కు సర్వం సిద్ధం..
# జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

స్టాళ్లతో అధునిక వ్యవసాయ పద్దతులపై అవగాహన ప్రదర్శనలు

చింతకాని మండలంలో నిర్వహించే రైతు మేళా ను రైతులు వినియోగించుకోవాలి

నూతన వ్యవసాయ సాంకేతికత, యాంత్రీకరణ, ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక స్టాళ్లు

జూన్ 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

చింతకాని మండలం జగన్నాథపురం వద్ద రైతు మేళా స్టాల్స్, స్టేజి, భోజనం వసతులు, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, జూలై - 08:లోకల్ గైడ్ :చింతకాని మండలం జగన్నాథపురం (మత్కెపల్లి క్రాస్ రోడ్) వద్ద జూలై 9న నిర్వహించే రైతు మేళా కు సర్వం సిద్ధం చేశామని, స్టాళ్లతో అధునిక వ్యవసాయ పద్దతుల ప్రదర్శనలను రైతులు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపు నిచ్చారు. జూలై 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశకు చేరాయన్నారు. కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తిచేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు.బుధవారం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి కార్యక్రమ ప్రాంగణాన్ని సందర్శించిన కలెక్టర్, రైతు మేళా స్టాళ్లు, ప్రధాన వేదిక, భోజనశాలలు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రజల రాకపోకల మార్గాలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య ఏర్పాట్లు, వైద్య శిబిరాలు, విద్యుత్, సమాచార కేంద్రాలు తదితర ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి అంశం సమయానికి పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమ ప్రాంగణంలోని స్టాళ్లు, ప్రధాన వేదిక, భోజనశాలలు, పార్కింగ్ స్థలాలు, ప్రజల రాకపోకల మార్గాలు, పారిశుధ్య ఏర్పాట్లు, తాగునీటి వసతులు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, రైతులకు విజ్ఞానం, సాంకేతికత, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ఒకే వేదికపై పరిచయం చేయాలనే లక్ష్యంతో రైతు మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశు సంవర్ధక, మత్స్యశాఖ, పాల ఉత్పత్తి, సేంద్రీయ వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక సాగు విధానాలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రభుత్వ పథకాలపై వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.రైతులు కేవలం ప్రదర్శనలు మాత్రమే కాకుండా ఆధునిక వ్యవసాయ యంత్రాల పనితీరును ప్రత్యక్షంగా చూసే అవకాశం కల్పిస్తున్నామని, అధిక దిగుబడులు అందించే సాగు పద్ధతులు, నీటి పొదుపు సాంకేతికత, పంటల వైవిధ్యీకరణ, విలువ ఆధారిత వ్యవసాయంపై ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులతో ప్రత్యక్షంగా మమేకమై వారి సందేహాలను నివృత్తి చేసేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాతో పాటు పరిసర రైతులు, ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో రైతు మేళాకు హాజరై కొత్త సాంకేతికత, ప్రభుత్వ పథకాలు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రైతుల ఆదాయం పెంచే ఆధునిక వ్యవసాయ విధానాలను తెలుసుకునేందుకు ఈ మేళా చక్కని అవకాశమని చెప్పారు.రైతు మేళాకు వచ్చే ప్రతి ఒక్కరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, మరుగుదొడ్లు, భోజన వసతులు, వైద్య శిబిరాలు, సహాయ కేంద్రాలు, విశాలమైన పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, నిరంతర విద్యుత్ సరఫరా వంటి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మహిళా రైతులు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని సూచించారు.జూలై 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభకు లక్షలాదిగా రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున భద్రతా ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. ట్రాఫిక్, పార్కింగ్ ప్రాంతాలు, అత్యవసర సేవలు, వైద్య బృందాలు, అగ్నిమాపక ఏర్పాట్లు, కమాండ్ కంట్రోల్ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేసేలా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు.అనంతరం ముఖ్యమంత్రి సభకు వచ్చే వాహనాల కోసం ఏర్పాటు చేసిన పార్కింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ట్రాఫిక్ రూట్ మ్యాప్‌లను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఏర్పాటును నాణ్యతతో, సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 10 రాష్ట్రవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలి ఎస్ఎఫ్ఐ పిలుపు

## ప్రభుత్వ విద్య పరిరక్షణకు పలు డిమాండ్లు.. షాద్‌నగర్‌లో ఎస్ఎఫ్ఐ ప్రెస్‌మీట్
## షాద్ నగర్ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ




( లోకల్ గైడ్ షాద్ నగర్ )భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) షాద్‌నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ నెల 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న పాఠశాలలు, కళాశాలల బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థులకు, ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న సుమారు 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకే పరిమితం చేసే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు సకాలంలో అందించాలని, మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి అక్షయపాత్ర, ఇస్కాన్, మన్నా వంటి సంస్థలకు కాకుండా మహిళా సంఘాల ద్వారా నిర్వహించాలని కోరారు.అలాగే ఖాళీగా ఉన్న టీచర్లు, ఎంఈవోలు, డీఈవోలు, లెక్చరర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని నియంత్రించి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని కోరారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులపై అదనపు భారం మోపుతున్న పుస్తకాలు, యూనిఫామ్‌లు, నోట్‌బుక్స్ విక్రయ కేంద్రాలను మూసివేయాలని, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి జి.ఓ. నెంబర్లు 7, 8, 9లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే ప్రారంభించి నిధులు కేటాయించాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని కోరారు. ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌లు, ఆధునిక భవనాలు, విద్యుత్, ఇంటర్నెట్, తాగునీరు, వంటషెడ్లు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు.విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి బడి బస్సులు నడపడంతో పాటు ఉచిత బస్‌పాస్‌లు ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. విద్యా విధానం (చీజూ--2020) ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద పెండింగ్‌లో ఉన్న రూ.250 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అదిల్, చరణ్, రామ్‌చరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆణిముత్యం వైయస్సార్..

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

విద్య ,వైద్యంపై ప్రత్యేక దృష్టి..

రైతు బాంధవుడుగా వ్యవసాయానికి సేవలు..



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) నాయకుడై ముందుకు నడిచి రాష్ట్ర ప్రగతిని గెలిచి దేవుడై జనం గుండెల్లో నిలిచిపోయిన మహోన్నత నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. వైయస్సార్ జయంతిని పురస్కరించుకొని పట్టణ కూడలిపై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాయకుడిగా రెండు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఘనత వైయస్సార్ కు దక్కుతుందన్నారు. టిడిపి పాలనలో రాష్ట్రం అధోగతిపాలై కరువు కాటకాలు రాజ్యమేలుతున్న తరుణంలో, తాగునీటికి, భోజనానికి కూడా ఇబ్బందులు పడుతున్న సమయంలో పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకొని, వారి స్థితిగతులను అవగాహన చేసుకుని ముందుకు నడిచారని, ఆ నమ్మకమే కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకు వచ్చిందని అన్నారు. అధికారం వచ్చాక మొదటి సంతకం ఉచిత విద్యుత్ పైన చేయడమే కాకుండా రైతుల రుణాలు తీర్చి, వ్యవసాయానికి అన్ని విధాల అండగా నిలబడ్డారని అన్నారు. అదేవిధంగా అపర భగీరథుడుగా మారి జలయజ్ఞం కార్యక్రమాలు చేపట్టిన, విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్మెంట్ ఏర్పాటు చేసిన, తెలుగు రాష్ట్రాల ప్రజలకు సరైన వైద్యం అందాలనే లక్ష్యంతో ఆరోగ్యశ్రీ ఏర్పాటు చేసిన, నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేలా ఇందిరమ్మ ఇండ్లు అందించిన అది వైయస్సార్ ఘనత అని ప్రశంసించారు. వైయస్సార్ పాలనలో రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని, అందుకే ఆయన నేటికీ చిరస్మరణీయుడై ప్రజలకు గుండెల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించాలని అన్నారు. అలాంటి నాయకుడికి నివాళులు అర్పించడం తనకు లభించిన అదృష్టంగా భావిస్తున్నాను అని పేర్కొన్నారు. మున్సిపాలిటీ చైర్మన్ అగ్గనూరు బస్వం, వైస్ చైర్మన్ అందేమోహన్, మండల పార్టీ అధ్యక్షుడు నలమోని శ్రీధర్, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, బాలరాజు గౌడ్, పురుషోత్తం రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, నియోజకవర్గంలోని మండల పార్టీల అధ్యక్షులు నాయకులు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు..

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\